Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| ఏలురు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 269 Issue No : 269 | శనివారం Saturday | సెప్టెంబర్ 19, 2026 19 SEPTEMBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/- |
|---|---|---|---|---|---|---|---|

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana





## శభాష్ ఎమ్మెల్యే

# మిరియాల శిరీషమ్మ...!

- కార్యకర్తలపై కారాలు మిరియాలు నూరిన ఎమ్మెల్యే శిరీషా దేవి
- ప్రజాప్రతినిధురాలంటే ఇలాగే ఉండాలా..
- ఓటు వేసి వేయించినందుకు వాయినాలు పుచ్చుకోవాలా..
- పిర్యాదు చేస్తే పచ్చి బూతుల పడాలా..
- తిడితే పడడానికి వారు అంగన్వాడీ పిల్లలు కాదుగా మేడం గారు ..?
- తప్పు చేయనప్పుడు తడబాటు ఏల మేడం గారు..
- అసలే అంపశయ్యపై భవిష్యత్ ఆశలు ఉన్నాయంటుంటే..
- అలా తిడితే ఎలా పడి ఉంటారనుకొన్నారమ్మా..
- అవకాశం కోసం ఎదురు చూస్తూ ఉంటారుగా..
- అప్పుడు నష్టపోయేది అధిష్టానమే గా..
- చంద్రన్న ఏమిటన్న ఈ విధానం..
- లోకేషన్న లోకం తీరు మారిందన్నో..
- మాలోకాలు ఎవరూ లేరన్నో..
- అర్థభాగం అవ్వలేదు అప్పుడే అంత చులకనగా ఉంటీ..
- పూర్తి భాగం ముగిసే సరికి..!
- శిరీషమ్మ ఆ చిందులు చెల్లుబాటు కావమ్మ..

(రామమోహన్ రెడ్డి) :

**"అర్థ శతాబ్దపు అజ్ఞానాన్నే స్వతంత్రమందామా.. స్వర్ణోత్సవాలు చేద్దామా...ఆత్మవినాశపు అరాజకాన్నే స్వరాజ్యమందామా... దానికి సలాము చేద్దామా..శాంతికపోతపు కుత్తుక తెంచి ఇచ్చిన బహుమానం ఈ రక్తపు సింధూరం..నీ పాపిటలో భక్తిగ దిద్దిన ప్రజలను చూడమ్మా..... ఓ పవిత్ర భారతమా !**

వేకువ వైపా చీకటి లోకా ఎటు నడిపేరమ్మా !.. గతి తోచని భారతమా...!!యుద్ధనినాదపు అరాజకాన్నే స్వరాజ్యమందామా... దానికి సలాము చేద్దామా..." పదవుల కోసం పాకులాడే నాయకుల స్వార్థ రాజకీయాల మధ్య నలుగుతున్న ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నిస్తూ సాగే ఈ గీతం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తుంది. ఇలా ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే ఈ రోజు రాష్ట్రం లో కూటమి ప్రభుత్వంకు అనేక తలనొప్పులుగా తయారు అవుతున్న ఎమ్మెల్యేల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండడమే కారణమని చెప్పాలి.గత ముప్పై నెలలు గా కూటమి లో టీడీపీ ఎమ్మెల్యేలలో కొంతమంది ఎమ్మెల్యేలు తీరు పై అధిష్టానం దిద్దుబాటు చర్యలు చేపట్టిన వెంటనే మరో ఎమ్మెల్యే వివాస్పద అంశాలలతో తెరమీదికి రావడం ఇటీవల కాలంలో అనేకం చోటుచేసుకోవడం టీడీపీ అధినాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారుతుందన్న అంతర్గత విమర్శలు లేకపోలేదు. ప్రతిపక్ష పార్టీ కి ఎమ్మెల్యే ల సంఖ్యా బలం లేకపోయినా ప్రజా బాహుళ్యామ్ లో అందుబాటులో ఉన్న సామాజిక మాధ్యమాలు,ప్రధాన మీడియా ల ద్వారా ప్రభుత్వాన్ని ఇరకాటం

2 పేజీలో..

## పోర్టు ఇన్‌ఫ్రా ఎకో సిస్టమ్‌గా

# ఆంధ్రప్రదేశ్

### రాష్ట్రంలో హార్డ్‌వేర్ తయారీ హబ్ ఏర్పాటుపై దృష్టి

- రూ.22,177.84 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం
- 28 ప్రాజెక్టులతో 19,739 మందికి ఉద్యోగాల కల్పన
- జిల్లాల ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో తిరుపతి
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను కీలకమైన హార్డ్‌వేర్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు... తీర ప్రాంతం పొడవునా పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేసేలా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 21వ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశమైంది. మొత్తం 28 పారిశ్రామిక ప్రతిపాదనలకు సంబంధించి రూ.22,177.84 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 19,739 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన రంగం, ఐటీ కమ్యూనికేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన వివిధ ప్రతిపాదనలపై చర్చించి ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.



- మిగతా 2లో..

## కూటమి ప్రభుత్వాన్ని కూల్చేవరకూ నా గొంతు మోగుతూనే

# ఉంటుంది



- గుండెకు రెండు స్టంట్లు పడినా నా గుండె ధైర్యం తగ్గలేదు
- మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తెగబడుతోందని, ఇందులో భాగంగానే తనను లక్ష్యంగా చేసుకుని ఈడీ నోటీసుల పేరుతో వేధింపులకు పాల్పడుతోందని గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభావితం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వంపై నిలదీస్తున్నందుకే ఇప్పటికే తనపై 50కి పైగా అక్రమ కేసులు బనాయించి, 18 రోజులు జైలుకు

2 లో

## ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

# ఏఐ స్కిల్స్ తప్పనిసరి

- నారా లోకేశ్ ఆదేశాలు
- నిమ్మకూరులో ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీ ఏర్పాటుకు ఆమోదం
- 10 రెసిడెన్షియల్ స్కూళ్లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయం
- విద్యార్థులకు ఏఐ స్కిల్స్‌తో పాటు కంప్యూటర్ ల్యాబ్స్ తప్పనిసరి
- సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలను (ఏపీఆర్ఎస్) ప్రతిభావంతులను తయారుచేసే అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ (APREIS) 59వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ విద్యావ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ,

2 పేజీలో..

## దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్

# షిప్‌యార్డ్

### ఎండీఎల్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

- ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ
- రూ.15,000 కోట్ల పెట్టుబడి.. 45 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏడాదికి 12 లక్షల టన్నుల భారీ నౌకల నిర్మాణ సామర్థ్యంతో షిప్ యార్డు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రముఖ షిప్‌బిల్డింగ్, మెరైన్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటుకు మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (MDL)తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో సచివాలయంలో ఎండీఎల్, ఏపీ మారిటైమ్ బోర్డు- విశాఖ పట్నం పోర్టు అథారిటీలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఎస్పీవీ సంస్థ నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్-ఏపీ (NSHIP-AP) మధ్య ఈ కీలకమైన అవగాహనా ఒప్పందం జరిగింది.

- మిగతా 2లో..



## రాయలసీమ పౌరుషం ఏమిటో

# చూపిస్తాం

### విజయసాయిరెడ్డి

- సీమ ప్రాంత అభివృద్ధికి ప్రతిరూపంగా కొత్త పార్టీ రాబోతోందన్న విజయసాయిరెడ్డి
- టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యతనిచ్చాయని విమర్శ
- యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి రతనాలసీమగా మారుస్తానని హామీ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభం కాబోతోందని, రాయలసీమ ప్రాంత అభివృద్ధి, స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా త్వరలోనే నూతన ప్రాంతీయ రాజకీయ పార్టీ రాబోతోందని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు. అనంతపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చాయని...

## వస్తున్నా...విశాఖ

# నగరానికి..




- విశాఖలో ఆవిష్కృతం కానున్న చారిత్రక ఘట్టం

### రూ.8,874 కోట్ల విలువైన భూమిపై సంపూర్ణ హక్కులతో పట్టాలివ్వనున్న సీఎం

- 28,445 కుటుంబాలకు ఇంటి హక్కు
- 399 ఎకరాల్లో 19,33,853 చదరపు గజాల క్రమబద్ధీకరణ
- 40 ఏళ్ల పెండింగ్ సమస్యకు పరిష్కారం చూపిన కూటమి ప్రభుత్వం
- విశాఖలో పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- పూర్తి హక్కులతో సొంతిల్లు ఉండాలన్న కలను సాకారం చేసేందుకు విశాఖ వస్తున్నా అంటూ సీఎం ట్వీట్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : 40 ఏళ్లుగా తమ ఇళ్లపై పూర్తి హక్కుల కోసం ఎదురుచూస్తున్న వేలాది పేద, మధ్య తరగతి కుటుంబాల కల సాకారం కానుంది. విశాఖపట్నం వేదికగా శనివారం చారిత్రక ఘట్టం ఆవిష్కృతమవుతోంది. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని ఏళ్లుగా నివసిస్తున్న 28,445 కుటుంబాలకు ఆ స్థలాలపై పూర్తి హక్కులు కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హక్కుదారు పట్టాలను పంపిణీ చేయనున్నారు. దీని విలువ రూ.8,874 కోట్లు. మొత్తం 399 ఎకరాల భూమిని క్రమబద్ధీకరిస్తూ 19,33,853 చదరపు గజాలను పేద కుటుంబాలకు హక్కులు కల్పించనున్నారు.

2 లో..

# ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు.. ఏఐ స్కిల్స్ తప్పనిసరి

"ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు అకడమిక్ ఎక్సలెన్స్‌పై దృష్టి సారించి, ప్రతిభావంతులను తయారు చేసే కేంద్రాలుగా మారాలి" అని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తొలిసారిగా పత్రికా ప్రకటనల ద్వారా అభినందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన వారిలో 27 మంది ఐఏఎస్‌లు, 20 మంది ఐపీఎస్‌లు, 13 మంది ఐఆర్ఎస్‌లు, నలుగురు ఐఎఫ్ఎస్‌లతో పాటు ఎందరో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అధికారులు వివరించగా, మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

**కీలక నిర్ణయాలు ఇవే..** టెక్నాలజీలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణను తప్పనిసరి చేయాలని, అన్ని స్కూళ్లలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 10 ఏపీఆర్ విద్యాసంస్థలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇప్పటికే తాడికొండ, కొడిగినహళ్లి పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి. కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరో 6 రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా సమావేశం ఆమోదముద్ర వేసింది.

**సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతులపై దృష్టి :** సిబ్బంది సంక్షేమానికి సంబంధించి కూడా పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. గెస్ట్ ఫ్యాకల్టీ గౌరవ వేతనాలను ఇతర సొసైటీలతో సమానంగా పెంచడంతో పాటు, పీఈటీలను పీడీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు అంగీకరించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది నియామకాలకు స్టాఫింగ్ ప్యాటర్న్‌కు ఆమోదం తెలిపారు.అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో శాశ్వత భవనాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, ఆటోమేటెడ్ స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. విద్యార్థుల వైద్య అత్యవసర పరిస్థితుల కోసం లక్ష రూపాయల వరకు ఖర్చు చేసే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రపంచస్థాయి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ రంజిత్ బాషా, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి కృష్ణమోహన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్

**రూ.15 వేల కోట్ల పెట్టుబడితో షిప్ యార్డ్ :** దుగరాజపట్నంలో ఆధునిక గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ నిర్మాణం కోసం వచ్చే 5 ఏళ్లలో ఎండీఎల్ సుమారు రూ.15 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో సుమారు 45,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. షిప్‌బిల్డింగ్‌తో పాటు అనుబంధ పరిశ్రమలు, మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సర్వీసెస్ తదితర రంగాల్లో పెద్దఎత్తున ఉపాధి, పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది.

**ఏడాదికి 12 లక్షల టన్నుల సామర్థ్యం :** ప్రతిపాదిత షిప్‌యార్డ్ ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల (1.2 మిలియన్ +ు) నౌకా నిర్మాణ సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది. భవిష్యత్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు కూడా వీలుంది. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, ఇతర భారీ ప్రత్యేక నౌకలను నిర్మించేలా ఈ షిప్‌యార్డ్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీని ద్వారా దేశీయ అవసరాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు కూడా నౌకలను నిర్మించే సామర్థ్యం రాష్ట్రానికి అందుబాటులోకి రానుంది.

**దుగరాజపట్నంలో సమగ్ర నౌకా నిర్మాణ క్లస్టర్ :** దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్ అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ (ుజుఖీ=) ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి సుమారు రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. దుగరాజపట్నం పోర్టును కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు ఆమోదం తెలిపింది. షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌ను కూడా కేంద్ర ప్రభుత్వ షిప్ బిల్డింగ్ డెవలప్మెంట్ స్కీం కింద అభివృద్ధి చేయనున్నారు. ఈ క్లస్టర్‌కు మాజగాంవ్ డాక్ యార్డ్ లిమిటెడ్ ను యాంకర్ షిప్‌యార్డ్‌గా ఎంపిక చేశారు.

**జాతీయ షిప్‌బిల్డింగ్ లక్ష్యాలకు అనుగుణంగా :** భారత్‌ను 2047 నాటికి ప్రపంచంలోని అగ్రశ్రేణి షిప్‌బిల్డింగ్ దేశాల్లో ఒకటిగా నిలబెట్టాలన్న జాతీయ లక్ష్యానికి దుగరాజపట్నం ప్రాజెక్టు దోహదపడనుంది. మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047, కేంద్ర ప్రభుత్వ షిప్ బిల్డింగ్ డెవలప్మెంట్ స్కీం లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎండీఎల్ సీఎండీ జగ్మోహన్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్‌పర్సన్ జస్మీత్ సింగ్ బింద్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం

అసలైన రాయలసీమ పౌరుషాన్ని, ప్రాంతీయ సంక్షేమాన్ని కాపాడే బాధ్యతను తమ నూతన పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా రెడ్డి కార్పొరేషన్‌ను ఎందుకు పునరుద్ధరించలేదని ఆయన నిలదీశారు. రాష్ట్ర విభజన అనంతరం సీమ ప్రాంతానికే చెందిన నాయకులు ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు, జగన్ కుటుంబాలు కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయం చేస్తూ, సీమ నుంచి ప్రజల వలసలకు ప్రధాన కారణమయ్యారని ఆరోపించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి 'రతనాల సీమ'గా మారుస్తామని... అన్ని కులాలు, మతాల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని అన్నారు.

## పోర్టు ఇన్‌ఫ్రా ఎకో సిస్టమ్‌గా

# ఆంధ్రప్రదేశ్

మొదటి పేజీ తరువాయి

ఏపీని దేశంలోనే ప్రముఖ హార్డ్‌వేర్ తయారీ రాష్ట్రంగా అభివృద్ధి చేయాలని సమావేశంలో సీఎం స్పష్టం చేశారు.

సెమీ కండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్ తదితర ఆధునిక సాంకేతిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి వంటి ఎలక్ట్రానిక్స్ హబ్‌లలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కేవలం ఎలక్ట్రానిక్స్ తయారీతో ఆగకుండా పరిశోధన, డిజైన్ల రూపకల్పన మాన్యుఫ్యాక్చరింగ్‌తో పూర్తి స్థాయి ఎకోసిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. సోలార్ ప్యానళ్ల తయారీతో పాటు వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, సాంకేతికత, నైపుణ్యాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో పరిశోధన, తయారీ సంస్థలు వేగంగా ఏర్పాటయ్యేలా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. డ్రోన్, స్పేస్ సిటీల సమీపంలో ఆయా రంగాలకు అనుబంధంగా ఉండే క్లస్టర్ పరిశ్రమలు ఏర్పడేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సీఎం చెప్పారు. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ తయారీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు. పెట్టుబడులకు ఆమోదం తెలిపిన తర్వాత ప్రాజెక్టులు కేవలం త్వరితగతిన ఉత్పత్తి ప్రారంభించేలా పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ప్రతి ప్రాజెక్టుకు 6 నెలల గడువు విధించి, ఆ వ్యవధిలోగా పనులు ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని పోర్టుల వద్ద ఉన్న భూమిని వాణిజ్యపరంగా సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. పోర్టుల అభివృద్ధితో పాటు వాటి చుట్టూ లాజిస్టిక్స్, షిప్ బిల్డింగ్, గోదాములు, తయారీ పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఫిషింగ్ హార్బర్లను కూడా అభివృద్ధి చేయాలన్నారు. కార్గో షిప్‌ల నిర్మాణంతో పాటు డిఫెన్స్, టూరిజం అవసరాలకు అనుగుణంగా షిప్‌బిల్డింగ్ కార్యకలాపాలను రాష్ట్రంలో అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు.

**లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ :** పోర్టులు--షిప్‌బిల్డింగ్--లాజిస్టిక్స్--పరిశ్రమలను అనుసంధానించే సమగ్ర ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. లాజిస్టిక్స్ రంగంపై విస్తృతంగా పనిచేయాలని సీఎం అధికారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని అన్నారు. పోర్టులు, రైలు, రోడ్డు, ఎయిర్ కార్గో, అంతర్గత జల రవాణా వంటి అన్ని రవాణా మార్గాలను అనుసంధానం చేసి సమగ్ర లాజిస్టిక్స్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. శ్రీసిటీ తో తిరుపతి జిల్లా ఎగుమతుల్లో దేశంలోనే 10వ స్థానంలో నిలిచిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా 12 స్థానంలో ఉందని ఎగుమతుల్లో టాప్-5లోకి తీసుకురావాలని సీఎం సూచించారు. రాష్ట్ర యువత నైపుణ్యాల్లో అగ్రస్థానంలో ఉండాలని సీఎం అన్నారు. 10వ తరగతి నుంచే స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించాలని సూచించారు. దీనిపై స్కిల్ మ్యాపింగ్ నిర్వహించాలని ఆదేశించారు. పీఎం సేతును కూడా అనుసంధానం చేసుకుంటూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. విశాఖపట్నంలోని అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నైపుణ్య శిక్షణతో పాటు సివిల్ ఏవియేషన్ సహా ఎంఆర్వో ఫెసిలిటీని కూడా అభివృద్ధి చేస్తున్న విషయాన్ని సమావేశంలో ప్రస్తావించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించేందుకు ఇలాంటి అవకాశాలను విస్తరించాలని సూచించారు. మెటీరియల్ రీసెర్చ్‌లో కూడా అత్యంత కీలకంగా నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. భవిష్యత్ తయారీ పరిశ్రమలకు అవసరమైన పరిశోధన, సాంకేతిక నైపుణ్యాలు, మానవ వనరులను అభివృద్ధి చేయాలని సూచించారు. సిమెంట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు కొన్ని సిమెంట్ కంపెనీలు ముందుకు వచ్చినట్లు సమావేశంలో అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ఉన్న అవకాశాలు, ప్రస్తుతం వారు నిర్వహిస్తున్న వ్యాపారాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న విధానాలను పరిశీలించి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అగ్రి-బేస్డ్ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో కూడా మహిళలు మరింతగా పరిశ్రమలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని సీఎం అన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలు విస్తృతమయ్యేలా 'వన్ ఫ్యామిలీ--వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని ప్రోత్సహించాలని సీఎం సూచించారు.

**రేర్ ఎర్త్ మినరల్స్ పై ప్రత్యేక దృష్టి :** రేర్ ఎర్త్ మినరల్స్ విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను హబ్‌గా తయారు చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని అన్నారు. రేర్ ఎర్త్ మినరల్స్ ఆధారిత ప్రాసెసింగ్, విలువ ఆధారిత పరిశ్రమలు, పరిశోధన, తయారీ రంగాలను అనుసంధానం చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. టీటీడీ పరిధిలోని భవనాలపై సౌర, పవన విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వంటి ప్రత్యామ్నాయాల వైపు మళ్లాలని సూచించారు. టీటీడీలో నెట్‌జీరో లక్ష్యాన్ని సాధించే దిశగా చర్యలు చేపట్టాలని, ఎలక్ట్రిక్ బస్సులు, చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 511 చార్జింగ్ స్టేషన్లకు అనుమతులు ఇచ్చినట్లు సమావేశంలో వెల్లడించారు. ఆన్‌షోర్ విండ్ మిల్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవకాశాలను కూడా పరిశీలించాలని సీఎం సూచించారు. గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రం నిర్దేశించుకున్న 160 గిగావాట్ల లక్ష్యానికి గాను ఇప్పటికే 113,75 గిగావాట్లకు సంబంధించి పెట్టుబడులు సాధించినట్టు అధికారులు వివరించారు. డిసెంబర్ 17, 18 తేదీల్లో ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో హైడ్రోజన్ వ్యాలీ సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సు సందర్భంగా పెట్టుబడిదారులకు అందించే ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాల ఏర్పాటుపై చర్యలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఆతిథ్య రంగంలో హోటళ్లు పెద్దఎత్తున ఏర్పాటయ్యేలా చూడాలని సీఎం సూచించారు. ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ సంస్థలు వచ్చేలా ఆహ్వానించాలన్నారు. విశాఖలో భాగస్వామ్య సదస్సుకు మరో 50 రోజులు సమయమే ఉందని... అప్పటికల్లా గతంలో కుదిరిన ఒప్పందాలు గ్రౌండ్ అయ్యేలా చూడాలన్నారు. ఇప్పటివరకు జరిగిన 21 ఎస్ఐపీబీ సమావేశాల్లో మొత్తం 387 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రూ.14.05 లక్షల కోట్ల పెట్టుబడులు, 10.79 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉంది. ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు పరిశ్రమలు, ఐటీ, ఐ అండ్ ఐ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కూటమి ప్రభుత్వాన్ని కూల్చేవరకూ నా గొంతు మోగుతూనే ఉంటుంది

పంపినా తన గళం తగ్గలేదనే అక్కసుతో ఇప్పుడు ఏ సంబంధం లేని లిక్కర్ కేసులో ఈడీని అడ్డం పెట్టుకుని ఇరికించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని ఆక్షేపించారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎలాంటి దర్యాప్తు సంస్థలను ప్రయోగించినా తాను బెదిరేది లేదని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోసం, ధర్మం కోసం నిలబడి కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు తన పోరాటం కొనసాగుతుందని ఆయన తేల్చిచెప్పారు.

**ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకా ఏమన్నారంటే :** "నాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నుంచి నోటీసు వచ్చింది. గురువారం నాడు విచారణకు హాజరుకావాలని ఫోన్‌లో చెప్పారు. అయితే ఈ నోటీసు పూర్తిగా ఇన్‌ఫ్రక్చువస్. సెప్టెంబర్ 11న హాజరుకావాలని పేర్కొన్న నోటీసును నాకు 18వ తారీఖున అందజేశారు. గడువు ముగిసిన తర్వాత చేరవేయడం అర్థం లేని విషయం. అందుకే నాకు లిఖితపూర్వకంగా ఫ్రెష్ నోటీసు అందజేయాలని అధికారులను కోరాను. అది అందిన తర్వాత తదుపరి కార్యాచరణ ఉంటుంది. మొన్న 28వ తేదీన నాకు గుండెకు సంబంధించిన ప్రొసీజర్ జరిగింది, అందులో రెండు స్టంట్లు వేశారు. ప్రస్తుతం రికవరీ దశలో ఉన్నాను, ఒత్తిడి తీసుకోవద్దని డాక్టర్లు సూచించారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు హాజరుకావాలనే దానిపై నా లీగల్ టీమ్‌తో పాటు వైద్యుల బృందాన్ని సంప్రదించి నిర్ణయం తీసుకుంటాను. నేను లా చదువుకున్నవాడిని, బాధ్యతగల సీనియర్ రాజకీయ నాయకుడిని కాబట్టి విచారణకు అన్ని విధాలా సహకరిస్తాను. తప్పించుకుని పారిపోయేవాడిని కాను. లిక్కర్ కేసుకు, నాకు సంబంధం ఏమిటో నాకే ఆశ్చర్యంగా ఉంది. నాకు కొద్దిగా మద్యం తీసుకునే అలవాటు ఉంది, అంతకుమించి ఏ లిక్కర్ వ్యాపారంతోనూ నాకు ఎలాంటి సంబంధం లేదు. ఈడీ నోటీసులో సత్తెనపల్లికి చెందిన నా సన్నిహితుడు మర్రి సుబ్బారెడ్డి పేరు ప్రస్తావించారు. ఆయన్ను విచారణ పేరుతో పిలిచి మ్యాన్‌హ్యాండిల్ చేసి, బలవంతంగా నా పేరు చెప్పాలని ఈడీ అధికారులు ఒత్తిడి తెచ్చారు. నార్త్ అధికారులకు తెలియక అంబటి రాయుడు పేరు చెప్పాలంటూ హింసించారు. అంటే నన్ను ఏదో రకంగా ఈ కేసులో ఇరికించాలని కొన్ని అదృశ్య శక్తులు తెరవెనుక ప్రయత్నిస్తున్నాయి. ఈడీ స్వతంత్ర సంస్థ అయినప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతోందని స్పష్టమవుతోంది. ముఖ్యంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారా లోకేష్, చంద్రబాబులు నన్ను రాజకీయంగా దెబ్బతీయడానికే ఈ కుట్ర పన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు, గతంలోనూ మీకు అధికారం లేదు. అధికారంలో ఉన్నామని విర్రవీగితే కాలమే సమాధానం చెబుతుంది. మీరు చేస్తున్న ఈ పాపాలకు భవిష్యత్తులో భారీ పరిహారం చెల్లించుకోక తప్పదు. ఈ నేపథ్యంలో ఈడీ, సీబీఐ, సీఐడీ, పోలీసు వ్యవస్థలతో భయపెట్టాలని చూస్తే బెదిరే వ్యక్తిని కానన్న అంబటి రాంబాబు.. చంద్రబాబును తిట్టానంటూ ఇప్పటికే 30 అక్రమ కేసులు పెట్టారని.. మొత్తంగా 50 నుంచి 60 కేసులు తనపై బనాయించారని మండిపడ్డారు. ఇందులో భాగంగా 18 రోజులు జైల్లో పెట్టినా తన టోన్ తగ్గలేదని.. అందుకే మళ్లీ తననే టార్గెట్ చేస్తున్నారన్న అంబటి... ఎంతగా టార్గెట్ చేస్తే తన కంఠం అంతగా పెరుగుతుందన్నారు. గుండెకు రెండు స్టంట్లు పడినా గుండె ధైర్యం తగ్గలేదన్న ఆయన.. చట్టబద్ధంగా అన్నింటినీ న్యాయస్థానాల్లో ఎదుర్కొంటానని స్పష్టం చేశారు.

# వస్తున్నా...విశాఖ నగరానికి...

విశాఖలో ఇంత పెద్ద ఎత్తున క్రమబద్ధీకరణ చేపట్టి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి. ఇల్లు నిర్మించుకుని దశాబ్దాలుగా అందులో నివసిస్తున్నా.. ఆ ఇంటి స్థలంపై పూర్తి హక్కు లేకపోవడం అనేక కుటుంబాలను వేధిస్తోన్న సమస్య. పట్టా లేకపోవడంతో ఆస్తిని పూర్తిస్థాయిలో అనుభవించలేని పరిస్థితి.. బదలాయించుకోక... భవిష్యత్తుపై భరోసా లేకపోవడం వంటి సమస్యలకు కూటమి ప్రభుత్వం ఫుల్ స్టాప్ పెట్టింది. శనివారం సీఎం చంద్రబాబు చేపట్టనున్న ఇళ్ల పట్టాల పంపిణీతో ఇన్నాళ్లూ పడిన కష్టాలు గట్టెక్కనున్నాయి. విలువైన ఆస్తి, భవిష్యత్తుకు భద్రత, పిల్లలకు వారసత్వ సంపద, ఆత్మగౌరవం, భరోసా కల్పించేలా అంగరంగ వైభవంగా విశాఖలో ఇళ్ల పట్టాల పంపిణీని ప్రభుత్వం చేపట్టనుంది.

**ఇల్లే కాదు..ఇంటిపై హక్కూ ఉండాలి:** పేదవాడికి ఇల్లు ఉండడమే కాదు... ఆ ఇంటిపై పూర్తి హక్కు ఉండాలన్నది ప్రభుత్వ విధానం. దానికి అనుగుణంగానే 2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించింది.. కొన్ని జీవోలను కూడా జారీ చేసింది.. కొంత మందికి పట్టాలు ఇచ్చింది. అయితే ప్రభుత్వం మారడంతో ఆ సమస్యకు పూర్తి స్థాయి పరిష్కారం దక్కలేదు. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం మళ్లీ ఈ సమస్యపై దృష్టి సారించింది. సీఎం చేపట్టిన జిల్లా సమీక్షల్లో కూడా ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ ద్వారా హక్కులు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. దీంతో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపుతూ విశాఖలో భారీ స్థాయిలో పట్టాల పంపిణీకి రంగం సిద్ధమైంది.

**మండలాల వారీగా లబ్ధిదారుల కుటుంబాలు :** ప్రస్తుతం విశాఖలో చేపడుతున్న క్రమబద్ధీకరణలో గాజువాక నుంచి భీమిలి వరకు పలు ప్రాంతాల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. విశాఖ రూరల్‌లో అత్యధికంగా 9,261 కుటుంబాలు లబ్ధి పొందనుండగా.. ములగాడలో 4,213, గాజువాకలో 4,353, గోపాలపట్నంలో 3,253, పెందుర్తిలో 2,722, పెదగంట్యాడలో 1,910, మహారాణిపేటలో 1,235, సీతమ్మధారలో 668, భీమిలిలో 464, ఆనందపురంలో 349, పద్మనాభంలో 17 కుటుంబాలకు హక్కులు కల్పించనున్నారు.

**విశాఖ అభివృద్ధిలో పేదలకు భాగస్వామ్యం :** ప్రపంచస్థాయి నగరంగా విశాఖను అభివృద్ధి చేసే కార్యక్రమాల్లో వేగం పెంచుతూ.. ఆ అభివృద్ధిలో సామాన్య కుటుంబాలను భాగస్వాములను చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గ్లోబల్ సంస్థలను విశాఖకు తీసుకురావడం, పెట్టుబడులు--ఉద్యోగ అవకాశాలను పెంచడం వంటి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. పేద కుటుంబాలకు ఆస్తిపై హక్కు, భవిష్యత్తుపై భరోసా కల్పించడం ద్వారా అభివృద్ధి ఫలాలు సామాన్యుడి ఇంటి గడపకు చేరేలా చర్యలు చేపడుతోంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. తమకంటూ పూర్తి హక్కులతో సొంతిల్లు ఉండాలనేది ప్రతి ఒక్క కుటుంబ కల. అలాంటి వేల మంది కలను నిజం చేసేందుకు విశాఖ వస్తున్నా అంటూ ముఖ్యమంత్రి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కార్యక్రమం కాదని... 28 వేల కుటుంబాలకు వారి నివాసాలపై పూర్తి హక్కు కల్పించే చరిత్రాత్మక సందర్భమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ పట్టాతో ప్రతి కుటుంబానికి ఒక విలువైన ఆస్తి దక్కుతుందని... భవిష్యత్తుకు భద్రత కలుగుతుందని.... బిడ్డలకు వారసత్వ సంపద లభిస్తుందని... ఆత్మగౌరవం, భరోసా దక్కుతుందని సీఎం వెల్లడించారు. దశాబ్దాలుగా నివసిస్తున్న ఇంటిపై హక్కు కోసం ఎదురుచూసిన ప్రతి కుటుంబంలో ఆనందం చూడటమే ప్రభుత్వానికి నిజమైన సంతృప్తి అని ముఖ్యమంత్రి చెప్పారు.

# శభాష్ ఎమ్మెల్యే మిరియాల శిరీషమ్మ..!

మొదటి పేజీ తరువాయి

లో పెట్టే ప్రయత్నాలు గట్టిగానే చేస్తున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో కొత్తగా జిల్లా ఏర్పడి అది కూడా ఒకే ఒక నియోజవర్గం , అభివృద్ధి కి ఆమడ దూరంలో ,ఎక్కువ అటవీ ప్రాంతం గిరిజన ప్రాంతాలు కలిగి ఉన్న రంపచోడవరం కు మొదటి సారి ఒక అంగన్వాడీ టీచర్ నుంచి శాసన సభ్యురాలుగా ఎన్నికై కేవలం 30 నెలలు అవ్వగానే ఆమె అదే నియోజక వర్గానికి చెందిన సొంత పార్టీ కార్యకర్తలపై బహిరంగ సభలో నోరుజారి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రధానంగా చర్చకు దారి తీస్తున్నాయి.

ప్రస్తుత శాసన సభ్యురాలు మిరియాల శిరీషా దేవి ఎనిమిదేళ్ల అంగన్‌వాడీ టీచర్‌గా పని చేసి 2023 డిసెంబర్‌లో ఉద్యోగానికి రాజీనామా చేసి తన భర్త మఠం విజయ్ భాస్కర్ అడుగుజాడల్లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 2024లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసననసభ ఎన్నికలలో రంపచోడవరంనియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మిపై 9,139 ఓట్ల మెజార్టీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికైంది.అయితే ఆమె మీద అదే పార్టీ అదే నియోజక వర్గం నుంచి కొందరు కార్యకర్తలు పార్టీ హైకమాండ్ కు అంటే పార్టీ కేంద్ర కార్యాలయం లో పిర్యాదు చేయడం జరిగింది,ఆ పిర్యాదు ఏమిటయ్యా అంటే వైసిపి సానుభూతి పరులుకు ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి పనులు చేసి పెడుతుందని.దానిపై భగ్గుమన్న ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ప్రజా బాహుళ్యంలో ఒరేయ్,తోలు తీస్తా , తాట తీస్తా అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడం అటు పార్టీ హైకమాండ్ ,ఇటు టీడీపీ క్యాడర్ కూడా జీర్ణించుకోలేక పోతున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి.

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తి ఆనాదిగా ఉంది.ఎన్నికలప్పుడు ఇదే కార్య కర్తలకు ప్రజలకు రాజకీయ నాయకులు కొట్టే సలామ్ లు ,వారు చూపించే కపట ప్రేమ,ఎనలేని అభిమానం ఓటు అనే ప్రక్రియ ముగిసి గెలుపు గుర్రం ఎక్కగానే అదే ప్రజలు ,అదే కార్యకర్తలు ఎమ్మెల్యే ల కోసం పడిగాపులు కాయల్సిన దుస్థితి ఈ నాటికి లేకపోలేదు.అధికారం శాశ్వితం కాదు ప్రజలే శాశ్వితం ప్రజా తీర్పు లోబడి ఉండాలని కట్టుబడి ఉన్నవారే నాటికి నేటికి శాసన సభలో కూర్చో గలుగుతున్నారు.కొందరు ఏరు దాటక తెప్ప తగలేసినట్లు,: "నడమంత్రపు సిరి వస్తే రాత్రి గొడుగు పట్టమన్నాట్ట" అన్న చందంగా అంటే కష్టపడకుండా మధ్యలో అకస్మాత్తుగా వచ్చిన ఐశ్వర్యం లేదా సంపద వల్ల సామాన్య కార్య కర్తను విస్మరిస్తే వచ్చే అనర్థాలు వేరుగా ఉంటాయన్నది లోకోత్తర ధర్మం.

అయితే ఇక్కడ ఈ ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి సామాన్య కార్యకర్త లను చాలా అవహేళనగా మాట్లాడటం అనేది ప్రజాస్వామ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో మంచి పద్ధతి కాదనే విమర్శలు గుప్పుమంటున్నాయి. వాస్తవంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి భర్త మఠం విజయకుమార్ పై ఆ జిల్లాలో అనేక రకాల విమర్శలు తలెత్తుతున్నట్లు కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి.బార్య అధికారం అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీ నేతలతో పలు రకాల వ్యాపారాలు చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.అయితే ఇక్కడ ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ఆ సమావేశం లో కార్యకర్తపై నో రుపారేసుకోవడం లో. సచివాలయ ఉద్యోగి అయిన ఓ వ్యక్తి తనతో దిగిన ఫోటోను వాట్సప్ స్టేటస్ పెట్టడం అది స్క్రీన్ షాట్ తీసి పార్టీ హైకమాండ్ కు పిర్యాదు చేయడం జరిగిందని ఆమె అనడం జరిగింది.ఒక ఎమ్మెల్యే తో. అనేక మంది వ్యక్తులు అభిమానంతో ఫోటోలు దిగడం సాధారణమే.అయితే దానికే ఇలా రచ్చ అవ్వడం అంటే అది వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంటుందని కాదు పలువురు మేధావులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.అయితే సహజంగా ప్రస్తుత ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అంగన్వాడీ టీచర్ కాబట్టి. బహుశా పిల్లలను క్రమశిక్షణ లో పెట్టేందుకు కూడా ఇలా అంటూ ఉండడం సహజం.అలానే ఆమె ఈ కార్యకర్తలను కూడ గురు స్థానం లో ఉండి అలా మందలింపు చేసి ఉండచ్చన్న భిన్నమైన వాదన కూడా వినిపిస్తోంది.ఏది ఏమైనప్పటికీ ప్రజా క్షేత్రంలో ప్రజలు అన్ని గమనిస్తూ ఉంటారు కాబట్టి ఇలా నోరు పారేసుకోవడం సరైన పద్ధతి కాదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు,యువనేత నారా లోకేష్ లు పార్టీ క్రమశిక్షణ కార్యక్రమంలో భాగంగా యువ నాయకత్వ తీరుపై ప్రత్యేక శ్రద్ధ చూపక పోతే పార్టీ కి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం తెచ్చిపెడుతుందనేది రాజకీయ విశ్లేషకులు తెలియజేస్తున్నారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

శనివారం, సెప్టెంబర్ 19, 2026




# సుస్థిర ఆర్థిక వృద్ధికి వ్యూహాత్మక అడుగులు..

**- అమరావతి ఎకనమిక్ రీజియన్‌తో సరికొత్త పారిశ్రామిక స్వరూపం**
**- ఏఈఆర్‌లో ఎన్టీఆర్ జిల్లా భాగం కావడం గర్వకారణం**
**- అన్ని రంగాల్లో సామర్థ్యాల సద్వినియోగం అత్యంత కీలకం**
**- క్లస్టర్ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి**
**- ప్రత్యేక వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అమరావతి ఎకనమిక్ రీజియన్ (ఏఈఆర్)తో సరికొత్త ఊపు రానుందని.. పారిశ్రామిక రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అమరావతి ఎకనమిక్ రీజియన్‌లో ఎన్టీఆర్ జిల్లా భాగం కావడం జిల్లాకు గర్వకారణమని, ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలను మరింత పెంపొందించే దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.నవ్య రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా, దానిచుట్టూ ఉన్న జిల్లాలను అనుసంధానిస్తూ అమరావతి ఎకనామిక్ రీజియన్ పేరుతో భారీ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన ప్రణాళికల రూపకల్పనలో భాగంగా మేధోమథన చర్చలు, వర్క్‌షాప్‌లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏఈఆర్ ప్రణాళికపై జిల్లాస్థాయి భాగస్వామ్య పక్షాలతో వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, సమన్వయ శాఖల అధికారులు హాజరుగా కాగా పీడబ్ల్యూసీ ప్రతినిధి బినయ్ సోరెంగ్.. వికసిత్ భారత్ 2047 తొమ్మిది పిల్లర్స్‌తో పాటు స్వర్ణాంధ్ర విజన్‌లోని శూన్య పేదరికం, నైపుణ్యాభివృద్ధి, అగ్రీ టెక్, డీప్ టెక్ తదితర పది సూత్రాలను వివరించారు. అదే విధంగా జిల్లాలో ఆర్థిక వృద్ధికి ఉన్న కీలక అవకాశాలను వివరించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలు వంటి సంప్రదాయ రంగాలతో పాటు ఐటీ, ఐటీఈఎస్, డిజిటల్ సేవలు వంటి సన్‌రైజ్ రంగాల్లోనూ అధిక వృద్ధికి అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం, రవాణా, వాణిజ్యం, పర్యాటకం తదితర రంగాల్లో ఉన్న అవకాశాలను గుర్తించి, పరస్పర అనుసంధానంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ప్రాంతానికి ఉన్న ప్రత్యేకతలు, వనరులు, నైపుణ్యాలు, మౌలిక వసతులను గుర్తించి వాటికి అనుగుణంగా క్లస్టర్ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి చేపట్టడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని.. ఈ దిశగా ఇప్పటికే దృష్టిసారించినట్లు వివరించారు. స్థానికంగా లభించే వనరులకు విలువను జోడించే పరిశ్రమలను ప్రోత్సహించడం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అవసరమైన సహకారం అందించడం, యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిపెడుతున్నామని.. అమరావతి ఎకనమిక్ రీజియన్ ద్వారా ఏర్పడే అవకాశాలను జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, యువత, మహిళా పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకునేలా అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, ప్రైవేటు రంగ భాగస్వామ్యం, స్థానిక వనరుల సమర్థ వినియోగం ద్వారా సుస్థిరమైన, సమగ్ర ఆర్థిక వృద్ధికి బాటలు వేయవచ్చని తద్వారా ఏఈఆర్‌లో కీలక ప్రాంతంగా జిల్లాను నిలబెట్టవచ్చని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులతో పాటు పారిశ్రామిక అసోసియేషన్ల ప్రతినిధులు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఇవి రాష్ట్ర స్థాయిలో సమగ్ర ప్రణాళికల రూపకల్పనకు దోహదపడతాయి. కార్యక్రమంలో సీపీవో వై.శ్రీలత, వీఎంసీ చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి, వినోద్ (జేఆర్‌టీ టాటా ఇండస్ట్రియల్ ఎస్టేట్), రామచంద్రరావు, పార్థసారథి (ఎంఎస్‌ఎంఈ అసోసియేషన్), అల్ట్రాటెక్, సెంటిని, శ్రీ భరత్ ల్యాబ్స్ తదితర పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పచ్చదనంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు



**మొక్కలు నాటి సంరక్షించాలి.. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి....**
**కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,చందర్లపాడు:
పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, కాలుష్య నియంత్రణ, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. నెట్ జీరో–ఆరోగ్యకరమైన క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామంలోని గురుకుల పాఠశాలలో "అనంత ఆరణ్య ప్లాంటేషన్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ స్వయంగా మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పచ్చదనం పెంపుతో విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. నాటిన మొక్కలను సంరక్షించి అవి వృక్షాలుగా ఎదిగేలా చూడాలని సూచించారు. అనంతరం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చందర్లపాడు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు ర్యాలీలో పాల్గొని “పరిశుభ్రమైన గ్రామం–పచ్చని గ్రామం” అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. గ్రామంలో పరిశుభ్రత పాటించడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం ఒక్కటే కాకుండా వాటిని నిరంతరం సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలను కోరారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, పచ్చదనం ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమాల్లో నందిగామ ఆర్డీవో గడ్డిపాటి అనిల్ కుమార్, డిపిఓ సీతా మహాలక్ష్మి, తహసీల్దార్ వాసిరెడ్డి రామకోటేశ్వరరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు స్వచ్ఛతకు రాయబారులుగా మారాలి

**మచిలీపట్నం నగరపాలక సంస్థ అధికారుల పిలుపు**





మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి
విద్యార్థులు చిన్ననాటి నుంచే పరిశుభ్రతను జీవన విధానంగా అలవర్చుకుని, తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ స్వచ్ఛతపై అవగాహన కల్పించే రాయబారులుగా మారాలని మచిలీపట్నం నగరపాలక సంస్థ అధికారులు పిలుపు నిచ్చారు.‘స్వచ్ఛత హి సేవ–2026’ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని పలు పాఠశాలల్లో ‘స్వచ్ఛ పాఠశాల–స్వచ్ఛత కోసం యువ’ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. చిలకలపూడిలోని శ్రీ పాండురంగ మున్సిపల్ ఉన్నత పాఠశాలతో పాటు నగరంలోని పలు పాఠశాలల్లో ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు–2026పై విద్యార్థులకు అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇంటి నుంచే చెత్తను తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలుగా వేరు చేసి ఇవ్వడం వల్ల వ్యర్థాల నిర్వహణ సులభతరమవుతుందని వివరించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా మూలంలోనే వేరు చేసే అలవాటును ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.విద్యార్థులు తమ ఇళ్లలో పరిశుభ్రతను పాటించడంతో పాటు కుటుంబ సభ్యులు, పొరుగువారికి కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని అధికారులు కోరారు. ఒక్కో విద్యార్థి స్వచ్ఛతకు రాయబారిగా మారితే సమాజంలో పరిశుభ్రతపై మరింత చైతన్యం తీసుకురావచ్చని పేర్కొన్నారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణానికి అనుకూలమైన కాటన్, జనపనార సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు, అసిస్టెంట్ కమిషనర్ కె. నాగరాజు, మున్సిపల్ ఆరోగ్య అధికారి అడపా సుబ్రహ్మణ్యం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, శానిటేషన్ కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కెమెరా వెనుక నిలిచి.. చరిత్రను ముందుకు చూపి..

**- కనిపించే దృశ్యానికి కళారూపం.. ఫొటోగ్రాఫర్ ప్రతిభకు ప్రతిరూపం**
**- సమాజంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
ఒక క్షణాన్ని కెమెరాలో బంధించి, దాన్ని శాశ్వత జ్ఞాపకంగా నిలిపే శక్తి ఫొటోగ్రాఫర్లకు ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఒక క్షణాన్ని శాశ్వతంగా బంధించి ఆ క్షణంలోని భావోద్వేగాన్ని, సంఘటనను, చరిత్రను భావితరాలకు అందించే అద్భుతమైన కళ ఫొటోగ్రఫీ అని పేర్కొన్నారు.ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకం, యువత, పీ4, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, ఉత్తమ న్యూస్ పిక్చర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించగా మొత్తం 221 ఛాయాచిత్రాల ఎంట్రీలుగా రాగా. వాటిలో 27 ఉత్తమ ఛాయాచిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. వీరికి ఆగస్టు 19న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ అతిథులతో కలిసి నగదు బహుమతులు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. వ్యక్తిగత కారణాల వలన కార్యక్రమానికి హాజరై బహుమతులు అందుకోలేక పోయిన విజేతలకు పోటీల్లో పాల్గొన్న వారికి శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రకృతి వైపరీత్యాలు, సామాజిక పరిణామాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలను తమ కెమెరా కళ్లతో ప్రపంచానికి పరిచయం చేస్తున్న ఫొటో జర్నలిస్టుల సేవలు అభినందనీయమని తెలిపారు. వార్తా కథనానికి దృశ్యరూపాన్ని అందించడం ద్వారా ప్రజలకు విషయాన్ని మరింత స్పష్టంగా అర్థమయ్యేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని లక్ష్మీశ చెప్పారు. ఇలాంటి గొప్ప కళను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై నా ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డీపీఆర్‌వో టి నాగేశ్వరరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ఫొటోగ్రఫీ పోటీల సమన్వయకర్త వీవీ ప్రసాద్, జ్యూరీ సభ్యులు సీనియర్ ఫొటో జర్నలిస్ట్ సీహెచ్ విజయ భాస్కర్, ఫొటో జర్నలిస్టులు కె వి.ఎస్ గిరి, జీవీ నారాయణ, టీవీ రమణ, ఎస్.నాగభూషణం, సీహెచ్. వెంకట్రామయ్య, ఎ. శ్రీనివాసమూర్తి , శ్రీనివాసరావు, శ్రీహరి తదితరులను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సత్కరించి ప్రశంసాపత్రాల ను అందజేశారు.

# లక్ష్మీ కటాక్షం ప్రజలందరిపై ఉండాలి

**శ్రీలక్ష్మి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ సేవలపై ప్రశంసలు**
**సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా సతీమణి బొండా సుజాత**



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
రాష్ట్ర ప్రజలకు లక్ష్మీ దేవి కటాక్షం ఉండాలని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా సతీమణి బొండా సుజాత అన్నారు. సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ కండ్రికలో శ్రీ లక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 8వగణపతి మహోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు.వినాయక చవితి నవరాత్రులు ఐదవ రోజు శుక్రవారం శ్రీలక్ష్మి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆర్గనైజర్ కాకోలు రవికుమార్, వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సతీమణి బొండా సుజాతపాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆమె కమిటీ సభ్యులతో కలసి ఘన నాధునికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ సిద్ధిబుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి చవితి నవరాత్రి ఉత్సవములు శ్రీ లక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు,ప్రతిరోజు భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని కమిటీ సభ్యులను ప్రశంసించారు. కే వరలక్ష్మి రవికుమార్ దంపతులు మాట్లాడుతూ శుక్రవారం లక్ష్మీ దేవి కటాక్షం ప్రజలకు ఉండాలన్న ఉద్దేశంతో లక్ష్మీ దేవి కుంకుమపూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీలక్ష్మి దేవి ఫ్రెండ్స్ సర్కిల్ ప్రతినిధులు అల్లు మహేష్, పొలిశెట్టి చంద్ర శేఖర్, పల్లెల రవి, అల్లు నరేంద్ర,తోట సత్యనారాయణ,తోట వెంకట



ప్రసాద్,పట్టేం శెట్టి నాగమణి,ఇ.హరికృష్ణ రెడ్డి,కె. హర్ష సాయి, కోమరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేముల వెంకట్రావు పరామర్శించిన పలువురు రాజకీయ ప్రముఖులు



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
ఇటీవల మోకాలు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకట్రావుని నగర మాజీ మేయర్ రాయన భాగ్య లక్ష్మి పోతిన వెంకట మహేష్ తోలేటి శ్రీకాంత్ జనసేన నాయకులు రాజగిరి సోమేశ్వరరావు పలువురు పరామర్శించారు అబ్దుల్ కలాం ట్రస్టు ప్రారంభించి గత 12 సంవత్సరాల నుండి పేద విద్యార్థులకు యూని ఫామ్స్ నోట్ బుక్స్ అన్నదానము దుప్పట్ల తదితర సేవా కార్యక్రమాలు చేస్తూ రాయన భాగ్యలక్ష్మి అభినందించారు .
త్వరగా కోలుకొని మళ్ళీ జన ప్రపంచంలోకి వచ్చి తమ సేవలను కొనసాగించాలని అన్నారు .
పోతిన మహేష్ మాట్లాడుతూ బీసీ నాయకులుగా వేముల వెంకట్రావు అబ్దుల్ కలాం సేవా సమితిని స్థాపించి ఎన్నో లెక్కలేనని కార్యక్రమాలు చేస్తూ ఎప్పుడూ ప్రజల వెంట ఆయన అన్నారు. తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ వెంకట్రావు త్వరగా జనం మధ్యలోకి వచ్చి తమ సేవా కార్యక్రమాలు ఎల్లప్పుడూ కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాజు గిరి సోమేశ్వరావు, మజ్జి శ్రీనివాసరావు, రాచకొండ శ్రీను, పిల్ల రవి, చందు తమ్మిన రఘు చందు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

శనివారం 19 సెప్టెంబరు 2026


## కూటమి విజయానికి సమష్టిగా కృషి చేయాలి: టీడీపీ నేతలు




ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని టీడీపీ నేతలు పిలుపునిచ్చారు.పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, TRICOR చైర్మన్ బోరగం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ఏలూరు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకురాలు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ,ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా ఒక కుటుంబంలా సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. కూటమి తరపున ఎవరు పోటీ చేసినా వారి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు,క్లస్టర్, యూనిట్,బూత్ ఇన్‌చార్జులు,జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏలూరు డీసీసీబీని సందర్శించిన అరుణాచల్ ప్రదేశ్ సహకార బ్యాంకు ప్రతినిధి బృందం




ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

డీసీసీబీని సందర్శించిన అరుణాచల్ ప్రదేశ్ సహకార బ్యాంకు ప్రతినిధి బృందం నష్టాల నుంచి లాభాల బాట పట్టిన ఏలూరు డీసీసీబీ బ్యాంకు పనితీరు,అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసేందుకు అరుణాచల్ ప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ ఏపెక్స్ బ్యాంక్ ఉన్నతాధికారుల ప్రతినిధి బృందం శుక్రవారం ఏలూరు డీసీసీబీని సందర్శించింది.గతంలో సుమారు రూ.100 కోట్ల నష్టాల్లో ఉన్న బ్యాంకు, కేవలం ఏడాది కాలంలో నష్టాలను అధిగమించి ప్రస్తుతం సుమారు రూ.40 కోట్ల లాభాల బాట పట్టిన నేపథ్యంలో ఈ అధ్యయన పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. డిపాజిట్లు, రుణాలు,అడ్వాన్సుల వృద్ధి,ఎన్‌పీఏల నియంత్రణ,రుణ ఉత్పత్తులు,డిపాజిట్ మొబిలైజేషన్,వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతినిధి బృందం వివరాలు తెలుసుకుంది.ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ప్రతినిధి బృందాన్ని సత్కరించి,అరుణాచల్ ప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ ఏపెక్స్ బ్యాంక్‌ను సందర్శించేందుకు ఆహ్వానించారు.కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ సింహాచలం, ఉన్నతాధికారులు,ఆప్కాబ్ డీజీఎం,సెక్షన్ మేనేజర్లు పాల్గొన్నారు.

## పరిశోధనతో పీహెచ్‌డీ సాధించిన ఆర్‌వీఆర్ ఎన్‌ఆర్‌ఐ అధ్యాపకుడు

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి సమీపంలోని డా. ఆర్‌వీఆర్ ఎన్‌ఆర్‌ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ రెంటచింతల రఘునాధ శాస్త్రి ఎన్‌ఐటీ మిజోరాం నుంచి పీహెచ్‌డీ డిగ్రీ పొందారు. ఎన్‌ఐటీ మిజోరాం ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ఆచార్యులు ప్రొఫెసర్ సైబాల్ ఛటర్జీ పర్యవేక్షణలో అధిక వోల్టేజ్ ఏసీ, డీసీ ప్రసార పరికరాల్లో పర్యావరణహిత విద్యుద్వాహక ద్రవాలపై పరిశోధన చేశారు. పరిశోధనా కాలంలో మూడు ఎస్‌సీఐ, స్కోపస్ పరిశోధనా పత్రాలను ప్రచురించారు. పీహెచ్‌డీ సాధించిన రఘునాధ శాస్త్రిని విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డా. ఆర్. వెంకట్రావు, ఉపకు లపతి డా. కె.ఆర్.ఎస్. సాంబశివరావు, ఇతర ఉన్నతాధికారులు, విభాగాధిపతులు, అధ్యాపకు లు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## ఫైర్ స్టేషన్ సెంటర్లో ప్రయాణికుల అవస్థలు.




ప్రజా భూమి ప్రతినిధి–చింతలపూడి.

ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణంలోని ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద ప్రయాణికుల ఇబ్బందులు తప్పడం లేదు.ఏలూరు వైపు వెళ్లే బస్సుల కోసం ప్రతిరోజూ పలువురు ప్రయాణికులు ఇక్కడ వేచి ఉంటున్నారు. అయితే ప్రయాణికులు కూర్చునేందుకు కనీసం సిమెంట్ బల్లలు కూడా లేకపోవడంతో వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలతో వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సు కోసం ఎదురుచూస్తూ గంటల తరబడి నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ ప్రాంతంలో ప్రయా ణికుల రద్దీ ఉన్నప్పటికీ కనీస సౌకర్యాలు లేకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు స్పందించి, ఫైర్ స్టేషన్ సెంటర్‌లో సిమెంట్ బల్లలు లేదా ప్రయాణికుల కోసం కనీస వేచి ఉండే సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## సీపీఎం సభ్యుడి మృతి

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



నెక్కలం గొల్లగూడెం గ్రామానికి చెందిన సీపీఎం సభ్యుడు మల్లవల్లి రాజా కొంతకాలం గా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయ న భౌతికకాయాన్ని ఆగిరిపల్లి వ్యవసాయ సం ఘం జిల్లా సభ్యుడు సత్తు కోటేశ్వరరావు, సీపీ ఎం మండల కమిటీ సభ్యుడు ముత్యాల నరేష్, సీఐటీయూ మండల కన్వీనర్ రాజుల పాటి చంటి సందర్శించి నివాళులర్పించారు. అంతిమయాత్రలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజా మృతి పార్టీకి తీరని లోటని ముత్యాల నరేష్ సంతాపం తెలిపారు.

# ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన సందర్భంగా 5కె రెడ్ రన్ ర్యాలీ

### ఇంచార్జి జిల్లా కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ.



ప్రజాభూమి బ్యూరో ఏలూరు జిల్లా.

స్థానిక సర్.సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాల వద్ద శుక్రవారం ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన సందర్భంగా 5కె రెడ్ రన్ ను జెండా ఊపి ప్రారంభించి, ఇంచార్జి జిల్లా కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ 5కె రెడ్ రన్ వట్లూరులోని సర్.సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాల నుండి ప్రారంభమై ప్రభుత్వ ఐటిఐ, పోలీసు పెట్రోల్ బంకు, కొత్త బస్టాండు మీదుగా ఇండోరు స్టేడియంకు చేరుకుంది.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ పూర్తిఅవగాహన కలిగి ఉండాలని, తొలిదశలోనే తగుజాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి రోగాలు అయినను మన దగ్గరకు చేరవుఅని పేర్కొన్నారు. సమాజంలో విస్తృత అవగాహన అవసరమని, ఇటువంటి అవగాహన సదస్సులు, ర్యాలీలు యువత, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ఎన్జీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. యువత ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణా చర్యలుపై సరైన అవగాహన పెంపొందించుకోవాలని, కళాశాలలు స్థాయి నుంచే విద్యార్థులు ఇటువంటి చైతన్య కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని అన్నారు. సమాజంలో ఇతరులను కూడా చైతన్యవంతం చెయ్యాలని, ఎయిడ్స్ బాధితులు పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా వారికి మానసిక ధైర్యాన్ని అందించడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. హెచ్ఐవి/ఎయిడ్స్‌పై నియంత్రణకు ప్రజలు భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. హెచ్ఐవి వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షితమైన జీవన విధానం, హెచ్ఐవీ పరీక్షలు ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని సమాజంలో ఎయిడ్స్‌పై ఉన్న అపోహలను తొలగించేందుకు శక్తివంచన లేకుండా కృషిచెయ్యాలని ఇన్చార్జి జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లావైద్యఆరోగ్య శాఖ అధికారి డా.యు. శోభ, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబి అధికారి డా.యన్.లక్ష్మీనారాయణ, ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐవో) కూరపాటి యోహాన్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజరు డా.జె.సామ్ సన్, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి సయ్యద్ అబ్దుల్ అజీజ్, సియస్ వో ఏ.హరినాథ్ కుమార్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రభుత్వ వ్యాయామ కళాశాల, ఇతర కళాశాలలు విద్యార్థులు, ఎన్జీవో లు, పలు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వేడుకలు ఐకమత్యానికి ప్రతీక.

### అప్పనవీడులో గణనాథునికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు

దెందులూరు నియోజకవర్గంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పెదపాడు మండలం, అప్పనవీడు గ్రామంలో కొలువుదీరిన శ్రీ విఘ్నేశ్వరుని పలు మండపాలను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సందర్శించారు.ఈ సందర్భంగా గణనాథునికి ఎమ్మెల్యే చింతమనేని ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు, స్థానిక కూటమి నాయకులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ, దెందులూరు నియోజకవర్గంలో వినాయక చవితి వేడుకలను ఇంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆయా కమిటీ సభ్యులను, స్థానిక యువతను మనస్ఫూర్తిగా అభినందించారు. గ్రామాల్లో ప్రజలంతా కలిసికట్టుగా ఇలాంటి సామూహిక వేడుకలు నిర్వహించడం మన సంస్కృతిలో భాగమైన గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ ఏకం చేసి, ప్రజల్లో ఐకమత్యాన్ని, పరస్పర సోదరభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి పండుగలు, వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆకాంక్షించారు.

## నందగోకుల రాధాకృష్ణ మందిరంలో ఘనంగా రాధాష్టమి.



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

స్థానిక కొత్తపేటలోని నందగోకుల రాధాకృష్ణ మందిరంలో రాధాష్టమిని ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు కూచిపూడి నాగమణి రామకృష్ణ దంపతులు ఆధ్వర్యంలో రాధాష్టమి సందర్భంగా శుక్రవారం ఆలయ అర్చకుడు అనిపెద్ది రామకృష్ణ శర్మ వేదమంత్రాల నడుమ భక్తులు రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులు రాధాష్టమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో రాధాదేవి పాద దర్శనాన్ని చేసుకున్నారు. రాధాష్టమి సందర్భంగా అమ్మవారికి ఆలయ కమిటీ వివిధ రకాలైన పండ్లు, పూలు, మిఠాయిలు , నూతన వస్త్రాలతో ప్రత్యేక సారె సమర్పణ చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద విస్తరణ, సారె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ, నీలిమ దంపతులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గిరిజనాభివృద్ధిలో ఆదివాసీ సంఘాల నాయకులు భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

గిరిజన సంక్షేమం, అభివృద్ధి కోసం అమలు చేసే కార్యక్రమాల్లో గిరిజన సంఘాల నాయకులు భాగస్వాములు కావాలని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. కోట రామచంద్రపురం, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం పోలవరం నియోజకవర్గానికి చెందిన ఆదివాసి గిరిజన సంఘాల నాయకులతో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, ఉపాధి తదితర అంశాలపై గిరిజన సంఘాల నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు.గిరిజన ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు భాగ స్వాములు కావాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఆదివాసి సంఘాల నాయకులు మొడియం శ్రీనివాస్, కాకి మధు,వివిధ ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సీఎంఆర్‌ఎఫ్ సంజీవని వంటిది

### ఆగిరిపల్లి మండలంలోని 18 కుటుంబాలకు రూ.8.04 లక్షల సాయం



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) సంజీవని వంటిదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆగిరిపల్లి మండలానికి చెందిన వైద్య చికిత్సలు పొందిన 18 బాధిత కుటుంబాలకు రూ.8,04,373 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి కొలుసు పార్థసారథి పంపిణీ చేశారు. పేద కుటుంబాల వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూత అందిస్తోందని మంత్రి తెలిపారు.

## పెన్షన్ దరఖాస్తులు సమర్పించుటకు నిర్ణయించిన గడువును పొడిగించవలసిందిగా వినతి



ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు.

పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకునే గడువును పొడిగించాలని శుక్రవారం తహసిల్దార్ కి వినతి పత్రం అందించారు.మండల పరిధిలో అర్హత కలిగిన అనేక మంది వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు ఇతర అర్హులైన లబ్ధిదారులు వివిధ కారణాల వల్ల ఇప్పటివరకు పెన్షన్ కోసం దరఖాస్తులు సమర్పించు కోలేకపోయారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అవసరమైన ధృవపత్రాలు, ఆధార్,బ్యాంకు వివరాలు ఇతర పత్రాలు సమకూర్చుకోవడంలో కొంత సమయం పడుతోంది. నిర్ణయించిన గడువు తక్కువగా ఉండటం వలన అర్హులైన కొంతమంది లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకం ద్వారా లభించే పెన్షన్ ప్రయోజనాన్ని పొందలేని పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది.

కావున, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించే ఉద్దేశంతో పెన్షన్ దరఖాస్తులు స్వీకరించుటకు నిర్ణయించిన గడువును మరికొంత కాలం పొడిగించి, దరఖాస్తులు సమర్పించుకునే అవకాశం కల్పించవలసిందిగా మనవి చేస్తున్నాము.అలాగే గ్రామవార్డు స్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు సమాచారం అందించి, దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించవలసిందిగ కోరుతున్నాము అని న్యాయవాది కురుమల్ల. హరిబాబు, బుడిపటి. జాన్ బాబు, సాడే. సి తారామయ్య కలిసి వినతి పత్రం అందజేశారు.

## సీతక్క సంతాప సభ కరపత్రాల విడుదల




ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

స్థానిక సిపిఐ ఎమ్మెల్యే డెమోక్రసీ కార్యాలయం (రామ నరసయ్య భవనం)లో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సీతక్క సంతాప సభ కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం రాఘవ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర గల బ్రాహ్మణపల్లి ఆడపడుచు సీతక్క గోదావరిలోయ ఏజెన్సీ దళాలలో పనిచేస్తున్న భర్తను ధర్మన్నను కలవడానికి గృహిణిగా సీతక్క అడవికి వెళ్ళిన సందర్భంలో ఏజెన్సీ ఆదివాసిల కష్టాలు చూసి చలించి, భర్తతో పాటు విప్లవోద్యమంలో పనిచేయాలనే సంకల్పం తీసుకున్నట్లు గుర్తు చేశారు.. స్త్రీలు రాజకీయాలలో ప్రవేశించడానికి నేటి పురుషాధిక్యత సామాజిక వ్యవస్థలో ఉన్న ఆటంకాలను అధిగమించి, రాజకీయాల్లో నిలదొక్కుకొని, జీవితాంతం విప్లవ ఉద్యమంలో కొనసాగడం సీతక్కకే సాధ్యమైందన్నారు. కామ్రేడ్ సీతక్క మొదట బూర్గంపాడు పాల్వంచ ఏజెన్సీలో సాయుధ దళాలలో పనిచేసి, 1976 నుండి పోలవరం ఏజెన్సీ ఏరియాలో పార్టీ నిర్ణయం ప్రకారం భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి పేద ప్రజలకు భూములను ఇళ్ల స్థలాలను పంచిపెట్టారని చెప్పారు. ఏజెన్సీ ఆదివాసులతో మమేకమైన సీతక్కను ఆదివాసి కుటుంబాలు ప్రేమతో అక్కగా పిలిచినప్పటికీ, వారి మనసుల్లో అమ్మగా స్థానమిచ్చి, గౌరవించారని తెలిపారు వేలాదిమంది ఆదివాసీల జీవితాలకు దారిదీపంగా వర్ధిల్లి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా కమిటీ సీనియర్ సభ్యురాలిగా సేవలందించారని చెప్పారు. సీతక్క జీవిత సహచరుడు ధర్మన్నను 2001లో జనవరి 12వ తేదీన పోలీసులు కాల్చి చంపిన ప్పటికీ, సీతక్క ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతంలోకి వచ్చి పనిచేస్తూ, వృద్ధాప్యం వల్ల 11.08.2026 తేదీన ఖమ్మంలో తుది శ్వాస విడిచారని చెప్పారు. సీతక్క విప్లవ రాజకీయ జీవితాన్ని స్మరించుకోవడం కోసం ఈనెల 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ రాఘవయ్య పార్క్ దగ్గర బాల ఉత్సవ్ భవనంలో సంతాప సభ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్, పి వై ఎల్ నాయకులు పి. రాముడు, ఎన్. శివాజీ రెడ్డి, ఎస్. ధర్మరాజు, ఎం. మహేష్, ఓ.పండు పాల్గొన్నారు.

# డ్వాక్రా అంటేనే చంద్రబాబు..

- మహిళా సాధికారతకు స్వయం సహాయక సంఘాలే పునాది-
- డ్వాక్రా వి ఓఏ ,వి ఓబీ ల ఆత్మీయ సమావేశంలో మంత్రి నిమ్మల



ప్రజాభూమి ప్రతి నిధి-పాలకొల్లు

డ్వాక్రా అంటేనే చంద్రబాబు నాయుడు, చంద్రబాబు అంటేనే డ్వాక్రా అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం యలమంచిలి, పోడూరు మండలాల డ్వాక్రా వీఓఏ, వీఓబీల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలకు వినాయక చవితి, దసరా పండుగలను పురస్కరించుకుని చీరలను అందజేశారు. సమావేశంలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ సమాజంలో సగం జనాభా మహిళలేనని, మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం, గ్రామం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక శక్తిగా ఎదిగేలా భారతదేశంలోనే తొలిసారిగా స్వయం సహాయక సంఘాల ఉద్యమాన్ని విస్తృత స్థాయిలో ముందుకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిదేనన్నారు. మహిళల పొదుపు శక్తిని సంఘటిత శక్తిగా మార్చి, బ్యాంకు రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమం చేశారని చెప్పారు.

డ్వాక్రా సంఘాల ద్వారా లక్షలాది మహిళలు చిన్న వ్యాపారాలు, పశుపోషణ, కుట్టు కేంద్రాలు, ఆహార ఉత్పత్తులు, హస్తకళలు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో స్వయం ఉపాధి పొందుతూ కుటుంబ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మారారని వివరించారు. ఒకప్పుడు కుటుంబ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడిన మహిళలు నేడు కుటుంబ ఆర్థిక నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. డ్వాక్రా ఉద్యమ విజయాల్లో వీఓఏలు, వీఓబీల పాత్ర అత్యంత కీలకమని మంత్రి కొనియాడారు. గ్రామ స్థాయి సంఘాల సమన్వయం, సభ్యుల పొదుపులు, రుణాల పర్యవేక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక పారదర్శకత విషయంలో వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.

డ్వాక్రా సీఏలు, ఆర్పీలకు తొలిసారిగా గౌరవ వేతనాల వ్యవస్థను తీసుకువచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఆ సమయంలో అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించడంతో పాటు అప్పటి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడి దృష్టికి తీసుకెళ్లానని, అనంతరం చంద్రబాబు నాయుడిని కలిసి వారి పరిస్థితిని వివరించగా సానుకూలంగా స్పందించి అమలు చేసినట్లు చెప్పారు.

"మహిళలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారు" అనే భారతీయ సంస్కృతి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో డ్వాక్రా మహిళలు ఇళ్ల అరుగులపై, ఆలయాల వరండాల్లో సమావేశాలు నిర్వహిస్తున్న పరిస్థితులను చూసి స్వయం సహాయక సంఘాలకు సొంత భవనాలు ఉండాలనే లక్ష్యంతో పాలకొల్లు నియోజకవర్గంలో 67 డ్వాక్రా భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పనులు నిలిచిపోయాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తి చేయడానికి చర్యలు చేపట్టామని, ఇప్పటికే కొంతమేర నిధులు కూడా మంజూరయ్యాయని వెల్లడించారు. డ్వాక్రా మహిళలకు ఏ సమస్య వచ్చినా మీ కుటుంబంలో ఒక సభ్యుడిగా తీర్చేందుకు ఎప్పుడు అండగా ఉంటానని మంత్రి నిమ్మల తెలిపారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని మంత్రి అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు వివిధ పరిశ్రమలు, సంస్థల సిఎస్ఆర్ నిధులను సమీకరించి స్మశానాల అభివృద్ధి, విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, అన్న క్యాంటీన్లు, ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తున్నాయని చెప్పారు.

మహిళల చేతిలో పొదుపు పుస్తకం ఉంటే కుటుంబానికి భరోసా, గ్రామానికి అభివృద్ధి, రాష్ట్రానికి ఆర్థిక బలం లభిస్తుందనే లక్ష్యంతో ప్రారంభమైన డ్వాక్రా ఉద్యమం నేడు లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల ఖబర్ది, తుల రామలింగేశ్వరరావు, కర్నేన గౌరు నాయుడు, గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, పెనుమత్స రాంబద్ర రాజు, బోనం నాని, ఆరిమిల్లి శ్రీనివాస్, రుద్రరాజు సత్యనారాయణ రాజు, దాసరి రత్నం రాజు,పాలవలస తులసి రావు, కడలి గోపాలరావు, పొట్నూరి శ్రీనివాస్, రియా, అల్లూరి పద్మవర్మ జక్కంపూడి కుమార్, ఎర్రంశెట్టి పద్మారావు, కొల్లి కొండ ప్రసాద్, పీతల శ్రీనివాస్, తాళ్ల నాగరాజు, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, ముచ్చర్ల శ్రీనివాస్, పాల నాగలక్ష్మి, తానేటి బాబురావు తదితరులు , పెద్ద సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఉపకులపతి ఆచార్య ఎం.ఎల్.ఎన్. రావు చేతుల మీదుగా యాప్ లాంచ్

ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు



విద్యార్థుల్లో ఆవిష్కరణలు, స్టార్టప్ ఆలోచనలను ప్రోత్సహించే దిశగా ఆర్జీయుకేటీ నూజివీడులో ఫైనల్ ఇయర్ విద్యార్థులు మరో ముందడుగు వేశారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం.ఎల్. ఎన్. రావు చేతుల మీదుగా విద్యార్థులు రూపొందించిన ఎజ్వే యాప్‌ను విశ్వ విద్యాలయ ప్రాంగణంలో అధికారికంగా ప్రారంభించారు.ప్రయాణాన్ని సులభతరం చేయడంతో పాటు ప్రయాణ ఖర్చులను తగ్గించాలనే ఉద్దేశంతో ఎజ్వే యాప్‌ను విద్యార్థులు అభివృద్ధి చేశారు. ఒకే మార్గంలో ప్రయాణించే వ్యక్తులను అనుసంధానం చేసి "షేర్ ది రైడ్, స్ప్లిట్ ది కాస్ట్" అనే కాన్సెప్ట్‌తో ప్రయాణికులు తమ ప్రయాణ ఖర్చును పంచుకునేలా ఈ యాప్‌ను రూపొందించారు. ముఖ్యంగా చివరి నిమిషంలో హైవే ప్రయాణాలకు ప్రయాణికులకు ఉపయోగపడేలా యాప్‌ను అభివృద్ధి చేశారు. విద్యార్థుల ఆలోచనను స్టార్టప్‌గా అభివృద్ధి చేయడంలో వైస్ ఛాన్సలర్ మరియు అధ్యాపకుల సహకారం, మార్గదర్శకత్వం కీలకంగా నిలిచింది. విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక ఆలోచనను వాస్తవ ప్రపంచంలో ఉపయోగపడే ఉత్పత్తిగా మార్చి స్టార్టప్ ప్రయాణాన్ని ప్రారంభించారు.ఎజ్వే స్టార్టప్ అభివృద్ధిలో డా. షేక్ రియాజ్ హుస్సేన్, ఈఐటీపి డీన్ పి. శ్యాం, ఈసీఈ శాఖాధిపతి డా. వినోద్ మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థుల స్టార్టప్ ఆలోచనలకు కళాశాల నుంచి లభించిన ప్రోత్సాహం, అధ్యాపకుల పర్యవేక్షణ తమ ప్రాజెక్ట్‌ను వాస్తవ రూపంలోకి తీసుకురావడానికి ఎంతో ఉపయోగపడిందని ఎజ్వే బృందం తెలిపింది.ఎజ్వే స్టార్టప్ బృందంలో ఫౌండరుగా జీ.లోకేష్, కో - ఫౌండరుగా కె. కులదీప్, సిటీవోగా పి. వెంకటేష్, ఇంకా మోహన్, కమలేశ్వర్ రెడ్డి, సోషల్ మీడియా మేనేజరుగా దుర్గా ప్రకాశ్, డిజిటల్ మార్కెటింగ్ మేనేజరుగా రంజిత్ కుమార్ వ్యవహరిస్తున్నారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా వ్యఝుఎ యాప్‌ను లాంచ్ చేయడం విద్యార్థులకు ప్రత్యేక అనుభూతిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపకులపతితో పాటు సెంట్రల్ డీన్ డా. శ్రావణి, ఈఐటీపి డీన్ శ్యాం, పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు, అకడమిక్ డీన్ డా. చిరంజీవి, డా. రియాజ్ హుస్సేన్, ఫైనాన్స్ ఆఫీసర్ డా. శ్రీనాథ్ ఇంకా విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు సంజీవని వంటిది

## మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడులోని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి క్యాంపు కార్యాలయంలో ఇటీవల వైద్య చికిత్సలు చేయించుకున్న 78 మంది బాధిత కుటుంబాలకు సుమారు రూ. 40,45,202/-విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కులను మంత్రి అందజేశారు.మండలాల వారీగా వివరాలు నూజివీడు పట్టణం 7మందికి గాను రూ. 2,46,064 నూజివీడు రూరల్ 14 మందికి గాను రూ. 7,68,820/-ఆగిరిపల్లి మండలం 18 మందికి గాను రూ. 8,04, 373/- చాట్రాయి మండలం 18 మందికి గాను రూ. 7,17,113 ముసునూరు మండలం 18 మందికి గాను రూ. 10,28,505/-ఇతర ప్రాంతాలు 3 గురికి గాను రూ. 4,80,322 మొత్తం: 78మందికి రూ. 40,45,202 ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవని వంటిదని అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో 104 వాహనం మాదిరిగా 109 వాహనం గ్రామంలోని ప్రతి ఒక్కరికీ



ఆరోగ్య పరీక్షలు చేసి ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తుందని అన్నారు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని, కానీ కూటమి ప్రభుత్వంలో నూజివీడు నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు లిరూ. 16 కోట్ల విలువైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందించామని మంత్రి తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం కోసం మెరుగైన వైద్య పరికరాల ఏర్పాటుకు వేల కోట్లు ఖర్చు చేశామని, తద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఆరోగ్య భద్రతతో సంతోషంగా ఉన్నారన్నారు.

చెక్కులు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తమ బాధను, ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే ఆర్థిక సహాయం అందించిన మంత్రివర్యులకు జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వాయు కాలుష్య నియంత్రణకు

# సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు పక్కాగా అమలు చెయ్యాలి

## ఇన్చార్జి జిల్లా కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ.

ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

ఏలూరు నగరంలో వాయుకాలుష్యాన్ని నియంత్రించేందుకు శాస్త్రీయ అధ్యయనాలు ఆధారంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి, అమలు చెయ్యాలని ఇన్చార్జి జిల్లా కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ సంబంధిత శాఖలు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేటు జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబర్లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాము (ఎన్క్యాప్) జిల్లాస్థాయి సమీక్షసమావేశాన్ని ఇన్చార్జి జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. నగరంలో గాలి నాణ్యతపై నిర్వహించిన శాస్త్రీయ అధ్యయనాలు వివరాలను పరిశీలించి, కాలుష్యానికి ప్రధాన కారణాలు, నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలుపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లా కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో కాలుష్య హాట్‌స్పాట్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, శాస్త్రీయ అధ్యయనాలు ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా ప్రాంతాల్లో కాలుష్యానికి దారి తీస్తున్న కారణాలను గుర్తించి, వాటి నియంత్రణకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. వాయు కాలుష్యంతో పాటు విజువల్ పొల్యూషన్ నియంత్రణకు అవసరమైన చర్యలను కూడా కార్యాచరణ ప్రణాళికలో పొందు పరచాలన్నారు. నోటీసులుపై ఏ టి ఆర్ సమర్పించాలని, కాలుష్య నియంత్రణకు సంబంధించి నోటీసులు జారీ చేసిన పరిశ్రమలు, సంస్థలు అనంతరం చేపట్టిన చర్యలుపై యాక్షన్ టేకెన్ రిపోర్టు (ఏటీఆర్) రాతపూర్వకంగా సమర్పించేలా చూడాలని ఆదేశించారు. నోటీసులు అనంతరం చేపట్టిన చర్యలు, వాటి ఫలితాలు, ఇంకా చేపట్టాల్సిన చర్యలు వివరాలను నమోదు చేసి తదుపరి సమీక్షకు అందజేయ్యాలని సూచించారు. ఓవర్‌లోడ్ వాహనాలుపై సీసీ కెమెరాలుతో నిఘా పెట్టాలని, ఇసుక, ఇతర సరుకు రవాణా వాహనాలు రాకపోకలు కారణంగా కొన్ని ప్రాంతాల్లో దుమ్ము, వాయు కాలుష్యం ఏర్పడుతున్న అంశంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఎవరైనా నిబంధనలు



ఉల్లంఘించే వాహనాలుపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించాలని ఆదేశించారు. రవాణా, మైన్స్ తదితర శాఖలు సమన్వయంతో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ- ఆటోలు, సిఎన్జి వినియోగాన్ని ప్రోత్సహించాలని, నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్, పెట్రోల్ వాహనాలు వినియోగాన్ని తగ్గించి ఈ-ఆటోలు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. డీజిల్ ఆటోలను సిఎన్జి వాహనాలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. కాలుష్య కారకాలను గుర్తించి వాటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భానుప్రతాప్, ప్రాంతీయ కాలుష్య నియంత్రణా మండలి ఇఇ ఏ.రామచంద్రమూర్తి, జిల్లా రోడ్డు ట్రాన్స్‌పోర్టు అధికారి యస్.బి.శేఖర్, సిపిసిబి కన్సల్టెంటు ఏ.కోమలి, రవాణా, పోలీసు, వ్యవసాయ, కాలుష్య నియంత్ర మండలి, పౌరసరఫరాలు, అటవీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసిత రైతులకు కొత్త నోటిఫికేషన్ జారీ చేసి పరిహారం చెల్లించాలి

-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.

ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా.



ఏలూరు జిల్లా, బుట్టాయగూడెం మండలం చింతలపూడి ఎత్తిపోతలు పథకం కాలువలో భూములు కోల్పోయిన రైతులకు కొత్త నోటిఫికేషన్ జారీ చేసి పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఏలూరులోని అన్నే భవనంలో భూ నిర్వాసిత రైతులకు పరిహారం అంశంపై ఆయన మాట్లాడారు. 2018 నోటిఫి కేషన్ ఆధారంగా 2026లో పరిహారం ఇస్తామని చెప్పడం చట్ట విరుద్ధమన్నారు. పరిహారం చెల్లించకుండానే రైతుల పేర్లను రెవెన్యూ భూ రికార్డుల నుండి ఏ విధంగా తొలగిస్తారని ప్రశ్నిం చారు. గత ఏళ్ళుగా భూములకు ప్రైవేట్ మార్కెట్ విలువ అనేక రెట్లు పెరిగిందని చెప్పారు. రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలి.2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని కోరారు. కొత్త నోటిఫికేషన్ జారీ చేసి ప్రైవేటు మార్కెట్ విలువకు అనుగుణంగా పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## ఆరోగ్యమే మహా భాగ్యం.

-రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష.



ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి.

ఆంధ్ర ప్రదేశ్ ప్రజల ఆరోగ్య సంరక్షణే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని నూజివీడు నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు.శుక్రవారం సాయంత్రం నూజివీడు టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థ సారథి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.చాట్రాయి మండలం, చనుబండ గ్రామానికి చెందిన మల్లెం వల్లిశేషు, శెట్టి అర్షిత్ కుమార్, శెట్టి అరవింద్ కుమార్, చేనుబోయిన సత్యనారాయణ, చీదిరాల సంపత్ కుమార్ లకు సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు రావడం జరిగింది.ఈ సందర్భంగా మోరంపూడి శ్రీనివాస రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎన్టీఆర్ వైద్య సేవ, సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు, ఎల్ ఓ సీ లు అత్యధికంగా ఇచ్చి ఆదుకుంటోందని పేర్కొన్నారు.నూజివీడు నియోజక వర్గం లో మంత్రి పార్థ సారథి కృషితో వైద్యం చేయించు కున్న ప్రతి ఒక్కరికీ సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కు, ముందు వైద్య ఖర్చులు పెట్టుకోలేని పేదలకు ఎల్ ఓ సీ లు అవసరమైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారని మోరంపూడి కొనియాడారు.ఈ కార్యక్రమంలో చీదిరాల మారేశ్వర రావు, మల్లెం శేషగిరి రావు, లబ్ధి దారులు పాల్గొన్నారు.

## పంటలు ఎండిపోకుండా ద్రవ జీవామృతం పిచికారి చేయాలి.



ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి.

చాట్రాయి మండలంలోని గ్రామస్థాయి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు ఎల్నీనో ప్రభావం పై రైతులకు ఇవ్వవలసిన సూచనలపై నీటి యాజమాన్య పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం యొక్క విశిష్టత,ఈ పంట నమోదు పూర్తి చేయవలెనని ప్రతి రైతు ఈ పంట నమోదు అయ్యేవిధంగా చూసుకోవాలనని మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివ శంకర్ శుక్రవారం రైతులకు తెలియజేయడమైనది. గ్రామాల్లోని అన్ని పంటలను సర్వే నెంబర్లు వారీగా తరచు గమనించుకొని రైతులకు అందుబాటులో ఉండి నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించడం జరిగినది. రైతులకు పిఎం కిసాన్ లబ్ధి చేకూరాలంటే ఖచ్చితంగా ఏపీ ఎఫ్ ఆర్ చేయించుకోని విశిష్ట సంఖ్య గుర్తింపు రైతు సేవ కేంద్రం వద్ద పొందవలెనని తెలియజేయడమైనది.ఎల్నీనో ప్రభావం ఉన్నప్పుడు పంటలు ఎండకుండా ద్రవ జీవామృతం (పేడం ఆవు మూత్రం శెనగపిండి) స్ప్రే చేసుకోవడం ద్వారా పంటను కాపాడుకోవచ్చు. కావున రైతులు ఘనజీవామృతం ,పంచ కావ్య కొట్టడం ద్వారా మొక్కకు ముఖ్యమైన పోషకాలు అందుతాయి.ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య సేవలకు 'సేవా సంకల్ప అభియాన్'

సగ్గూరు పీహెచ్‌సీలో ఉచిత వైద్య పరీక్షలు

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నెల రోజుల పాటు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

సేవా వారోత్సవాలు-2026లో భాగంగా సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం నుంచి అక్టోబర్ 17 వరకు 'సేవా సంకల్ప అభియాన్' నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ మంజులా దేవి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు బీపీ, షుగర్, ఆస్తమా, క్యాన్సర్ తదితర వ్యాధులపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. ప్రాథమిక వైద్యశాలకు వచ్చే రోగులతో పాటు గ్రామాల్లోనూ వైద్య సేవలు అందిస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తాం..

**- : సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో ఉన్న సామాన్యుడికి కూడా సమర్థవంతంగా చేరేలా జిల్లా అధికార యంత్రాంగం బలంగా పనిచేయాలి- : ఏపీ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్..**

**- : అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మైనారిటీలకి ప్రత్యేకంగా ఒక డిగ్రీ కాలేజ్, ఒక ఇంటర్మీడియట్ కాలేజ్ నిర్మించాలి..- : కమిటీ సభ్యులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్..**

**- : జిల్లాలో మైనారిటీల సంక్షేమం- విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**





ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం
తమ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో ఉన్న సామాన్యుడికి కూడా సమర్థవంతంగా చేరేలా జిల్లా అధికార యంత్రాంగం బలంగా పనిచేయాలని ఏపీ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ సూచించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం జిల్లాలో మైనారిటీల ప్రయోజనం కోసం చేపట్టిన సేవలలో రిజర్వేషన్ల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి ఆయా శాఖల జిల్లా అధికారులతో శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్, సమీక్ష సమావేశం నిర్వహించగా, సమావేశంలో కమిటీ సభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కాంట్రాక్టర్ ఇసాక్ బాషా, సుందరపు విజయ్ కుమార్, వక్ఫ్ బోర్డ్ సిఈఓ ఖాజీ యాకుబ్ భాష, కమిటీ సెక్షన్ ఆఫీసర్ ఏ.వెంకటేశ్వర్లు, కమిటీ అసిస్టెంట్ సెక్రటరీ ఎం.ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, ఫలాలు వారి జనాభా ప్రాతిపదికన, నిబంధనలకు అనుగుణంగా గ్రౌండ్ లెవెల్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అనే అంశాలను పరిశీలించడమే ఈ కమిటీ ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర అనే ఉన్నతమైన ఆలోచనలతో ప్రభుత్వం పనిచేస్తున్న తరుణంలో, కేవలం ఒక రంగానికో లేదా ఒక వర్గానికో పరిమితం కాకుండా అన్ని సామాజిక వర్గాలు సమానంగా అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. అందుకోసం బలమైన బ్యాక్-ఎండ్ మెకానిజం, సరైన అప్‌లిఫ్ట్‌మెంట్ అవసరమనే ఆలోచనతో కమిటీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. అనంతపురం జిల్లాలో మైనారిటీలు, ముఖ్యంగా ముస్లిం కమ్యూనిటీ జనాభా ఎక్కువగా ఉందని, ఇటువంటి ప్రాంతాల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు గ్రౌండ్ లెవెల్‌లో ఉన్న సామాన్యుడికి కూడా సమర్థవంతంగా చేరేలా జిల్లా యంత్రాంగం, అధికార యంత్రాంగం బలంగా పనిచేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ గారు, ఇతర అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైజింగ్ రాయలసీమలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. గతంలో సచార్ కమిషన్, రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికల ప్రకారం ముస్లిం మైనారిటీలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని స్పష్టమైందని, సమాజంలో మార్పు విద్య ద్వారానే సాధ్యమవుతుంది కాబట్టి విద్య, విద్యా సంబంధిత మౌలిక వసతులు, స్కిల్ డెవలప్‌మెంట్, మహిళా సాధికారత మరియు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, వాటి ద్వారా ఆదాయ వనరుల పెంపు, మసీదుల ఇమామ్‌లు-మౌజమ్‌ల గౌరవ వేతనం వంటి వివిధ కీలక అంశాలపై గత రెండు రోజులుగా కమిటీ నివేదికలను సమీక్షించిందన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలోని కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా, పూర్తిస్థాయిలో ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉందని భావిస్తున్నామన్నారు. రాబోయే 6 నుండి 8 నెలల కాలంలో ఒక లక్ష్యంతో కూడిన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసుకుని, అనంతపురం జిల్లాలో మైనారిటీల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దిశగా ప్రజాప్రతినిధులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు జిల్లా యంత్రాంగం సహకారంతో అనంతపురం జిల్లాను మైనారిటీ సంక్షేమ చర్యలలో ఒక మోడల్ సెంటర్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు. మైనారిటీల కోసం ప్రత్యేక స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. మహిళలకు మిషన్ ట్రైనింగ్, మగ్గం వర్క్స్, కుకింగ్, స్టోర్స్, కార్యక్రమాలుపై శిక్షణలు చేపట్టాలని, దాని ద్వారా వారికి సాధికారత వస్తుందన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ, ఎస్.హెచ్.జి గ్రూపులను ఇందులో భాగస్వామ్యం చేయాలని, ప్రతి నెల 250 మందికి శిక్షణ ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను మైనారిటీలకు చేరువ చేయాలన్నారు. మైనారిటీ మహిళలకు నైపుణ్యాలు నేర్పించాక వారిలో పారిశ్రామిక వేత్తలను తయారుచేసేలా బ్యాంక్ లింకేజీ పాలసీలతో వారికి సహాయం చేయాలన్నారు. జిల్లాలో 784 మైనార్టీ ఎస్.హెచ్.జి గ్రూపులు ఉండగా, 10 నుంచి 20 గ్రూపులకు ట్రైనింగ్ ఇచ్చి వారికి రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో జిల్లాలో 2,172 ఎకరాల భూములు ఉండగా, అందులో 145 ఎకరాల వరకు ఆక్రమణలు ఉండగా, భూముల ఆక్రమణలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ నుంచి సహకారం అందించాలన్నారు. వక్ఫ్ ఆధ్వర్యంలో ఉన్న భూముల నుంచి ఆదాయం జనరేట్ చేసే విధంగా రెండు మూడు నెలల్లో చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా పట్టణాల్లో మైనారిటీ కమ్యూనిటీ ఉన్నచోట హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. మైనారిటీలకు క్రమం తప్పకుండా వైద్యం అందించేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. మైనారిటీలకు అవసరమైన రుణాలు ఇవ్వాలన్నారు. ఆయా శాఖల పరిధిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, కాంట్రాక్ట్, తాత్కాలిక, ప్రభుత్వ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. నగర పరిధిలో క్రిస్టియన్ మైనార్టీలకు స్మశాన వాటిక కోసం స్థలాన్ని గుర్తించాలన్నారు. చర్చిలు, మసీదులకు పొసెషన్ సర్టిఫికేట్లు ఇవ్వాలన్నారు. మైనారిటీలకు అందించే అభివృద్ధి, సంక్షేమ ఫలాలను పూర్తిస్థాయిలో అందించాలన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మైనారిటీలకి ప్రత్యేకంగా ఒక డిగ్రీ కాలేజ్, ఒక ఇంటర్మీడియట్ కాలేజ్ నిర్మించాలి..: కమిటీ సభ్యులు మరియు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా వెనుకబడిన జిల్లా అని, ఇక్కడ దాదాపు 3 లక్షలకు పైగా మైనారిటీల జనాభా కలిగి ఉందని, రెండు రోజులపాటు ఇక్కడ అనేకమైన సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. ఖచ్చితంగా ప్రతి సంవత్సరం మైనారిటీ కమిషన్ అనంతపురం జిల్లాలో పర్యటిస్తుందన్నారు. గతంలో మైనారిటీల గురించి ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అనంతపురం అర్బన్ మైనారిటీలు ఎక్కువ ఉండే నియోజకవర్గం అని, ఇక్కడ మైనారిటీలకి ప్రత్యేకంగా ఒక డిగ్రీ కాలేజ్ గానీ, ఒక ఇంటర్మీడియట్ కాలేజ్ గానీ నిర్మించాలని కోరుతున్నామన్నారు. ఇక్కడ చాలావరకు ముస్లిం మైనారిటీలు, క్రిస్టియన్లు చర్చిలు, మసీదులు కట్టారని, దాని పొసెషన్ సర్టిఫికేట్లు చాలా ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని, పొసెషన్ సర్టిఫికేట్లు ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. మైనారిటీ రుణాలను కూడా ఇప్పించాలని, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. మన రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనంతపురం జిల్లాకి మైనారిటీ కమిషన్ రావడం అనేది మొదటిసారని మైనారిటీ సోదరులంతా తెలిపారని, కమిటీ జిల్లాకి పర్యటనకు రావడం నిజంగా చాలా సంతోషంగా ఉందని, ఇందుకు మైనారిటీ కమిషన్ చైర్మన్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. మైనారిటీలలో పేదరికం, నిరక్షరాస్యతను అధిగమించడం కోసం అధికారులు, సిబ్బంది అందరూ బాధ్యతగా పనిచేయాలి కమిటీ సభ్యులు కాంట్రాక్టర్ ఇసాక్ బాషా మాట్లాడుతూ మైనారిటీలలో పేదరికం, నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్నాయని, వాటిని అధిగమించడం కోసం అధికారులు, సిబ్బంది అందరూ బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థల పరిస్థితిని స్వయంగా పరిశీలించడం జరిగిందని, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీని సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నామని, ఒక స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా అక్కడ పారిశుధ్యం బాగోలేకపోవడంతో వెంటనే అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు, లెక్చరర్ల నియామకాల్లో రోస్టర్ పద్ధతులు సరిగ్గా అమలవుతున్నాయా లేదా అనే విషయాలను కూడా పరిశీలించడం జరుగుతోందన్నారు. ఇటువంటి సమస్యలన్నింటినీ పరిష్కరించడానికే ఈ కమిటీ కృషి చేస్తోందన్నారు. మైనారిటీల సంక్షేమానికి తోడ్పడాలి కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కమిటీ ఏర్పడిన తర్వాత మొదటి అధికారిక పర్యటనగా అనంతపురం జిల్లాను ఎంచుకోవడం జరిగిందని, ఈ రెండు రోజుల పర్యటనలో జిల్లాలోని మైనారిటీల స్థితిగతులు, ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు, విద్యా సంబంధిత అంశాలపై విస్తృత సమీక్ష నిర్వహించామన్నారు. జిల్లాలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ ఫలాలను అర్హులైన తుది లబ్ధిదారుని వరకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కమిటీ తరఫున అవసరమైన అన్ని రకాల ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి మరియు నిధుల విడుదలకి తగిన మద్దతు అందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో అధికారులందరూ మరింత అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా పనిచేసి మైనారిటీల సంక్షేమానికి తోడ్పడాలన్నారు. జిల్లాలో మైనారిటీల సంక్షేమం మరియు విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.. : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో మైనారిటీల సంక్షేమం మరియు విద్యాభివృద్ధి కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. జిల్లా జనాభా సుమారు 25 లక్షలు కాగా, అందులో మైనారిటీ జనాభా సుమారు 2.5 లక్షలుగా ఉందన్నారు. సమీక్షల్లో ఎస్సి, ఎస్టి, బిసి వర్గాల అభివృద్ధిపై చర్చించినట్లే, మైనారిటీల సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. గత ఏడాదిన్నర కాలంలో ల్యాండ్ గ్రాంటింగ్, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను జిల్లా యంత్రాంగం మద్దతుతో వేగవంతం చేశామన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 'పిఎంజేవికే' పథకం కింద విద్యా వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అనంతపురం హెడ్‌క్వార్టర్స్‌లో చదువుకోవడానికి అధిక సంఖ్యలో విద్యార్థులు వస్తున్నందున, ఇక్కడి కళాశాలల్లో హాస్టల్ వసతులు, తరగతి గదుల పెంపునకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. మైనారిటీ జనాభా ఎక్కువగా ఉన్న మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు సమీపంలో హాస్టల్ వసతులు కల్పించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. సమగ్ర శిక్ష, మైనారిటీ సంక్షేమ శాఖ మరియు డిఈఓల సమన్వయంతో గత 6-7 నెలల కాలంలో రెండు విడతల్లో (మొదటి విడతలో 8, ఇటీవల మరో 7) పాఠశాలల ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి 'స్వచ్ఛ భారత్ మిషన్' నిధుల ద్వారా గత ఏడాదిలో జిల్లాలోని ఎస్సి, ఎస్టి, బిసి సంక్షేమ హాస్టళ్లు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో సుమారు 400 కి పైగా టాయిలెట్ బ్లాక్స్ మంజూరు చేయగా, ఇప్పటికే 250 కి పైగా పనులు పూర్తయ్యాయని, మైనారిటీ విద్యాసంస్థల్లో కూడా ఇదే రీతిలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. ప్రధాన మైనారిటీ విద్యాసంస్థల్లో ప్రహరీ గోడల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, వైట్ వాషింగ్/రంగులు వేసే పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ సదుపాయాలన్నింటినీ నిర్ణీత సమయంలోగా పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతరం శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ చైర్మన్, సభ్యులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రామసుబ్బారెడ్డి, సీపీఓ బాలజీనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, డిఆర్డీఏ పిడి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి శైలజ, నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఎస్డీసి ఆనంద్, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎంహెచ్ఓ కట్ట వెంకటేశ్వర్లు, డిఇఓ అయూబ్ హుస్సేన్, డ్వామా పిడి సలీమ్ భాష, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్బరాయుడు, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, బిసి సంక్షేమ శాఖ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసరావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఎస్సి కార్పొరేషన్ ఈడి కుముద, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆశీర్వాద్ కా దియా కార్యక్రమం ఎంపీ కార్యాలయంలో దీపాలు వెలిగించి పీఎంకు విషెస్ తెలిపారు

**-: ఎంపీ అంబిక**



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం
అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ శుక్రవారం శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని అనంతపురం నగరంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం నందు 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు. దేశ ప్రగతి, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవకు గుర్తుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలతో పాల్గొని దీపాలు వెలిగించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద దీపాలు

## రక్తదానం, ప్రాణరక్షణే ధ్యేయం..

**--ఉమర్ ఫారూఖ్ ఖాన్‌కు జీనియస్ బుక్ రికార్డు**



ప్రజాభూమి, హిందూపురం టౌన్ రక్తదానాన్ని ఉద్యమంగా మలిచి అత్యవసర వేళల్లో ఆపన్నులకు అండగా నిలుస్తూ 25 ఏళ్లుగా కొనసాగిస్తున్న మానవతా సేవకు అరుదైన గుర్తింపు లభించింది. టిప్పు సుల్తాన్ షహీద్ మానవతా రక్తదాన సంఘం ద్వారా రక్తదాన సేవలను కొనసాగిస్తున్న కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ పేరును జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేశారు. 'ది హ్యూమానిటేరియన్ లీడర్ ఇన్ బ్లడ్ డొనేషన్ సర్వీస్ ఫర్ 25 కన్సెక్యూటివ్ ఇయర్స్' అనే రికార్డు టైటిల్‌తో ఆయనకు ధ్రువపత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో తలసీమియా చిన్నారులు, ప్రసవాలు, శస్త్రచికిత్సలు, రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి దాతలను సమన్వయం చేసి ఉమర్ ఫారూఖ్ ఖాన్ సేవలందించారు. ఇప్పటివరకు సుమారు 26 వేల రక్తదాన కేసులకు దాతల ద్వారా సహకారం అందించినట్లు రికార్డు ధ్రువపత్రంలో పేర్కొన్నారు. అంతేకాకుండా ఆయన స్వయంగా 66 సార్లు రక్తదానం చేసినట్లు అందులో తెలిపారు. సామాజిక సేవాకర్తగా, సాహితీవేత్తగా ఉమర్ ఫారూఖ్ ఖాన్ పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సహాయం చేయడం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పలు పురస్కారాలు, సత్కారాలు అందుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ అత్యవసర సమయంలో అండగా నిలవడమే తమ లక్ష్యమన్నారు. భవిష్యత్తులో మరింత మంది రక్తదాతలను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి బాధితులకు విస్తృతంగా సేవలందిస్తామని తెలిపారు. రికార్డు సాధనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన ఉమర్ ఫారూఖ్ ఖాన్‌ను సాహితీవేత్తలు, రచయితలు, రక్తదాతలు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు, మిత్రులు, అభిమానులు అభినందించారు.

## ఘనంగా పల్లె రఘునాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు




ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురంలోని సప్తగిరి కళాశాలలో డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో కేక్ కట్ చేసి విద్యార్థులు, కళాశాల సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కొట్నూరులోని నిర్మల వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రాయలసీమలోని ఉమ్మడి అనంతపురం జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న సమయంలో విద్యాభివృద్ధికి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి విశేష కృషి చేశారని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విద్యాసంస్థలను స్థాపించి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సౌకర్యాలు అందుబాటులో లేని రోజుల్లోనూ విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించారని పేర్కొన్నారు. ఆయన విద్యాసంస్థల ద్వారా ఎంతోమంది విద్యార్థులు విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరెడ్డి, సప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపాల్ శ్రీనాథ్‌రెడ్డి, సప్తగిరి కళాశాలల ఏవో గంగిరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుమన్‌కుమార్‌రెడ్డి, సప్తగిరి జూనియర్ కళాశాల డీన్ ప్రకాష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు 2024 నుంచి జిల్లాకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం
జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పెండింగ్ లేకుండా త్వరితగతిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వివిధ శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబర్- 2024, సంవత్సరం నుంచి ఇప్పటివరకు జిల్లాలోని వివిధ శాఖలకు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉందన్నారు. జిల్లాలో దాదాపు 24 శాఖలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఎం ఇచ్చిన అస్యూరెన్స్ పనులన్నీ పూర్తి చేయకపోతే మన జిల్లా అభివృద్ధిలో వెనుకబడే అవకాశం ఉందన్నారు. 24 శాఖల హెచ్ ఓ డి లు అభివృద్ధి పనుల నిర్వహణలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాలులో 30 లక్షలతో మంజూరు చేసిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ భవనం వెంటనే పూర్తి చేయడం జరిగిందని ఇలా ప్రతి శాఖ తమకు కేటాయించిన అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ గిరిధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్ డి ఎ పిడి శైలజ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి సాజిదా బేగం, జిల్లా విద్యాశాఖ అధికారి ఆయుబ్ హుస్సేన్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ శ్రీనివాసులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి భారీ బందోబస్తు

**-వెయ్యి మంది పోలీసులతో పర్యవేక్షణ**
**-శోభాయాత్ర మార్గాల్లో పకడ్బందీ భద్రత**
**-భారీ వాహనాలకు ఆంక్షలు**
**-మద్యం సేవించి వాహనం నడిపితే సీజ్**
**-ఏఎస్పీ మహేష్**




ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురంలో ఈ నెల 20వ తేదీన జరగనున్న వినాయక నిమజ్జన శోభాయాత్రకు గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని ఏఎస్పీ కె.వి.మహేష్ తెలిపారు. సుమారు వెయ్యి మంది పోలీసులతో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం హిందూపురం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐలు ప్రసాద్ బాబు, జనార్దన్, అబ్దుల్ కరీంలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిమజ్జన ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు. పట్టణంలో సుమారు 150 వినాయక విగ్రహాలతో శోభాయాత్ర జరగనుందని ఏఎస్పీ తెలిపారు. నింకంపల్లి, వాల్మీకి సర్కిల్, చిన్న మార్కెట్, ఎంఎఫ్ రోడ్, మెయిన్ బజార్, గాంధీ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, రైల్వే రోడ్డు, అంబేద్కర్ సర్కిల్, గుర్నాథ్ సర్కిల్ మీదుగా శోభాయాత్ర సాగి గుడ్డం కోనేరులో విగ్రహాల నిమజ్జనం చేయనున్నట్లు చెప్పారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శోభాయాత్ర మార్గాల్లో పోలీసులను మోహరించడంతోపాటు రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసినట్లు ఏఎస్పీ వెల్లడించారు. ప్రధాన రహదారుల మీదుగా వచ్చే బస్సులు, లారీలు, కార్లు తదితర వాహనాలను పట్టణంలోకి రాకుండా ముందస్తుగా మళ్లించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా బెంగళూరు--అనంతపురం జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలను నియంత్రించనున్నట్లు చెప్పారు. బెంగళూరు నుంచి అనంతపురం వైపు వెళ్లే భారీ వాహనాలపై ఉదయం నుంచే ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తామని పేర్కొన్నారు. నిమజ్జన శోభాయాత్రలో పాల్గొనే వారు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఏఎస్పీ హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని నిర్ణీత సమయాల్లోనే పూర్తి చేసి పోలీసులకు సహకరించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. భక్తుల ఉత్సాహానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

# రాబోయే ఎన్నికల్లో పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో పోటీ చేస్తాం - బీటెక్ రవి

## పులివెందులలో టీడీపీకి ఒక అవకాశం ఇచ్చి చూడండి, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం

### పులివెందుల మున్సిపాలిటీని తప్పకుండా కైవసం చేసుకుంటాం

ప్రజాభూమి, పులివెందుల

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాస్వామ్య బద్ధంగా పోటీ చేస్తామని, పులివెందుల ప్రజలు టీడీపీకి ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. శుక్రవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి నీళ్ల మీద, పోలవరం మీద మాట్లాడుతున్నారని, నిజంగా అవగాహన ఉండి మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి రాజకీయ పార్టీలపై బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. పోలవరం పూర్తి హైట్ 45.72 మీటర్లు అయితే దాన్ని 41.15 మీటర్లకు చేయాలని జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్వయంగా కేంద్ర పోలవరం అథారిటీకి లేఖ రాశారని అన్నారు. ఇప్పుడు కేంద్రంతో కలిసి 70 టీఎంసీల సామర్థ్యం తగ్గించారని, 30 వేల కోట్ల సెంట్రల్ ఫండ్ ఆపారని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 41.15 మీటర్లకే చేయాలని జగన్ రాసిన లేఖ కాపీలు తన వద్ద ఉన్నాయని, అసెంబ్లీలో ఫేజ్-1 కింద 41.15 అని, ఫేజ్-2 లో 45.72 పెడతామని కవరింగ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో 2 నుంచి 3 శాతం పోలవరం పనులు మాత్రమే పూర్తి చేసిన జగన్ కు పోలవరం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ప్రశ్నించారు. చంద్రబాబు ఉత్తరాంధ్రకు పోలవరం నీళ్లు ఇవ్వడం, వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించడం చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. శ్రీశైలానికి 2 నుంచి 2.5 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పుడు పోతిరెడ్డిపాడు నుంచి 10 వేల క్యూసెక్కులు తీసి గండికోటకు ఎందుకు పెట్టలేదని అంటున్నారని, శ్రీశైలం సొంత ఆస్తి కాదని, అక్కడ కృష్ణా బోర్డు ఉందని, ఎంత వాటా ఇవ్వాలి, నాగార్జున సాగర్ కు ఎంత వదలాలి అనేది బోర్డు నిర్ణయిస్తుందని అన్నారు. పోతిరెడ్డిపాడు నికర జలాలపై కాదు, మిగులు జలాలపై వరద వచ్చినప్పుడు మాత్రమే వాడుకోవాలన్నారు. తెలియకుండా రాయలసీమ రైతులను రెచ్చగొడుతూ జలదీక్షలు చేయాలని నాయకులను ఉసిగొల్పడం ఏమిటని ప్రశ్నించారు. చిత్రావతిలో వచ్చే వర్షాకాలం వరకు తాగునీటి అవసరాలకు 3.9 టీఎంసీలు అవసరమని ఇంజినీర్లు రిపోర్టు ఇచ్చి జీవో ఇచ్చారని, పైడిపాలెంలో డ్రింకింగ్ వాటర్ స్కీమ్ లేకపోవడంతో గండికోట నుంచి నీళ్లు ఇచ్చి చెరువులు నింపుతూ మేనేజ్ చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం చిత్రావతి స్టోరేజ్ 3.4 టీఎంసీలే ఉందన్నారు. నీటి కేటాయింపుల్లో మొదటి



ప్రాధాన్యత తాగునీటికి, రెండోది సాగునీటికి, మూడోది పరిశ్రమలకు ఇవ్వాలని, విపత్తు వచ్చినప్పుడు రైతులను ఆదుకోవాలి గానీ రాజకీయాల కోసం రెచ్చగొట్టకూడదన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి ఒక దెబ్బ పడితే నాలుగు దెబ్బలు కొడతామని మాట్లాడడం విడ్డూరంగా ఉందని, వారు పాలిటిక్స్ లోకి వచ్చినప్పటి నుంచి చేసిన తప్పులను బట్టి తాము అలాగే ఆలోచిస్తే జీవితకాలం కొట్టే పనే ఉంటుందని అన్నారు. తమను దండుపాళ్యం బ్యాచ్ అంటారా? గతంలో మీ బ్యాచ్ లు ఏమైనా రిటైర్మెంట్ తీసుకున్నాయా అని ప్రశ్నించారు. అవినాష్ రెడ్డి వద్ద పీఏ అని చెప్పుకునే రాఘవరెడ్డి వ్యవహారంపై ఎస్పీకి ఫిర్యాదు చేశామని, అంబకపల్లెకు చెందిన పక్కీరారెడ్డి అనే 38 ఏళ్ల వ్యక్తి నాలుగేళ్లుగా మిస్సింగ్ అయ్యాడని, తర్వాత చెరువులో గొలుసులతో రాళ్లు కట్టిన శవం దొరికిందని, డీఎన్ఏ పరీక్షల్లో వేరే డీఎన్ఏ వచ్చేలా మేనేజ్ చేశారని ఆరోపించారు. పక్కీరా రెడ్డి మాయమయ్యే ముందు రాఘవ తమ్ముడితో గొడవ జరిగిందని, ఈ కేసుపై సిట్ వేసి విచారించాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లా మన్నారు. గతంలో మున్సిపాలిటీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఎలా ఖూనీ చేశారో చూశామని, సింహాద్రిపురంలో నామినేషన్ ఫారాలు చించేసి బలవంతపు ఏకగ్రీవాలు చేసుకున్నారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఏకగ్రీవాలు కాకపోతే సంగతి చూస్తామని సజ్జల రామకృష్ణారెడ్డి బెదిరించారని, ఇప్పుడు అధికారం పోయాక ఏకగ్రీవం చేసుకుంటే టికెట్ ఇవ్వబోమని జగన్ అనడం ఏమిటని, చిన్న పోస్టులని స్థానిక ప్రజాప్రతినిధులను అవమానిస్తున్నారని అన్నారు. ఎన్నికలు జరగకముందే పోలీసులు, దండుపాళ్యం బ్యాచ్ అని ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపాలిటీ అభ్యర్థి పేరు దాదాపు ఫైనల్ అయ్యిందని, త్వరలో ప్రకటిస్తామని, పులివెందుల ప్రజలు ఎన్నో ఏళ్లుగా వారి పాలన చూశారని, ఈసారి టీడీపీకి ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని, పులివెందుల మున్సిపాలిటీని తప్పకుండా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండో విడత అడ్మిషన్లు ప్రారంభం

### - ఈ నెల 21 వరకు అవకాశం- ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి రెండో విడత (ఫేజ్-2) అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులై ఇప్పటి వరకు డిగ్రీలో అడ్మిషన్ పొందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరేందుకు రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కళాశాలలో చేరదలచిన విద్యార్థులు వెబ్ ఆప్షన్లలో వై.ఎస్.ఆర్. వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్‌కు సంబంధించిన సహాయం కోసం కళాశాలను సంప్రదించి ప్రవేశాలు పొందవచ్చని ప్రిన్సిపాల్ ఉషశ్రీ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైసీపీ యువ నాయకుడిని పరామర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



లింగాల మండలం కామసముద్రం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ యువ నాయకుడు తిప్పమ్మ గారి చంద్రశేఖర్ రెడ్డిని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చంద్రశేఖర్ రెడ్డి శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ప్రస్తుతం తీసుకుంటున్న చికిత్స వివరా లను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. చంద్రశేఖర్ రెడ్డి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా తిరిగి ప్రజా సేవలోకి రావాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్య సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల నాయకులు బాబు రెడ్డి, నాగేంద్ర రెడ్డి, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప మేయర్ అభ్యర్థిత్వంపై మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన సుంకర శ్రీనివాస్

### - మేయర్ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని వినతి

### - అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించాలనే లక్ష్యం

ప్రజాభూమి, కడప సిటీ:



జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్, కడప అసెంబ్లీ ఇన్‌చార్జి సుంకర శ్రీనివాస్ శుక్రవారం తెనాలిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి బొకే అందజేసి, శాలువాతో సత్కరించారు. రాబోయే కడప మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యక్ష మేయర్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, కూటమి పొత్తులో భాగంగా జనసేన పార్టీ తరపున తన మేయర్ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరుతూ బయోడేటా, అభ్యర్థిత్వ ప్రతిపాదనను నాయకత్వానికి సమర్పించి, తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని మంత్రి నాదెండ్ల మనోహర్‌కు సుంకర శ్రీనివాస్ వినతి చేశారు. కడప నగరంలో తనకు ఉన్న పరిచయాలు, ప్రజలతో అనుబంధం, పార్టీ కార్యక్రమాల ద్వారా జనసేన బలోపేతానికి చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. జనసేన పార్టీ తరపున అవకాశం కల్పిస్తే పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు, కూటమి నాయకులతో సమన్వయం చేసుకుని ఎన్నికల్లో సమర్థవంతంగా పనిచేస్తామని శ్రీనివాస్ తెలిపారు. కడప నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించాలనే లక్ష్యంతో మేయర్ అభ్యర్థిత్వాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

## వినాయక నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

### - హై లెవెల్ వంతెన వద్ద భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటం హై లెవెల్ వంతెన వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం వంతెన వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి నిమ జ్జనానికి వచ్చే విగ్రహాల కోసం ప్రత్యేక యం త్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టడం తోపాటు రాత్రివేళ విద్యుత్ సౌకర్యం కల్పిం చినట్లు తెలిపారు. తల్లిదండ్రులు చిన్నారులను నిమజ్జన ప్రాంతానికి తీసుకురావద్దని సూచించారు. పెన్నా నదిలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్లు, విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## మున్సిపల్ శాఖలపై కమిషనర్ తనూజ సమీక్ష

### -పన్నుల వసూలు 100 శాతం పూర్తి చేయాలి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తనూజ అన్ని విభాగాల అధిపతులు, సిబ్బందితో శాఖల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. ఆస్తి పన్ను, నీటి పన్ను, షాపింగ్ రూముల అద్దెలు 100 శాతం వసూలు చేసేందుకు రెవెన్యూ సిబ్బంది కృషి చేయాలన్నారు. నీటి సరఫరా, వీధి లైట్ల నిర్వహణ, భూగర్భ డ్రైనేజీ నిర్వహణపై ఇంజనీరింగ్ విభాగం ప్రత్యేక దృష్టి పెట్టాలని, పట్టణంలో ఎక్కడా అనధికార కట్టడాలు రాకుండా ప్లానింగ్ విభాగం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ, తడి - పొడి చెత్త వేరు చేసి సేకరించడం, పట్టణ పరిశుభ్రత కోసం శానిటేషన్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని తెలిపారు.

## మాధవరం-1లో ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

### - 35 మంది మహిళల పాల్గొనగా విజేతలకు బహుమతుల ప్రదానం



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని మాధవరం-1 గ్రామంలోని శ్రీ భద్రావతి భావనారాయణ, శ్రీ సీతారాముల దేవస్థానంలో కొలువుదీరిన వినాయకుని సన్నిధిలో శుక్రవారం మహిళలకు రంగవల్లుల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఐదో రోజు వేడుకల్లో భాగంగా జరిగిన ఈ పోటీల్లో 35 మంది మహిళలు పాల్గొన్నారు. పోటీలో ప్రథమ బహుమతిని పుత్తా మల్లేశ్వరి, ద్వితీయ బహుమతిని బోగాబత్తిన సుబ్బమ్మ, తృతీయ బహుమతిని సుమలత గెలుచుకున్నారు. పి.ఆర్.బి. హ్యాండ్ లూమ్స్, సాయినగర్‌కు చెందిన పుత్తా బాబు సహకారంతో విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులు అందించారు.

## ఖాళీగా ఉన్న మున్సిపల్ షాపులకు 28వ తేదీ బహిరంగ వేలం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పురపాలక సంఘానికి చెందిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్ లలో ఖాళీగా ఉన్న షాపు రూములను 3 సంవత్సరాల కాలానికి నెలవారీ అద్దె ప్రాతిపదికన కేటాయించేందుకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రకటించారు. ఈ నెల 28వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు కమిషనర్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం జరగనుంది. ఆసక్తి గల వారు 28.09.2026 మధ్యాహ్నం 12.00 గంటల లోపు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ఫారాన్ని రూ.100 చెల్లించి కార్యాలయంలో పొందవచ్చు. ఖాళీగా ఉన్న షాప్ రూముల వివరాలు, నియమ నిబంధనల కోసం వార్డు సచివాలయాల్లోని వార్డు అడ్మిన్ సెక్రటరీలను సంప్రదించాలని, అలాగే ఆఫీసు పని వేళల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మున్సిపల్ నోటీసు బోర్డులో వివరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాలకు రెవెన్యూ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు.

## పెండ్లూరులో శ్రీరామాలయ నిర్మాణానికి భూమి పూజ - పాల్గొన్న టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల

పెండ్లూరు గ్రామంలో శ్రీరామాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి, మారెడ్డి భరత్ రెడ్డి, వేంపల్లె టీడీపీ ఇన్‌చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం త్వరగా పూర్తయి, శ్రీరాముల వారి ఆలయం పెండ్లూరు గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామంలో భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత మరింత బలపడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పేర్ల శేషారెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చంద్రవర్ధన్ రెడ్డి, పెండ్లూరు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పులివెందుల ఎస్ఐగా సుభహాన్

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా సుభహాన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం పులివెందుల ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ రెడ్డిని కడప టూటౌన్ ఎస్ఐగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో కలసపాడు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సుభహాన్‌ను పులివెందుల ఎస్ఐగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## లక్ష్మయ్య, బాలయ్యలను పరామర్శించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని నగిరిగుట్టలో నివాసముంటున్న వైకాపా ఎస్టీ నాయకులు కావేటి లక్ష్మయ్య, కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఉండడం , సాతుపాటి బాలయ్య కాలు విరిగి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, పులివెందుల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ ,లుశుక్రవారం నగిరిగుట్టలోని వారి, వారి నివాసాలకు వెళ్లి ఇరువురిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అధైర్య పడవద్దని పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఏమైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టి నాయకులు కావేటి అంజనప్ప, చలపతి, వెంకటపతి, మాజీ కౌన్సిలర్ మల్లీ, రాయుడు తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు శ్రీకృష్ణ ఆలయంలో రాధాష్టమి వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయంలో రాధాష్టమి వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 6.30 గంటలకు రాధాకృష్ణులకు విశేష అభిషేకం, 9.30 గంటల నుంచి స్వామివారికి విశేష అలంకరణ, భక్తులకు దర్శనం కల్పించనున్నారు. సాయంత్రం 5.30 గంటలకు రాధాకృష్ణులకు విశేష షోడశోపచార పూజ, 6 గంటలకు భువన కృష్ణ క్లాసికల్ డాన్స్ ఆధ్వర్యంలో రాధాకృష్ణ వేషధారణ, చిన్నారుల భరతనాట్యం, 7 గంటలకు కోలాటం, 7.30 గంటలకు మహామంగళహారతి, 8.30 గంటలకు నక్షత్ర హారతి, దీపాంత హారతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రాత్రి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాధాష్టమి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## యూపీఐపై ఆరోపణలు సరికావు

### - అధికారిక గణాంకాలను పరిశీలించాలి

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్




ప్రజాభూమి, వేంపల్లె

యూపీఐపై విపక్షాలు చేస్తున్న ఆరోపణలు సరికావని, అవి వాస్తవాలను వక్రీకరించేలా ఉన్నాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలో గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ.. యూపీఐ దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థకు కీలకంగా మారిందన్నారు. 2026 ఆగస్టులో యూపీఐ ద్వారా 24,508.96 మిలియన్ లావాదేవీలు, రూ.29.82 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు జరిగాయని తెలిపారు. యూపీఐ ఛార్జీలపై ప్రజలను అయోమయానికి గురిచేసే ప్రచారం సరికాదన్నారు. పీ2పీ లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతున్నాయని, రూ.2,000 వరకు మర్చంట్ చెల్లింపులతో పాటు జీరో-ఎండీఆర్ పరిధిలోని చిన్న వ్యాపారుల లావాదేవీలపైనా ఎలాంటి భారం లేదన్నారు. యూపీఐ భద్రతకు ప్రభుత్వం, ఆర్‌బీఐ, ఎన్‌పీసీఐ కలిసి పలు చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. యూపీఐపై విమర్శలు చేసే ముందు అధికారిక గణాంకాలను పరిశీలించాలని విపక్షాలకు సూచించారు. యూపీఐకి సంబంధించిన సమాచారానికి ఆర్‌బీఐ, ఎన్‌పీసీఐ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక వనరులనే ఆధారంగా తీసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రంగారెడ్డి, దశరథ రాయల్, ముద్ది శివకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్‌టాప్‌పై వినియోగదారులకు అవగాహన

ప్రజాభూమి, పులివెందుల

పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, సేవా సేతు క్యాంపులో భాగంగా పులివెందులలో విద్యుత్ వినియోగదారులకు సోలార్ రూఫ్‌టాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఆదా చేయడంతో పాటు కరెంట్ బిల్లును గణనీయంగా తగ్గించుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 1 కిలోవాట్ కు రూ.30 వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేల వరకు రాయితీ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈలు గురుమోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, స్టేట్ బ్యాంక్ టౌన్ బ్రాంచ్ మేనేజర్ విజయ్ కుమార్, ఏఈ రమేష్ రెడ్డి, విద్యుత్ శాఖ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



# రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
రాజకీయ ఖైదీల విడుదల కోరుతూ ఈ నెల 19న విజయవాడలో ధర్నా చౌక్ లో జరిగే ధర్నాను జయప్రదం చేయండి – సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇూ. పోలయ్య పిలుపు. రాజకీయ ఖైదీల విడుదలను కోరుతూ 19న విజయవాడ ధర్నా చౌక్ లో జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డిపి పోలయ్య గూడూరులో శుక్రవారం నేడోక ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, న్యాయవాదులు, పర్యావరణ వేత్తలు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, విప్లవకారులు సుమారు 15 వేల మంది వివిధ జైళ్లలో మగ్గుతున్నారని, వారికి కనీసం బెయిల్ కూడా లభించని పరిస్థితి నెలకొందన్నారు. యూ ఏ పి ఏవంటి నిర్బంధ చట్టాల కారణంగా న్యాయస్థానాలు సైతం వారికి బెయిల్ మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ ధర్నా చౌక్ లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో మాజీ పార్లమెంటు సభ్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, వామపక్ష పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

# ప్రాథమిక పాఠశాలలో వార్షిక తనిఖీలు నిర్వహించిన ఎంఈఓలు

### బోధన విధానాలు, విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలు, రికార్డుల పరిశీలన



ప్రజా భూమి ప్రతినిధి -- బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని కల్లివెట్టు మండల ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులు వార్షిక తనిఖీలు నిర్వహించారుఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, విద్యార్థుల అభ్యాస స్థాయిలు, పాఠశాల నిర్వహణ, ప్రభుత్వ మార్గదర్శకాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో భాగంగా ఉపాధ్యాయుడు నిర్వహించిన మోడల్ పాఠాన్ని ఎంఈఓలు రవీంద్రనాథ్ ముని సుబ్రహ్మణ్యం ప్రత్యక్షంగా వీక్షించి, బోధన పద్ధతులు, విద్యార్థుల భాగస్వామ్యం, అభ్యాస ఫలితాలను పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పఠన, రచన, అవగాహన నైపుణ్యాలను పరీక్షించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న హాజరు రిజిస్టర్లు, ప్రవేశ నమోదు పుస్తకాలు, విద్యార్థుల ప్రగతి రికార్డులు, మధ్యాహ్న భోజన పథకం రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు తదితర అన్ని రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాల రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి సక్రమంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ విద్యా కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలనివిద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా గూడూరులో వందే భారత్ రైలుకు స్టాపింగ్ కోసం వినతి

### -రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్ కి వినతిపత్రం ఇచ్చిన మయూరి శ్యామ్ యాదవ్..



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి, గూడూరులో వందే భారత్ రైలుకు స్టాపింగ్ కల్పించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించినట్లు శ్రీకృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ మరియు సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడ రైల్వే డివిజన్ మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ తెలిపారు. సికింద్రాబాద్ నుండి గూడూరు మీదుగా తిరుపతికి వెళ్లే వందే భారత్ రైలుకు గూడూరు జంక్షన్ లో స్టాపింగ్ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. గూడూరు రైల్వే జంక్షన్ ప్రాధాన్యతను వివరిస్తూ, గూడూరుకు అతి సమీపంలో శ్రీహరికోట (షార్), శ్రీ సిటీ సెజ్, మేనకూరు సేజ్ నూతనంగా ఏర్పాటు కానున్న క్రిస్ సిటీ, దుగరాజపట్నం ఓడరేవు, ఉన్నాయని, అంతేకాకుండా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు గూడూరు రైల్వే స్టేషన్ చేరుకొని రోడ్డు మార్గం ద్వారా తిరుపతికి వెళుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్, వందే భారత్ రైలు గూడూరులో ఆగేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# వాటర్ ట్యాంక్ చుట్టూ గడ్డివాములు, డ్రైనేజ్ నిర్మాణ పనులు

### అంటువ్యాధుల భయంతో ఎంపీడీవో కు గ్రామస్థులు ఫిర్యాదు



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు
తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి పంచాయతీ పరిధిలోని కొత్త కన్నలి గ్రామంలో తాగునీటి ట్యాంక్ వద్ద నెలకొన్న అపరిశుభ్రతపై గ్రామస్థు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన వాటర్ ట్యాంక్ సమీపంలో నివాసం ఉంటున్న జయరామరెడ్డి అనే అతను ట్యాంక్ చుట్టూ గడ్డివాములు వేసి అడ్డంగా ఉంచడంతో పాటు, అక్కడే పశువులు, ఆవులను కట్టేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని వాపోయారు.వాటర్ ట్యాంక్ వద్ద పరిశుభ్రత లోపించడం వల్ల అంటువ్యాధులు ప్రబలి గ్రామస్థుల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పాటు అంగన్వాడి కేంద్రం వద్ద కూడా పశువులను కట్టేసి, అక్కడే పేడ దెబ్బలు కూడా వేయడంతో అంగన్వాడీలో ఉన్న చిన్నారులు దుర్వాసన తట్టుకోలేకపోతున్నారు. ఈ సమస్యపై శుక్రవారం గ్రామస్థులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. సురేంద్రనాథ్ కు వినతిపత్రం సమర్పించి, వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.

# వి బి జి రామ్ కింద ఫార్మ్ పాండ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### రైతులకు ఉపయోగకరంగా ఉపాధి హామీ పనులు చేపట్టాలని సూచన -జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం
తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం కమ్మపల్లి గ్రామపంచాయతీలో వి బి జి రామ్ పథకం కింద జరుగుతున్న ఫార్మ్ పాండ్ పనులను డ్వామా పిడి మద్దిలేటి తో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పరిశీలించారు. కమ్మవల్లి గ్రామానికి చెందిన రైతు ఎ .మునిరత్నం నాయుడు (జాబ్ కార్డు నం. 10110)లిలికు చెందిన పొలంలో చేపడుతున్న ఫార్మ్ పాండ్ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న మామిడి తోటకు ప్రస్తుతం నీటి సరఫరా సక్రమంగా అందడం లేదని రైతు కలెక్టర్‌కు వివరించారు. ఫార్మ్ పాండ్ నిర్మాణం పూర్తయిన అనంతరం వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాల మట్టం పెరిగే అవకాశం ఉంటుందని, తద్వారా తన మామిడి తోటకు అవసరమైన నీటిని అందించుకునేందుకు వీలవుతుందని రైతు తెలిపారు. ఈ పనితో తన వ్యవసాయానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ప్రభుత్వం చేపడుతున్న ఈ పనిపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఫార్మ్ పాండ్ పనికి రూ.62,820 అంచనా వ్యయం కాగా, ఇప్పటివరకు రూ.21,030 మేరకు ఖర్చు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పనుల్లో పాల్గొంటున్న ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు చేపట్టిన పనులు, రోజువారీగా లభిస్తున్న సగటు వేతనం, వేతనాలు సకాలంలో అందుతున్నాయా అనే వివరాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలు ప్రస్తుతం కల్పిస్తున్న 125 రోజుల పనిదినాలకు అదనంగా మరో 25 రోజులు పని కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, అదనపు పనిదినాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారికి తెలిపారు. రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరేలా, వ్యవసాయ ఉత్పాదకతను పెంచే విధంగా ఫార్మ్ పాండ్లు, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడంతో పాటు స్థిరమైన ఆస్తులు, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రామ సచివాలయాల వ్యవస్థ ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉపాధి హామీ పథకం సహాయ ప్రాజెక్టు అధికారి, పనుల పర్యవేక్షకులు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# రీ-సర్వేలో భాగంగా భూ రికార్డుల పరిశీలన

### రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు చేపట్టాలి -జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం
జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ డా. ఎస్. వెంకటేశ్వర్ శుక్రవారం రామచంద్రపురం మండలంలోని కమ్మపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి భూ రికార్డులు, సర్వే నంబర్లు, భూ అనుభవ స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో రీ-సర్వే అనంతరం ఏర్పడిన కొన్ని భూ సంబంధిత అభ్యంతరాలు, సర్వే నంబర్లలో ఉన్న వ్యత్యాసాలు, భూముల అనుభవం, పట్టాదారు పాస్ పుస్తకాలు, అడంగల్ తదితర రికార్డులను కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా కుటుంబ వారసత్వ భూములకు సంబంధించి భూ విస్తీర్ణం, వివిధ సర్వే నంబర్లలో నమోదైన వివరాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను రికార్డులతో సరిపోల్చి చూశారు. భూ వివాదానికి సంబంధించి గ్రామస్తులు, సంబంధిత భూ యజమానులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి అభ్యంతరాలను తెలుసుకున్నారు. సంబంధిత కుటుంబాలకు చెందిన పాత రెవెన్యూ రికార్డులు, కోర్టు సంబంధిత పత్రాలు, గతంలో నమోదైన భూ వివరాలు, ప్రస్తుత రీ-సర్వే రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. రీ-సర్వే సమయంలో వివాదాస్పదంగా ఉన్న కొన్ని సర్వే నంబర్లను ఉమ్మడిగా నమోదు చేసిన అంశాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. భూమి వాస్తవ అనుభవం, పాత రికార్డులు, ప్రస్తుత రికార్డులు, భూ విస్తీర్ణం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు.రికార్డుల్లో 'అన్నోన్ వంటి స్పష్టత లేని నమోదులు ఉన్న సందర్భాల్లో వాటికి సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి, వాటి వెనుక ఉన్న కారణాలను నిర్ధారించాలన్నారు. పాత రికార్డులను పరిశీలించడంతో పాటు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను కూడా నిర్ధారించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారంలో రికార్డులే ప్రధాన ఆధారమని, పాత రికార్డులు, ప్రస్తుత రీ-సర్వే వివరాలు, భూ అనుభవ పరిస్థితి తదితర అంశాలను సమన్వయంతో పరిశీలించిన అనంతరం మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. రీ-సర్వే ప్రక్రియ ఉద్దేశం భూ రికార్డులను మరింత స్పష్టంగా, పారదర్శకంగా రూపొందించడం అని పేర్కొన్న కలెక్టర్, ప్రజలకు ఎటువంటి సందేహాలు లేదా ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. సి జె ఎస్ భూములకు దరఖా స్తు పట్టాలను త్వరతగతిన మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం తహసీల్దార్ మధుసూదన్, ఎమ్ పి డి ఓ పులి రాం సింగ్, మండల స్వర్ణ గ్రామ అధికారి తేజోవతి, వీఆర్వోలు, సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన వేడి భోజనం - పిల్లల ఆరోగ్యానికి రక్షణ



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
9వ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా గూడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అశోక నగర్ సెక్టార్‌లో తూర్పు వీధి అంగన్వాడీ కేంద్రంలో థీమ్--2లో భాగంగా "అంగన్వాడీ కేంద్రంలో తాజా వేడి భోజనం-- ఆహార నాణ్యత, పరిశుభ్రత" అంశంపై అవగాహన కార్యక్రమం మరియు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఎన్. కె మహబూబీ తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే భోజనం విషయంలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాజాదనం ఎంతో ముఖ్యమని వివరించారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేయడం, వడ్డించే ముందు మరియు తరువాత పరిశుభ్రత పాటించడం, పిల్లలకు సురక్షితమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. సూపర్వైజర్ సుజనా తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ప్రతిరోజూ అందించే రోజువారీ మెనూ గురించి వివరించారు. మెనూలోని వివిధ ఆహార పదార్థాల ద్వారా పిల్లలకు లభించే ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు, కార్బోహైడ్రేట్లు వంటి పోషక విలువలను తల్లులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. పిల్లల ఎదుగుదల, శారీరక మరియు మానసిక వికాసానికి సమతుల్యమైన పోషకాహారం అవసరమని, అందువల్ల అంగన్వాడీ కేంద్రంలో అందించే తాజా వేడి భోజనాన్ని పిల్లలకు క్రమం తప్పకుండా అందించాలని సూచించారు.అదేవిధంగా పిల్లలకు జంక్ ఫుడ్, అధిక ఉప్పు, చక్కెర, కొవ్వు కలిగిన చిరుతిళ్లు, ప్యాకెట్ ఫుడ్స్, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు అలవాటు చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. వీటి స్థానంలో ఇంట్లో సులభంగా లభించే పప్పులు, శనగలు, పెసలు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు వంటి స్థానికంగా లభించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని పిల్లలకు అందించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా తాజా వేడి భోజనం, ఆహార నాణ్యత మరియు పరిశుభ్రతకు సంబంధించిన ప్రదర్శన నిర్వహించి, పిల్లలకు సురక్షితమైన మరియు పోషక విలువలతో కూడిన ఆహారం అందించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎస్. డి షాజిదా, ఏఎన్ఎం, అంగన్వాడీ సహాయకురాలు, ఆశా కార్యకర్త మరియు తల్లులు పాల్గొన్నారు.

## రేణిగుంట రైల్వే స్టేషన్‌లో హైటెన్షన్

# అధికారుల అప్రమత్తతతో తప్పిన ప్రమాదం





ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంట రైల్వే స్టేషన్‌లో శుక్రవారం ఉదయం ఓ గుర్తుతెలియని వ్యక్తి హైటెన్షన్ విద్యుత్ వైర్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించడంతో తీవ్ర ఉత్కంఠ చోటు చేసుకుంది.రైలు పైకెక్కి ప్రమాదకరంగా హైటెన్షన్ వైర్ వద్దకు వెళ్లిన వ్యక్తిని గమనించిన రైల్వే అధికారులు వెంటనే అప్రమత్తమై విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.దీంతో రైళ్ల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. ఎట్టకేలకు ఫైర్ సిబ్బంది,ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ పోలీసులు సమన్వయంతో వ్యవహరించి అతడిని సురక్షితంగా కిందకు దించి అదుపులోకి తీసుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. తెల్లవారుజామున తిరువనంతపురం నుంచి న్యూఢిల్లీ వైపు వెళ్తున్న కేరళ ఎక్స్‌ప్రెస్ రైలులో రేణిగుంటలో దిగిన ఆ వ్యక్తి ప్లాట్‌ఫాంపై కొద్దిసేపు హల్‌చల్ చేసినట్లు సమాచారం.పెద్దగా అరుస్తూ, అటూ ఇటూ తిరుగుతూ ప్రయాణికుల్లో అలజడి సృష్టించాడు.అనంతరం రైల్వే ఫుట్ పాత్ బ్రిడ్జి వైపు వెళ్లి అక్కడి నుంచి రైలు పైకి ఎక్కాడు.రైలు పైకప్పుపైకి చేరుకున్న వ్యక్తి అక్కడ ఉన్న హైటెన్షన్ విద్యుత్ వైర్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఒక్కసారిగా ప్రమాదకరంగా మారింది.హైటెన్షన్ వైర్లకు సమీపంలోకి వెళ్లినా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉండటంతో రైల్వే అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.అదే సమయంలో రైల్వే సిబ్బంది,ఆర్‌పీఎఫ్,జీఆర్‌పీ పోలీసులు, ఫైర్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. గంటపాటు ఉత్కంఠ వ్యక్తిని కిందకు దించేందుకు అధికారులు ప్రయత్నించడంతో స్టేషన్‌లో కొంతసేపు ఉత్కంఠ నెలకొంది. ప్రయాణికులు, రైల్వే సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు అత్యంత జాగ్రత్తగా చర్యలు చేపట్టారు.హైటెన్షన్ విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా అధికారులు పరిస్థితిని పర్యవేక్షించారు.ఎట్టకేలకు ఫైర్ సిబ్బంది, ఆర్‌పీఎఫ్,జీఆర్‌పీ పోలీసులు సమన్వయంతో వ్యక్తిని కిందకు దించి అదుపులోకి తీసుకున్నారు.దీంతో ప్రయాణికులు,రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.అనంతరం నిలిపివేసిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే చర్యలు చేపట్టారు.అదుపులోకి తీసుకున్న సమయంలో ఆ వ్యక్తి అధికారులతో మాట్లాడుతూ పలు రకాలుగా చట్టపరమైన విషయాలను ప్రస్తావించినట్లు తెలిసింది.తనను అరెస్టు చేస్తే 48 గంటల్లో కోర్టులో హాజరుపరచాలని,జడ్జి ముందే తాను మాట్లాడతానని చెప్పినట్లు సమాచారం. అంతేకాకుండా తన వద్దకు 'త్రీ స్టార్' అధికారి రావాలని కోరుతూ మాట్లాడినట్లు సమాచారం.అతడి మాటతీరు, ప్రవర్తనను బట్టి మతిస్థిమితం సరిగా లేకపోవడం వల్ల అలా ప్రవర్తించాడా, లేక మద్యం మత్తులో ఉన్నాడా అన్నది అధికారులకు వెంటనే స్పష్టంగా తెలియలేదు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని పూర్తి వివరాలు తెలుసుకునే పనిలో పడ్డారు. అధికారుల అప్రమత్తతతో తప్పిన ప్రమాదం హైటెన్షన్ వైర్ వద్దకు వ్యక్తి చేరుకున్న సమయంలో అధికారులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయడం,వెంటనే రక్షణ సిబ్బందిని రంగంలోకి దించడం వల్ల పెను ప్రమాదం తప్పింది.ఒకవేళ విద్యుత్ సరఫరా కొనసాగి ఉంటే పరిస్థితి తీవ్రంగా మారే అవకాశం ఉండేదని ప్రయాణికులు,సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటనతో కొద్దిసేపు రేణిగుంట రైల్వే స్టేషన్‌లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నప్పటికీ, రైల్వే అధికారులు, ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ, ఫైర్ సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

# పింఛన్ల నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందేలా ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించాలి-: జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

ప్రజభూమి ప్రతినిధి,రామచంద్రా పురం

రామచంద్రాపురం మండలం నెన్నూరు గ్రామ సచివాలయంలో జరుగుతున్న పింఛన్ల నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ శుక్రవారం ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల పింఛన్, వృద్ధాప్య పింఛన్, వితంతు పింఛన్, ఒంటరి మహిళా పింఛన్ తదితర సామాజిక భద్రతా పింఛన్లకు సంబంధించి నమోదు చేస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ నిబంధనల మేరకు పింఛన్ అందేలా నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వృద్ధాప్య పింఛన్లకు సంబంధించి లబ్ధిదారుల ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని సంబంధిత రికార్డులతో సరిచూసి నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. పుట్టిన తేదీ వివరాల్లో ఏమైనా వ్యత్యాసాలు ఉంటే వాటిని నిబంధనల మేరకు పరిశీలించి సరిచేయాల్సిన చర్యలు చేపట్టాలని సూచించారు. వితంతు పింఛన్, ఒంటరి మహిళా పింఛన్‌కు సంబంధించి లబ్ధిదారుల అర్హతను నిర్ధారించేందుకు అవసరమైన ఆధారాలను తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. భర్త మరణించినట్లు ధ్రువీకరించే పత్రం, సంబంధిత కుటుంబ వివరాలు తదితర ఆధారాలను పరిశీలించిన అనంతరం మాత్రమే పింఛన్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులతో చర్చించారు. అదేవిధంగా వికలాంగుల పింఛన్‌కు సంబంధించి అర్హతను నిర్ధారించే ధ్రువపత్రాలు, లబ్ధిదారుల వివరాలను పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. పింఛన్ల నమోదు ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, అర్హత కలిగిన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లబ్ధిదారుల నుంచి స్వీకరించే దరఖాస్తులు, ఆధార పత్రాలు, నమోదు చేసిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు రికార్డులను నవీకరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం తహసీల్దార్ మధుసూదన్, ఎంపిడిఓ పులి రాంసింగ్, మండల స్వర్ణ గ్రామ అధికారి తేజోవతి, వీఆర్వో, సర్వేయర్, పంచాయతీ కార్యదరర్శులు, సంబంధిత అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలి- సి.ఐ.టి.యు డిమాండ్






ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

మున్సిపల్ రంగంలో 14 రకాల పౌర సేవలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటీకరిస్తున్న దాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం రోజు ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో గూడూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన ధర్నా చేపట్టడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ దీనిపై మే,జూన్ నెలల్లో ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని ప్రభుత్వానికి నిరసనలు ద్వారా తెలియజేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరితో ముందుకు వెళుతూ ఉందని, ప్రస్తుతం స్ట్రీట్ లైటింగ్ కు సంబంధించి టెండర్లు ప్రక్రియ కొనసాగించేందుకు అన్ని మున్సిపాలిటీలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఇందులో భాగంగా గుంటూరు స్ట్రీట్ లైటింగ్ టెండర్లు పిలిస్తే ఈ. సి.ఎల్ అనే కంపెనీ టెండర్లు వేసిందని మిగతా చోట్ల కూడా ఈ ప్రక్రియ కొనసాగించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని, ఈ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేయాలని, మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని హైకోర్టు ఆదేశాల మేరకు మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, స్ట్రీట్ లైటింగ్ విభాగంలో టెండర్ల ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గూడూరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు కాకి యూనిఫారం ఇచ్చి రెండు సంవత్సరాలు అయిందని, అలాగే కొబ్బరి నూనె,సబ్బులు,చెప్పులు కూడా సరిగా సంవత్సరానికి ఒకసారి కూడా ఇవ్వడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి వారికి అవసరమైన సామగ్రిని వెంటనే అందచేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం గూడూరు మున్సిపల్ కమిషనర్ వై. మల్లికార్జున్ రావు కి వినత పత్రం సమర్పించడం జరిగింది. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ యూనిఫారం, సబ్బులు, నూనె,చెప్పులు తదితర వస్తువులు సకాలంలో అందజేస్తామని హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రాష్ట్ర నాయకులు ధారా కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి.మనేమ్మ, భూలోకం మురళి, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు అధ్యక్ష,కార్యదర్శులు పామంజి మణి,బి.వి.రమణయ్య, కమిటీ సభ్యులు గండికోట మధు, గూడూరు మణి,అల్లం శాంతి వర్ధన్, పెంచలమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్షంపై విహరించిన శ్రీ కల్యాణ వెంకన్న..!

## -రాజమన్నార్ అలంకరణలో స్వామి వారి దర్శనం -రాత్రి సర్వభూపాల వాహనంపై సర్వభూపాలునిగా విహారం

## -నేడు మోహినీ అవతారం.. రాత్రికి గరుడసేవ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. నాలుగో రోజైన శుక్రవారం ఉదయం కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో స్వామి వారు భక్తులను కటాక్షించారు. రాజమన్నార్ గా దర్శనమిచ్చిన కల్యాణ వెంకన్నను చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గోవింద నామస్మరణతో తుమ్మలగుంట పుర వీధులు మారుమోగాయి. కల్పవృక్షం కోరికలు తీర్చే దివ్య వృక్షంగా ప్రసిద్ధి చెందిందని వేద పండితులు తెలిపారు. అంతటి విశిష్ట వాహనంపై స్వామివారి దర్శనం సకల శుభాలను తెచ్చిపెడుతుందని భక్తుల నమ్మకం.

సర్వభూపాల వాహనంపై..

శుక్రవారం రాత్రి ఉభయదేవేరులతో కలిసి శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి సర్వభూపాలునిగా వాహనంపై పురవీధుల్లో విహరించారు. అంతకు ముందు ఊంజల్ సేవను నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీసమేతంగా వాహన సేవలో పాల్గొన్నారు. ఉదయం జరిగిన కల్పవృక్ష వాహన సేవకు అవిలాల, గాంధీపురం, సాయినగర్, లింగేశ్వర నగర్, పేరూరు, వెంకటపతినగర్ గ్రామాల నుంచి భక్తులు సారె తీసుకువచ్చి సమర్పించారు. అలాగే సర్వభూపాల వాహనంకు చిన్నగొట్టిగల్లు మండలం నుంచి చిన్నగొట్టిగల్లు, జంగావాండ్లపల్లి, రంగన్నగారి గడ్డ, కోటబైలు, భాకరాపేట, దేవరకొండ, దీన్ దార్లపల్లి, నెల్లుట్ల వారిపల్లి, చిట్టేచర్ల, చట్టేవారిపాళెం, తిప్పిరెడ్డిగారిపల్లి, దిగవూరు, ఎగవూరు పంచాయతీలకు చెందిన భక్తులు సారె సమర్పణ చేశారు.



నేడు తుమ్మలగుంటలో గరుడోత్సవం బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన శనివారం ఉదయం మోహినీ అవతారంలో స్వామివారు దర్శనమివ్వనున్నారు. అదే రోజు రాత్రి గరుడ వాహనంపై కల్యాణ వెంకన్న మలయప్ప స్వామిగా విహరించనున్నారు. రాత్రి 7గంటల నుంచి 12గంటల వరకు జరిగే గరుడోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉండటంతో తుమ్మలగుంటలో గరుడసేవ సందడి నెలకొంది.

# ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

## రక్తదానం చేసిన 82 మంది యువత

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా సంకల్పం' కార్యక్రమంలో భాగంగా గూడూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు కే. దయాకర్ ఆధ్వర్యంలో ఆదిశంకర డీమ్డ్ యూనివర్సిటీలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 82 మంది బిజెపి నాయకులు సేవలు ఆదిశంకర డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి కూటమి భాగస్వామ్య పార్టీలకు చెందిన గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశం సునీల్ కుమార్, నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులుముఖ్య అతిథులగా హాజరై రక్తదాన శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్, పట్టణ బిజెపి అధ్యక్షుడు దయాకర్ లు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ అందిస్తున్న సంక్షేమ పాలన, అభివృద్ధి, ప్రపంచానికే ఆదర్శంగా ఉందన్నారు. నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన 25 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం సందర్భంగా సేవా సంకల్ప కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా గూడూరు పట్టణంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం ప్రాణదానంతో సమానమని, యువత స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి బిల్లుచెంచు రామయ్య,తిరుపతి పార్లమెంటు జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ రహీం, చంద్రమౌళి,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు గూడూరు పట్టణ శివాలయం దేవస్థానం చైర్మన్ బాలకృష్ణ నాయుడు పట్టణ ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ గౌడ్, ఎం రవీంద్ర,కోశాధికారి నిరంజన్, ఉపాధ్యక్షులు గుంజి శ్రీనివాసులు ఐ సురేష్ బాబు గుమ్మడి శ్రీనివాసులు, ఇంద్ర వర్ధన్, మహిళా మోర్చా అధ్యక్షులు బాలామణి, యువ మోర్చా అధ్యక్షులు, శివకుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మధు,నాయకులు రమేష్ బాబు,లక్ష్మి, గుంజి,భవాని, జిమ్ పవన్ తదితరులు పాల్గొన్నారు




# స్వచ్ఛతే సేవ.. ఆరోగ్యానికి రక్ష!

## ఎంపీపీ పాఠశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వాకాడు మండలంలోని ఎంపీపీ పాఠశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ సాయి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ దేవదానం, ఏఓ శ్రీనివాసులు, సిబ్బంది పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పరిశుభ్రమైన వాతావరణం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటుస్వచ్ఛతను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి, వారి అభ్యసన స్థాయిని పరీక్షించారు. విద్యార్థుల చదువు, అవగాహన, ప్రతిభను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ నసీం అలీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కస్తూరయ్య మృతికి సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి నివాళులు

## కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు దళితవాడకు చెందిన మామిడిపూడి కస్తూరయ్య మృతి చెందడంతో టీడీపీ సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కస్తూరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటానని సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాటంరెడ్డి రామలింగారెడ్డి, కిషోర్ రెడ్డి,టిడిపి నాయకులు ఉన్నారు



# ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు తగదు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

అధికార పార్టీ ఎమ్మెల్యే అయిన కోట ఎస్సీ గురుకుల పాఠశాల పై అసెంబ్లీలో మాట్లాడిన వ్యక్తి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అని వాస్తవాలు తెలుసుకోకుండా ప్రతిపక్ష వైసిపి పార్టీ ఇన్చార్జ్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని సూపర్ సిక్స్ లో చెప్పిన పథకాలు అమలు చేసింది కూటమి ప్రభుత్వమని గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేముల సునీల్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేముల సునీల్ మాట్లాడుతూ గురువారం జరిగిన వైసిపి సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి గురవయ్య ఎమ్మెల్యే సునీల్ కుమార్ పై అసత్య ప్రచారాలు చేశారని గుర్తు చేశారు ఎస్సీ గురుకుల పాఠశాల తరలింపు పై ఎమ్మెల్యే సునీల్ కుమార్ అసెంబ్లీలో మాట్లాడారని సంబంధిత మంత్రికి సమస్యను తెలియజేశారని త్వరలోనే ఆ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు అలాగే అభివృద్ధి పనులు ఏమీ జరగడం లేదని మాట్లాడారని సూపర్ సిక్స్ లో చెప్పిన విధంగా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ నగదు జమ చేయడం జరిగిందని ఉచిత బస్సు ప్రయాణం ఉచిత గ్యాస్ పెన్షన్ల పెంపు అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని కోరారు ఈ సమావేశంలో వెంకటేష్ , చరణ్, ప్రణీత్ యాదవ్ ,సాయి సునీల్ పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందింది -ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం ఎంతో అభివృద్ధి సాధించిందని ప్రపంచ దేశాల్లోనే భారతదేశాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచేందుకు నరేంద్ర మోడీ నిరంతరం కష్టపడుతున్నారని ఆయన సహకారంతో రాష్ట్రం కూడా ఎంతో అభివృద్ధి చెందుతుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర యూనివర్సిటీలో నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొనే రక్తదానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరై విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారతదేశం ఎంతో అభివృద్ధి సాధించిందని ప్రపంచ దేశాలన్నీ ఈరోజు భారతదేశం వైపు చూస్తున్నాయని అన్నారు మోడీ సహకారంతో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన పుట్టినరోజు వేడుకలు నెలరోజులపాటు పలు సేవా కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరపడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు దయాకర్ ,పనబాక కోటేశ్వరరావు, పురుషోత్తం రెడ్డి,బాలకృష్ణ నాయుడు,బిల్లు చెంచురామయ్య ,రహీం ,వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు

# కన్నీటి వేళ.. కుటుంబాలకు అండగా నిలిచిన రామ్‌కుమార్ రెడ్డి

## మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్పు..

## కస్తూరయ్య కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

ఆప్తులను కోల్పోయి విషాదంలో ఉన్న కుటుంబాలను పరామర్శించి, వారి బాధను పంచుకున్నారు వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి. వాకాడు దళితవాడలో మామిడిపూడి కస్తూరయ్య మృతిచెందిన విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కస్తూరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో తాను కూడా భాగస్వామినని చెబుతూ ఓదార్చారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టకాలంలో కుటుంబానికి తనవంతు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే ఇటీవల మృతి చెందిన పుచ్చలపల్లి రామయ్య, వంజివాక వెంకటసుబ్బయ్య కుటుంబాల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రామ్‌కుమార్ రెడ్డి వెంట వైసీపీ సీఈసీ సభ్యుడు కొడవలూరు దామోదర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వాకాటి జనార్ధన్ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు ఏనుగు సుధాకర్ నాయుడు, వైసీపీ నాయకులు నేదురుమల్లి హిమకుమార్ రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, వాకాటి రవి తదితరులు ఉన్నారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తాచాటిరాష్ట్రస్థాయికిఎంపికైన మంగళ్ విద్యాలయ విద్యార్థులు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

18.09.2026, తిరుపతి /పూతలపట్టు: తిరుపతిలోని కేవీఎస్ ( కె వి ఎస్) మైదానంలో గురువారం మరియు శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మంగళ్ విద్యాలయం (సీబీఎస్ఈ), పేటమిట్ట విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన 12 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, "విద్యతో పాటు క్రీడల్లోనూ మా విద్యార్థులు ప్రతిభ కనబరచడం ఎంతో ఆనందంగా ఉంది. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన 12 మంది విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. రాబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మరింత ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని కోరారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 19 సెప్టెంబరు 2026


# తిరుపతిలో అమరా హాస్పిటల్ 'అమరా సిటీ సెంటర్'ఘనంగా ప్రారంభించారు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. తిరుపతిలోని అన్నారావు సర్కిల్ సమీపంలో, హారేకృష్ణ రోడ్‌లో ఏర్పాటు చేసిన అమరా హాస్పిటల్ -- అమరా సిటీ సెంటర్ ను శుక్రవారం గ్రాండ్ లాంచ్ చేశారు. ప్రత్యేకంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా రవాణా అధికారి ( డి టి ఓ) శ్రీ మురళి మోహన్ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ మురళి మోహన్‌తో పాటు వాకర్స్ అసోసియేషన్, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, టి టి డి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మరియు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు. వారి భాగస్వామ్యం కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చిందన్నారు. తిరుపతి ప్రజలకు అందుబాటులో ఉండే నాణ్యమైన వైద్య సేవల పట్ల సమాజంలో ఉన్న అమర హాస్పిటల్ ఆదరణకు ఇది ప్రతిబింబంగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా అమరా హాస్పిటల్ సి బి ఓ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ, తిరుపతి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలను అందించడమే అమరా హాస్పిటల్ లక్ష్యమని తెలిపారు. టి టి డి ఉద్యోగులు, రిటైర్డ్ టి టి డి ఉద్యోగులు మరియు సాధారణ ప్రజలకు ఉచిత ఓ పి కన్సల్టేషన్ సౌకర్యం కలగని అన్నారు. అమరా సిటీ సెంటర్ గ్రాండ్ లాంచ్ సందర్భంగా, అమరా హాస్పిటల్ ఉచిత అవుట్ పేషెంట్ (ఓ పి) కన్సల్టేషన్ సేవలనుఅందిస్తున్నట్లు ప్రకటించారు. సాధారణ ప్రజలకు ఉచిత ఓ పి కన్సల్టేషన్. సాధారణ ప్రజలకు ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఉచిత ఓ పికన్సల్టేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రత్యేక సేవ అక్టోబర్ 31, 2026 వరకు కొనసాగుతుంది అని తెలిపారు.అమరా సిటీ సెంటర్‌లో అందుబాటులో ఉన్న వైద్య విభాగాలు సేవలు.

అమరా సిటీ సెంటర్, తిరుపతిలో కింది వైద్య విభాగాలు మరియు సేవలు అందుబాటులో ఉంటాయి:

(వైద్య విభాగాలు)
జనరల్ మెడిసిన్,
అబ్స్టెట్రిక్స్ ఒ గైనకాలజీ ( ఓ బి జి)
పీడియాట్రిక్స్
కార్డియాలజీ
ఆర్థోపెడిక్స్
ఈ ఎన్ టి
అదనపు వైద్య సేవలు
24/7 ల్యాబ్ శాంపిల్ కలెక్షన్
24/7 ఫార్మసీ
ఉచిత మందుల హోమ్ డెలివరీ
ఉచిత హోమ్ బ్లడ్ శాంపిల్ కలెక్షన్
అదనంగా, బ్లడ్ షుగర్), బ్లడ్ ప్రెజర్, ఎకో సేవలు కూడా డాక్టర్ సూచన మేరకు అందుబాటులో ఉంటాయి.

ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన వైద్య సేవలు

అమరా సిటీ సెంటర్ ప్రారంభంతో తిరుపతి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత సులభంగా మరియు సౌకర్యవంతంగా అందించేందుకు అమరా హాస్పిటల్‌లి మరో ముందడుగు వేసింది. వైద్య సేవలతో పాటు 24/7 ల్యాబ్ శాంపిల్ కలెక్షన్, 24/7 ఫార్మసీ, ఉచిత మందుల హోమ్ డెలివరీ మరియు ఉచిత హోమ్ బ్లడ్ శాంపిల్ కలెక్షన్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. తిరుపతి మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ప్రత్యేక లిఉచిత ఓ పి కన్సల్టేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమరా హాస్పిటల్ యాజమాన్యం అన్నారు. కొత్తగా ప్రారంభమైన అమరా సిటీ సెంటర్‌కు ప్రజలందరినీ అమరా హాస్పిటల్ సాదరంగా ఆహ్వానిస్తోంది. తెలిపారు.

# గీత-ప్రేమ్‌చంద్ వివాహ వేడుకలో జనసేన నాయకులు దండి నరేంద్ర



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలం, వేలవేడు గ్రామానికి చెందిన జనసేన నాయకులు శ్రీ లక్ష్మణ్ కుమార్ చెరువు గారి ప్రత్యేక ఆహ్వానం మేరకు, శ్రీకాళహస్తి లోని శివ పార్వతి కళ్యాణ మండపంలో జరిగిన గీత , ప్రేమ్‌చంద్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. శ్రీ కాళహస్తి మండలం వేలవేడు గ్రామానికి చెందిన వధువు గీత పూర్తి చేసి తిరుపతిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్నారు. బి.ఎన్. కండ్రిగ మండలం గాజుల పెళ్లూరు కు చెందిన వరుడు ప్రేమ్‌చంద్ ఎంబీఏ చేసి శ్రీ సిటీలోని ప్రైవేట్ సంస్థలో హెచ్ ఆర్ గా పనిచేస్తున్నారు. నూతన దంపతులకు ఆయురారోగ్యాలు, ఆనందం, సుఖసంతోషాలతో కూడిన చిరస్మరణీయ దాంపత్య జీవితం కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించాను. జనసైనిక కుటుంబాల్లో జరిగే ప్రతి శుభకార్యంలో భాగస్వామిగా ఉండటం, అవసరమైనప్పుడు నైతికంగా అండగా నిలవడం నా బాధ్యతగా భావిస్తున్నాను.

## కొప్పల ధర్మయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బియ్యపు ఆకర్ష్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

మండలంలో , లింగమ నాయుడు పల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వైకాపా నాయకులు కొప్పల మురళి వాళ్ళ తండ్రి కొప్పల ధర్మయ్య ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు .అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో కొప్పులరత్న శేఖర్,కొనిలి వెంకటయ్య,గంధం హరిప్రసాద్, చింతా రాజేంద్ర,బాలాజీ,విక్రమ్,చంద్ర శేఖర్, శ్రీను,పురుషోత్తం,విజయ్, ముక్తనంద, తులసి,రంగయ్య, పుల్లయ్య, గంగరాజు ఉన్నారు.

# జాతీయ స్థాయిలో నిత్య హాసిని సత్తా

## షాట్‌పుట్‌లో సిల్వర్ మెడల్.. డిస్కస్ త్రోలో నాలుగో స్థానం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి: అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పుదుచ్చేరిలో నిర్వహించిన సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ నేషనల్ ఛాంపియన్‌షిప్–2026లో శ్రీకాళహస్తికి చెందిన పతి నిత్య హాసిని అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో సత్తా చాటింది.శ్రీకాళహస్తిలోని నిత్య ఫిట్‌నెస్ సెంటర్ నిర్వాహకులు జ్యోతిరావు, రూపాదేవి దంపతుల కుమార్తె నిత్య హాసిని ఆంధ్రప్రదేశ్ తరఫున ఈ జాతీయ స్థాయి పోటీల్లో షాట్‌పుట్, డిస్కస్ త్రో రెండు విభాగాల్లో పాల్గొంది. రెండు ఈవెంట్లకు ఎంపికైన ఏకైక బాలికగా నిలిచిన నిత్య.. షాట్‌పుట్‌లో 12.12 మీటర్లు విసిరి ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది. డిస్కస్ త్రోలో 33.85 మీటర్ల దూరం విసిరి నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది.షాట్‌పుట్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో నిత్య 11.21 మీటర్లు సాధించగా.. జాతీయ స్థాయిలో తన ప్రదర్శనను 12.12 మీటర్లకు మెరుగుపరుచుకుంది. అంటే ఏకంగా 91 సెంటీమీటర్లు మెరుగుదల సాధించడం విశేషం. అదేవిధంగా డిస్కస్ త్రోలో రాష్ట్ర స్థాయిలో 31.40 మీటర్లు సాధించిన నిత్య.. జాతీయ స్థాయిలో 33.85 మీటర్లు విసిరి తన ప్రదర్శనను మరింత మెరుగుపరుచుకుంది. కొంతకాలంగా రొటేషనల్ టెక్నిక్‌పై ప్రత్యేక శిక్షణ పొందుతున్న నిత్య హాసిని ప్రతి పోటీలోనూ తన ప్రదర్శనను మెరుగుపరుచుకుంటూ జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుతోంది.ఈ సందర్భంగా నిత్య హాసిని మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన కోచ్‌లు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. నిత్య హాసిని జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం పట్ల ఆమె కోచ్‌లు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణవాసులు సైతం నిత్య విజయాన్ని ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# అంగరంగ వైభవంగా బెరివారి మండప గణపతి హోమం

## భారీ స్థాయిలో గణపతి హోమం, పూజలు, అన్నదానాలు



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు అత్యంత వైభవంగా జరుగు "వినాయక చవితి" ఉత్సవాలలో భాగంగా ఈరోజు ఉదయం శ్రీకాళహస్తి పట్టణం నందు స్థానిక బెరివారిమండపం దగ్గర ఉన్న "మట్టి గణపతి" దగ్గర కొండమిట్ట వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన హోమము మరియు అన్నదాన కార్యక్రమంలో ముఖ్యాతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు కమిటీ గౌరవ అధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొనడం జరిగింది. కోలా ఆనంద్ మాట్లాడుతూ గణపతి హోమం బెరివారి మండపం నందు వెలసిన వినాయక స్వామి కి గత 35 సంవత్సరాలుగా ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుంది. గణపతి హోమం వలన గణేశు ని అనుగ్రహం పొందడం జరుగుతుందని మనిషి జీవితంలో, పనిలో అడ్డంగులు తొలగిపోతాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలు కలిగి, మానసిక ఆందోళనలు తగ్గి, పాజిటివ్ ఎనర్జీ కలగాలని బీజేపీ గణపతి పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం సుమారుగా ఐదు వేలు మందికి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోలా ఆనంద్ తో పాటు శ్రీకాళహస్తి దేవస్థానం ఈఓ బికె వెంకటేశులు, చైర్మన్ కొట్టే సాయి బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, శ్రీకాళహస్తి దేవస్థానం సభ్యులు కోలా విశాలి, బీజెపా కూటమి నాయకులు మేళగారం సుబ్రమణ్యం రెడ్డి, కునాటి నాగరాజు, ధర్మయ్య, వజ్రం కిషోర్, ధరణి ఆచారి, ఉమేష్, మునిరాజు, మిన్నల రవి, సుబ్బయ్య, దుర్గ, పుల్లయ్య నాయుడు, అమర్నాథ్, మురళి, వాసు, తాణికొండ భరత్, కీర్తన్, రాజు, రెడ్డి, పుణ్యం ఢిల్లీ కుమార్ రెడ్డి, ఫైక్ కృష్ణా రెడ్డి, చోటు, కుమార్, వినయ్ మరియు పట్టణ పురప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# నారా లోకేష్ సంకల్పానికి గణనాధుని ఆశీస్సులు!

## -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజల చేత మన్ననలు పొందుతూ, నిరంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి కొరకు, యువ శక్తి బలోపేతం కావడానికి తగిన ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తీవ్రంగా శ్రమిస్తున్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సంకల్పానికి గణనాధుని ఆశీస్సులు మెండుగా ఉండాలని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ప్రార్థించారు.

**గణేష్ ఉత్సవాల స్ఫూర్తిని గౌరవిస్తూ**

భారతదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో అత్యంత కీలక పాత్రను పోషించిన గణేష్ ఉత్సవాలు స్వాభిమానాన్ని మరియు చిరస్మరణీయమైన ఘట్టాలుగా పేర్కొంటూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందించడంతో పాటు, ఇతర శాఖల నుండి పొందవలసిన అనుమతులను ఏకగవాక్ష పద్ధతిలో ఇప్పించేలా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయించిన నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఇచ్చిన మాట నెరవేర్చడానికి విఘ్ననాయకుని ఆశీస్సులు కోరుతూ!**

కేవలం మాటలకే పరిమితం కాకుండా, ఇచ్చిన మాట నిలబెట్టుకొనేలా ఐదేళ్ళ వ్యవధిలో ఇరవై లక్షల ఉద్యోగ అవకాశాల కల్పనకు తీవ్రంగా కృషి చేస్తూనే, ప్రభుత్వ శాఖలలో ఉన్న సుమారు వెయ్యి గ్రూప్ ఖాళీలను భర్తీ చేయడానికి జాబ్ క్యాలెండర్ ప్రకటించి, భర్తీ ప్రక్రియను పకడ్బందీగా ఆచరణలో పెడుతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి, ఉద్యోగాల కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్ర మంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ కి కావలసిన శక్తియుక్తులను అందించమని దేవుడిని ప్రార్థించారు.

ఇప్పటికే మెగా డియస్సీ ద్వారా సుమారు పదహారు వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయగా, మిగిలిన పాఠశాలాలంలో మరో పద్నాలుగు వేల ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసి, మొత్తంగా ఐదేళ్ళ వ్యవధిలో ముప్పై వేల టీచర్ పోస్టులను, పోలీసు శాఖలో ఉన్న వివిధ విభాగాలలో సుమారు పదిహేను వేల ఉద్యోగాలను భర్తీ చేసే లక్ష్యాన్ని ఛేదించడానికి నారా లోకేష్ కి తగిన శక్తిని అందించి, అండగా నిలవమని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు.

**ఉద్యోగాల కల్పనలో ఆటంకాలు లేకుండా చూడమని ప్రార్థిస్తూ...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సియం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటైన దగ్గర నుండి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఉద్యోగాల భర్తీ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడమని శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని బెరివారి మండపం కూడలిలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ మట్టి వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఎక్స్‌ప్రెస్ వేగంతో ముందుకు వెళుతూ, లక్షలాది మంది యువ జనులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని, దీనికి పియం నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు ఎంతో మేలు చేస్తున్నదని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో సియం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు చిత్తశుద్ధితో పనిచేస్తూ, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి శక్తవంచన లేకుండా కృషి చేస్తున్నదని కొనియాడారు.

**యువ శక్తిని నిర్వీర్యం చేయడమే జగన్ లక్ష్యమా ?**

స్వయం ఉపాధి ఆలోచనలను, సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలను ప్రోత్సాహించడం ద్వారా యువ తరాన్ని దేశ ప్రగతికి ఉపయోగించుకునేలా ఆలోచనలు చేయాల్సిన అవసరం ప్రతీ ఒక్కరికి ఉంటుంది. కానీ, జగన్ రెడ్డి మాత్రం యువతకు తగిన ఉపాధి అవకాశాలు లేకుండా చేసి, వారివారి అర్హతలు మరియు నైపుణ్యాలను బట్టి వారికి దక్కవలసిన ఉద్యోగాల కల్పనను పక్కనపెట్టి, వారిని వాలంటీర్లుగా,సేల్స్ మెన్,గంజాయి విక్రేతలుగా మారిపోయేలా చేసి వారిని బానిసత్వం లోకి తీసుకెళ్ళాడని, యువశక్తిని నిర్వీర్యం చేయడమే తన ఏకైక లక్ష్యంగా జగన్ పాలనను కొనసాగించాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ చైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్,బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, బిజెపి నాయకులు మేళగారం సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీలో 150 కోట్ల కుంభకోణం -గూడూరు ఎమ్మెల్యే పి సునీల్ కుమార్ ఆరోపణ



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు పట్టణం :- యువత భవితకు భరోసా కార్యక్రమంలో భాగంగా ఎస్ కే ఆర్ ప్రభుత్వ కాలేజ్ నందు విద్యార్థులను కలసిన పాశిం సునీల్ కుమార్ తాను సభ్యులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడు తూ గత ప్రభుత్వం ఏపీపీఎస్సీ లో 150 కోట్ల కుంభకోణం చేసిందని అన్నారు. 2020 డిసెంబర్ లో నిర్వహించిన మెయిన్స్ లో నియామక ప్రక్రియలో జవాబు పత్రాలను ప్రభుత్వం స్ట్రాంగ్ రూమ్ నుండి రిసార్ట్ కు తరలించి 84 రోజులపాటు ఉంచింది. నిబంధనలకు విరుద్ధంగా మూల్యాంకన చేసి మార్కులు వేశారు. 97.55% అనధికార దిద్దుబాట్లు ఉన్నట్లు తేలింది. పోస్టుకు రూ.2.5 కోట్లు, ఆర్టీఓ పోస్టుకు రూ.1 కోటి, డీఎస్పీ పోస్టుకు రూ.50 లక్షల వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఇవి ఇప్పటివరకు ఆరోపణలు మాత్రమే. వీటిపై దర్యాప్తు కొనసాగుతోంది. కేవలం ఏపీపీఎస్సీ లో గత ప్రభుత్వం చేసిన తప్పు ను కప్పి పుచ్చుకునేందుకు డీఎస్పీ లో అవకతవకలు జరిగాయని నానా యాగి చేస్తున్నారు వైసిపి నాయకులు గత ప్రభుత్వంలో డబ్బు చేతులు మారిందా లేదా అన్నది దర్యాప్తులో తేలాల్సిన విషయం. కానీ జవాబు పత్రాల్లో మార్కులు మారిన విషయం మాత్రం ఇప్పటికే ఫోరెన్సిక్ పరీక్షల్లో వెల్లడైంది. డిప్యూటీ కలెక్టర్ ఒక్క ఖాజా పోస్ట్ కూడా భర్తీ చేయని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం భర్తీ చేసిందని అక్కసుతోనే ఇలా ప్రవర్తిస్తుందని అన్నారు. చెప్పిన మాట ప్రకారం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది కూటమి ప్రభుత్వం. క్రమం తప్పకుండ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ ను అందిస్తున్నాం ఈ ఏడాదిలో 10060 నోటిఫికేషన్ లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ రోజు 147 అగ్నిమాపక సేవలో డ్రైవర్ ఆపరేటర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసాం.2050 పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసాం. టిడిపి హయాంలోనే 14 సార్లు డీఎస్సీ నిర్వహించి 1 లక్ష 96 వేల పోస్టు లను భర్తీ చేసిన ఘనత. కావున యువత మీరు బాగా ఆలోచించాలి ఏ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో అని మీ భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలుపుతున్నాను.

# పాకాల మండలం శ్రీనివాసనగర్ కు చెందిన 30 కుటుంబాలు టిడిపి చేరిక.....

## టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,పూతలపట్టు ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి, పాకాల (చంద్రగిరి )

తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, ఐరంగారిపల్లి పంచాయతీ, శ్రీనివాసనగర్ కు చెందిన పి.శివకుమార్ తో పాటు 30 కుటుంబాలు టిడిపి పార్టీలో ఎమ్మెల్యే పులివర్తి నాని సమక్షంలో శుక్రవారం చేరారు.వీరికి టిడిపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ఆహ్వానించారు.ముందుగా శ్రీనివాసనగర్ కు చేరుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ కు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు.అనంతరం టిడిపి పార్టీ జెండా ఆవిష్కరించారు.30 కుటుంబాలకు చెందిన వారికి టిడిపి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.నిత్యం ప్రజలతో ఉంటూ..ప్రజా సమస్యలు తీరుస్తూ..చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పాలన నచ్చి పార్టీలోకి వచ్చామని అన్నారు.పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా ఎమ్మెల్యే పలకరించారు.పార్టీని,నన్ను నమ్మి వచ్చిన మీకు సముచిత స్థానం,గౌరవం కల్పిస్తామని..మీకు అన్ని విధాల అండగా నిలుస్తానని పేర్కొన్నారు.వీరు టిడిపి పార్టీలోకి రావడం చాలా సంతోషమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయండి

## బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి

### పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు,

తొట్టంబేడు పంచాయతీ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయాలని తంగేళ్లపాలెం సింగిల్ విండో అధ్యక్షుడు బీమాల భాస్కర్ ముదిరాజ్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి అన్నారు.శుక్రవారం తొట్టంబేడు సచివాలయ అధికారి అరుణను కలిసి వారు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా 25 మందికి పింఛన్ల ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు.అర్హులైన వారందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారు.నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వరుని మహా హోమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తనయుడు - భక్తులు అన్నదానం





ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

వినాయక చవితి పర్వదినాల శుభ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉత్తరాజి శరవణ కుమార్ ఆధ్వర్యంలో కొండమిట్టలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని మహా హోమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి. ముందుగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పగడాల రాజు, పెరుమాళ్ చౌదరి, విజయ్ కుమార్ రెడ్డి,బాలాజీ, కిరణ్, గోకుల్ ,మహేష్, అనిల్, వెంకీ, హరి ప్రసాద్, జీవన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 11

శనివారం 19 సెప్టెంబరు 2026

# కార్మికుల శ్రమకు విలువ, హక్కులకు భద్రతేది..

## సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి--సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ కార్మికుల శ్రమను గుర్తించి వారికి కనీస వేతనం రూ.42 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మరణించిన, పదవీ విరమణ చేసిన కార్మికుల కుటుంబాల్లో అర్హులకు ఉద్యోగాలు కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికుల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, అదనపు కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం హిందూపురం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు అవసరమైన మున్సిపల్ సేవలను అందించడంలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం కష్టపడుతున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం,



అధికారులు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. కార్మికుల సేవలను గుర్తించి వారికి న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇతర హక్కులు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.42 వేలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన, పదవీ విరమణ చేసిన కార్మికుల కుటుంబాల్లో అర్హత ఉన్న వారికి ఉద్యోగాలు కల్పించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికుల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదనపు కార్మికులను ఆప్కాస్‌లో చేర్చి వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు అవసరమైన పనిముట్లను సక్రమంగా అందించకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే తగిన పనిముట్లు అందించాలని తెలిపారు. క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని జడ్పీ శ్రీనివాసులు కోరారు. కొత్తగా ఆటో డ్రైవర్లుగా నియమితులైన వారిని డ్రైవర్లుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షిస్తూ వారికి తగిన గుర్తింపు కల్పించాలని అన్నారు. కార్మికులకు సంబంధించిన ఈపీఎఫ్, ఈఎస్ఐ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఖాతాల్లో జమ చేయాల్సిన మిగిలిన మొత్తాలను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని కోరారు. అనంతరం కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జునకు అందజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని యూనియన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, కోశాధికారి చిన్నమల్లయ్య, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, కుమార్, బాలాజీ, మంజునాథ్, రంగనాథ్, రంగరత్నమ్మ, కవితమ్మ, కృష్ణమూర్తి, చంద్ర, విశ్రాంత కార్మికులు, క్లాప్ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట ఫలితంగా కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ బకాయిల రికవరీ

## --మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు తొమ్మిదేళ్లుగా చెల్లించకుండా ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ బకాయిల్లో సుమారు రూ.10 లక్షలను రికవరీ చేసి కార్మికుల ఖాతాల్లో జమ చేయడంలో సహకరించిన మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జునను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు బండి ఆనంద్‌రాజు, సిద్ధగిరి సురేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్‌రాజు మాట్లాడుతూ, హిందూపురం మున్సిపాలిటీలో 220 మంది పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించిన సుమారు రూ.15 లక్షల పీఎఫ్, ఈఎస్ఐ మొత్తాలను టీఎల్ఎఫ్ సంస్థ తొమ్మిదేళ్లుగా చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచిందన్నారు. కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు కలెక్టర్‌కు, ఈఎస్ఐ తిరుపతి ఆర్జేడీకి ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ఏఐటీయూసీ నిరంతర పోరాటం ఫలితంగా టీఎల్ఎఫ్ సంస్థ నుంచి సుమారు రూ.10 లక్షల పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలను రికవరీ చేయగలిగామని చెప్పారు. తొలిదశలో ఏఐటీయూసీ యూనియన్‌కు చెందిన 33 మంది కార్మికుల యూఏఎన్ ఖాతాల్లో సంబంధిత మొత్తాలను జమ చేసి, చెల్లింపులకు సంబంధించిన రశీదులను అందజేశారని తెలిపారు. మరో 60 మంది కార్మికులకు కూడా బకాయిలు చెల్లించడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో పాటు సంబంధిత అధికారులను కార్మికులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి.బాబు, కార్యనిర్వహణ అధ్యక్షులు వినోద్‌కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు కమల్‌భాష, హిందూపురం తాలూకా కార్యదర్శి మారుతిరెడ్డి, సీనియర్ నాయకులు ఇస్మాయిల్, చలపతి, మున్సిపల్ యూనియన్ నాయకులు ముత్యాలప్ప, వీరప్ప, వనితమ్మ, లక్ష్మీదేవి, లలిత, కమలమ్మ, నవీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## -నషా ముక్త యువ వికసిత్ భారత్ సంకల్ప అభియాన్‌లో వక్తలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. హిందూపురంలోని యస్‌డీజీఎస్ కళాశాలలో నషా ముక్త యువ వికసిత్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హిందూపురం నియోజకవర్గ సాంఘిక సంక్షేమ అధికారి, ఇన్‌చార్జి సి. నరసింహారావు హాజరయ్యారు. కళాశాల అధ్యక్షులు రేవూరి చంద్రమోహన్, కార్యదర్శి బైసాని రాంప్రసాద్ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలయ్య, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. నాగేంద్రకుమార్ అధ్యక్షత వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త బి. రాజన్న ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దేశాన్ని మాదకద్రవ్య రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త భారత్ సంకల్ప అభియాన్




కార్యక్రమం ప్రాధాన్యత కలిగిందన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు, గంజాయి తదితర మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడుతున్న విషయాన్ని తల్లిదండ్రులు తొలిదశలోనే గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలకు, కళాశాలకు సక్రమంగా వెళ్లకపోవడం, చదువులో వెనుకబడటం, మార్కులు తగ్గడం వంటి మార్పులను తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగంపై అనుమానం కలిగినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా నిపుణుల సలహా, కౌన్సెలింగ్, అవసరమైన చికిత్స అందిస్తే పిల్లలు ఆ అలవాటు నుంచి బయటపడే అవకాశం ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తుగా భావించే యువత మాదకద్రవ్యాల బారిన పడటం ఆందోళనకరమన్నారు. మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు వ్యక్తిగత సంబంధాలు, కుటుంబ జీవితం, విద్య, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. మానసిక ఒత్తిడి, స్నేహితుల ప్రేరేపణ తదితర కారణాలతో కొందరు యువత మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతున్నారని, దీనిని అరికట్టేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో మాదకద్రవ్యాల ప్రభావం పెరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ లక్ష్యాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమం కింద 13 కళాశాలలను ఎంపిక చేయగా, సత్యసాయి జిల్లాలో హిందూపురం యస్‌డీజీఎస్ కళాశాలకు 100 రోజుల కార్యక్రమానికి ఎంపిక కావడం అభినందనీయమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు.

# చంద్రగిరి ప్రధాన రహదారిపై వేలాడుతున్న మృత్యు కొమ్మలు: ప్రమాదం జరిగితే బాధ్యులెవరు..?

- రోడ్డుకు ఇరువైపులా ఎండిపోయిన భారీ వృక్షాలు.. వాహనదారుల్లో తీవ్ర భయాందోళన..
- నిధులు లేవంటూ చేతులెత్తేస్తున్న ఆర్ అండ్ బీ అధికారులు.. ప్రజాగ్రహం..
- 'పాలకులు మారినా మారని పనితీరు'.. నిలదీస్తున్న సామాన్య ప్రజలు..

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి – తిరుపతి ప్రధాన రహదారి వెంట ప్రయాణించాలంటేనే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. నిత్యం వేలాది వాహనాలతో అత్యంత రద్దీగా ఉండే ఈ కీలక మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలు, ఎండిపోయిన కొమ్మలు ఏ క్షణాన విరిగి నెత్తిన పడతాయోనని రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి గాలివీచినా ఎండిన భారీ కొమ్మలు నేలకొరుగుతున్నాయి. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ కొమ్మలు విరిగిపడి నిండు ప్రాణాలు గాల్లో కలిస్తే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని వాహనదారులు, ప్రజలు నిలదీస్తున్నారు.

**చేతులెత్తేసిన ఆర్ అండ్ బీ యంత్రాంగం:**

ఈ ప్రమాదకర పరిస్థితులపై గతంలోనే రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బీ) అధికారులను స్థానికులు ప్రశ్నించగా.. “కొమ్మలు తొలగించడానికి నిధులు లేవు, కావాలంటే వార్తలు రాసుకోండి” అంటూ నిర్లక్ష్యపు సమాధానాలు చెప్పడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా ఎన్నిసార్లు ఫోటోలు, వీడియోలతో మొరపెట్టుకున్నా అధికారుల నుంచి కనీస స్పందన కరువైంది. ఇది వారి నిర్లక్ష్యమా లేక సామాన్యుల ప్రాణాలంటే లెక్కలేనితనమా అని ప్రజలు



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నాయకులు మారినా తీరు మారదా..?**

ఒకవైపు ధరల పెరుగుదల, మరోవైపు నిత్య జీవన సమస్యలతో సతమతమవుతున్న సామాన్యుడికి ఈ రోడ్డు ప్రయాణం మరో శాపంగా మారింది. ఆర్ అండ్ బీ రోడ్లపై గుంతలు పూడ్చరు, ప్రమాదకరంగా మారిన ఎండిన చెట్లను తొలగించరు. గ్రామాల వారీగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నప్పటికీ తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కాలాలు మారాయి.. నాయకులు మారారు.. నాయకత్వాలు మారాయి.. కానీ అధికారుల పనితీరు, ప్రజల తలరాతలు మాత్రం మారలేదు” అని స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి.. ఏదైనా పెను ప్రమాదం జరగకముందే చంద్రగిరి ప్రధాన రహదారిపై ఉన్న ఎండిన చెట్లను, కొమ్మలను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎన్ఎస్ఆర్ కాలనీలో ఘనంగా గణేశుని నిమజ్జన కార్యక్రమం.

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

నాయుడుపేట ఎన్ఎస్ఆర్ కాలనీలో పవర్ బాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక విగ్రహాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కాలనీ యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పులు, మేళతాళాలు, భక్తుల నినాదాల మధ్య గణేశుని విగ్రహాన్ని ఊరేగింపుగా నిమజ్జన స్థలానికి తరలించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భక్తులు “గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా” అంటూ నినాదాలు చేస్తూ భక్తి ఉత్సాహాన్ని చాటుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. పవర్ బాయ్స్ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించామని, గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజూరు శ్రీనివాసులు, ఎం. హరి కృష్ణ, లక్ష్మీనారాయణ లైన్ మాన్, సాయి తేజ, బాలాజీ, అనిల్, మరియు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో కీలకంగా పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్య కార్యనిర్వహణ అధ్యక్షులు వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద దశలవారీ ఆందోళనలో భాగంగా నిరసన వ్యక్తం చేస్తున్న వీఆర్ఏలకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, వీఆర్ఏలు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలకు పూర్తిస్థాయి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. వీఆర్ఏలకు వీఆర్వో పదోన్నతులు కల్పించడంతోపాటు ప్రస్తుతం ఉన్న 30 శాతం పదోన్నతి కోటాను 70 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని కోరారు. అదేవిధంగా విధి నిర్వహణలో మరణించిన వీఆర్ఏల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలపై దశలవారీగా ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప, నరసింహులు, చంద్ర, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటీఐ)లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మురళీకృష్ణ శుక్రవారం తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటలోపు అదనపు సీట్ల కోసం అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి అదే రోజు మధ్యాహ్నం 2 గంటల వరకు ధ్రువీకరణ ప్రక్రియ నిర్వహిస్తామని, అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి హాజరై ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం కళాశాలలో సంప్రదించవచ్చని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

# నీరు లేక అవస్థలు పడుతున్న గిరిజన కుటుంబాలు..

## ట్యాంకర్లతోనే నీటి సరఫరా

## నీటి కోసం మైలు దూరం వెళ్లే పరిస్థితి నెలకొంది

ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల పరిధిలోని నాగలగుడ్డం తండాలో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. గ్రామంలో తాగునీరు అందకపోవడంతో ప్రజలు గ్రామం లోకి నీటి ట్యాంకర్ల వస్తేనే మాకు నీరు అమ్ముతున్నాయి పంచాయతీ బోర్లు నీరు





ఇంకిపోవడంతో కొత్త బోర్లు వేయించామని అంటున్న ప్రభుత్వ అధికారులు కానీ మాకు మాత్రం ఈ అవస్థ తప్పడం లేదు అంటున్న గ్రామ ప్రజలు ట్యాంకర్లతో సరఫరా చేస్తున్న నీటిపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యావసరాలకు సరిపడా నీరు అందక గిరిజన కుటుంబాలు ఇబ్బందులు, పడుతున్నారు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకుండా ట్యాంకర్లతో నీటి సరఫరా చేయడం ఎంతకాలం కొనసాగుతుందని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. వేసవితో పాటు ఇతర సమయాల్లోనూ నీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. శాశ్వత తాగునీటి వసతి కల్పించి, ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితికి ముగింపు పలకాలని నాగలగుడ్డం తండా ప్రజలు కోరుతున్నారు.

# బోరులో నీరు అడుగంటి పోయింది చీనీ తోట ఎండిపోయింది

## 1200 చీనీ చెట్లు ఎండిపోయి రైతు తీవ్ర ఆవేదన

## కన్నీరు మున్నీరవుతున్న రైతు మూడ్ రాముడు నాయక్

ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలం పరిధిలోని నాగులగుడ్డం తాండాకు చెందిన రైతు మూడ్ రాముడు నాయక్ (భార్య: మూడ్ దేవ్లీ బాయ్) కంటికి రెప్పలా కాపాడుకున్న చీనీ తోట నీళ్లలేక ఎండిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఎండిపోయింది. సుమారు 8 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన 1200 చీనీ చెట్లకు బోరులో నీరు పూర్తిగా అడుగంటి పోవడంతో, కళ్లముందే చెట్లు ఎండిపోతున్నాయని ఆ రైతు కన్నీరు మున్నీరావుతున్నారు నాగులగుడ్డం తాండాలో 8 ఎకరాల్లో 1200 చీనీ చెట్ల కంటికి రెప్పలా కాపాడుకున్న భూగర్భ జలాలు అడుగంటి, బోరు నుంచి నీరు రాకపోవడంతో ఎండిపోతున్న తోట.నష్టం: ఎంతో శ్రమించి, పెట్టుబడి పెట్టి పెంచిన తోట ఎండిపోవడంతో తీవ్ర ఆర్థిక నష్టం.రైతు డిమాండ్: ప్రభుత్వం వెంటనే స్పందించి, ఎండిపోయిన చీనీ తోటకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి. లక్షల రూపాయలు అప్పులు చేసి పెంచిన తోట నీరు లేక ఎండిపోతుండటం తో కుటుంబ పోషణ తీవ్ర భారంగా మారిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టపరిహారం అందించి తమ కుటుంబాన్ని గట్టెక్కించాలని రైతు దంపతులు వేడుకుంటున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట



## 'ఒక నెల –ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో నమోదైన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి
## ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా తప్పని సరిగా పరిష్కరించాలి
## క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,చందర్లపాడు:

ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. ప్రజా సమస్యలను కేవలం అర్జీల పరిష్కారంగా కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. 'ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు తునికి పా టి ఫంక్షన్ హాల్ శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రతి నెలా ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి నాలు గు సార్లు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నందిగామ నియోజకవర్గం చందర్లపాడులో 'ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలు గు సందర్శనలు' కార్యక్రమాన్ని నిర్వ హిం చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీపై పకడ్బందీగా, పూర్తి స్థాయి విచారణ జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రధానంగా రెవెన్యూ భూ సంబంధిత సమస్యలు, పంచాయతీరాజ్‌కు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించినట్లు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీలో పేర్కొన్న అంశాలను క్షేత్రస్థా యిలో పరిశీలించి, సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న అనంతరం నిబంధనల మేరకు ప్రజలకు అనుకూలంగా సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి అర్జీకి పరిష్కారం చూపడమే కాకుండా, భవిష్యత్తులో అదే సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించడంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, రెవెన్యూ, భూ సమస్యలు, పంచాయతీరాజ్ తదితర అంశాలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి సత్వర పరిష్కారం అందించడమే 'ఒక నెల – ఒక నియోజ కవర్గం – నాలుగు సందర్శనలు' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో గడ్డిపాటి అనిల్ కుమార్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, తహసీల్దార్ వాసిరెడ్డి రామకోటేశ్వరరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మంగినపూడి బీచ్‌కు నేరుగా ఆర్టీసీ బస్సులు

## సాగర తీర మహాగణపతి దర్శనానికి భక్తులకు మరింత సౌకర్యం
## ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు రవాణా ఇబ్బందులు తొలగింపు
## మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలతో ఆర్టీసీ చర్యలు



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

మంగినపూడి సాగర తీర మహాగణపతి దర్శనానికి వచ్చే భక్తులకు ఆర్టీసీ అధికారులు శుభవార్త అందించారు. నేటి నుంచి ఇతర ప్రాంతాల నుంచి మచిలీపట్నం వచ్చే ఆర్టీసీ బస్సులను నేరుగా మంగినపూడి బీచ్ వరకు నడపనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమైన సాగర తీర మహా గణపతి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మచిలీ పట్నం పరిసర ప్రాంతాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివస్తుండటంతో రవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపరచాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.మంత్రి ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇతర డిపోల నుంచి మచిలీపట్నం వైపు వచ్చే ఆర్టీసీ బస్సులను ఇకపై బస్టాండ్ వద్ద నిలిపివేయకుండా నేరుగా మంగినపూడి బీచ్ వరకు నడపనున్నారు. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు బస్టాండ్‌లో దిగి మరో వాహనం కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం లేకుండా, తాము వచ్చిన ఆర్టీసీ బస్సులోనే నేరుగా సాగర తీరానికి చేరుకోవచ్చు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా సౌకర్యాన్ని మరింత అందు బాటులోకి తీసుకురావడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. ప్రతి ఒక్కరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని మంగినపూడి సాగర తీర మహాగణపతిని దర్శించుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు.

# 'భవిష్య ' రచన"...తెర వెనుక తమాషా" ఆవిష్కరణ




మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

రచయిత భవిష్య రాసిన తెర వెనుక తమాషా నాటక పుస్తకావిష్కరణ భావ తరంగిణి ఆధ్వర్యాన స్థానిక వివేకానంద మందిరంలో శుక్రవారం సాయంత్రం జరిగింది.సభకు అధ్యక్షత వహించిన ప్రపంచ రచయితల సంఘ అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు మాట్లాడుతూ భవిష్య ఇప్పటివరకు రాసిన నాటకాలు జనరంజకంగా ఉండటమే కాకుండా మంచి సందేశాత్మకంగా ఉన్నాయని అన్నారు. నాటకాలకు ఇప్పటికీ మంచి ఆదరణ ఉందని , ఆనాటి నాటకాలు ఇప్పటికీ చిరస్మరణీయంగా ఉన్నాయని గౌరవ అతిథులుగా పాల్గొన్న సాహితీవేత్తలు డాక్టర్ బి ధన్వంతరి ఆచార్య ,డాక్టర్ చింతలపాటి మురళీకృష్ణ అన్నారు సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎత్తిచూపే చైతన్య కిరణం నాటకం అని విశిష్ట అతిథులుగా ప్రసంగించిన ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ డిప్యూటీ చీఫ్ మేనేజర్ (కమర్షియల్ )టి.పెద్దిరాజు, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. తెర వెనుక తమాషా నాటక పుస్తకాన్ని ప్రముఖ రచయిత్రి గుడిపూడి రాధికారాణి సమీక్షిస్తూఒక నాటకం ప్రదర్శించాలంటే దాని వెనుక ఉన్న బాధలను నేటి నటుల వ్యవహార శైలి వాస్తవాలతో పాటు హాస్యం పండించేలా రాశారని చెప్పారు. హాస్యంతో కూడిన సందేశాత్మక నాటకం తెర వెనుక తమాషా అని ఆమె వ్యాఖ్యానించారు . కవి మేడిశెట్టి యోగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల భవిష్య రాసిన నాటకాలుఅభినయ, నివేదన , చీకటి వెనుక వెలుగు, ఇప్పుడు తెర వెనుక తమాషా ఈ నాటకాలన్నీ కూడా గొప్ప సందేశాత్మకంగా ఉన్నాయన్నారు.

ప్రతి నాటకాన్ని కూడా హాస్యంతో జనరంజికంగా సాగి స్తూ సందేశాన్ని అందించడం భవిష్య ప్రత్యేకత అని ఆయన వ్యాఖ్యానించారు.రచయిత్రి గురజాడ రాజే శ్వరి, శ్రీ త్యాగరాజ సంగీత విద్యాపీఠం ప్రతినిధులు సింగరాజు కళ్యాణి, కాళీపట్నపు ఉమ, నాగే శ్వర స్వామి దేవస్థానం చైర్మన్ లంకిశెట్టి నీరజ జ్యోతి ప్రకాశం చేశారు. సభలో నాటక రచయిత భవిష్య. సాహిత్య అభిమాని పిఎస్ఎస్ఆర్ శర్మ పాల్గొన్నారు. భవిష్య రచించి,దర్శకత్వం వహించిన నాటకాలలో నటించిన అద్దేపల్లి ప్రసాద్ , వై శ్రీరామ్ , రావినూతల సత్యనారాయణ, వెంకటేశ్వరరావు ఈశ్వర్ రావులు సభలో మాట్లాడారుగాయని శిరీష సభకు స్వాగతం పలికారు.

# వరుస దొంగతనాల కేసులో ముగ్గురు అరెస్ట్

## బంగారు, వెండి ఆభరణాలు.. బైక్, సెల్‌ఫోన్లు స్వాధీనం

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి




మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచా రించగా పలు దొంగతనాలకు సంబంధించిన కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనలో ముగ్గురు వయోజన నిందితులను అరెస్ట్ చేయగా, 17 ఏళ్ల బాలుడిని చట్ట ప్రకారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి బంగారు, వెండి ఆభరణాలతో పాటు ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్లు తదితర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 1న హౌసింగ్ బోర్డు కాలనీలో జరిగిన ఇంటి దొంగతనం, ఆగస్టు 18న చిలకలపూడి కొత్తపేటలో జరిగిన మరో దొంగతనం కేసుల దర్యాప్తులో పోలీసులకు కీలక సమాచారం లభించింది. ఈ క్రమంలో సెప్టెంబర్ 17న మచవరం మెట్టు, రెడ్ పీచ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో వారు పలు దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. దీంతో గంట తరుణ్ కుమార్ (24), గొరిపర్తి సాయి కుమార్ అలియాస్ సాయి (26), విన్నకోట దినేష్ కుమార్ (22)లను అరెస్ట్ చేశారు. మరో 17 ఏళ్ల బాలుడిని చట్ట ప్రకారం అదుపులోకి తీసుకున్నారు.నిందితుల నుంచి రెండు వెండి కుందులు, రెండు వెండి ప్లేట్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం బరువు 54.176 గ్రాములుగా పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించి 3.77 గ్రాముల బరువున్న బంగారు ఉంగరం, రెండు వెండి ఉంగరాలు, ఒక వెండి గొలుసు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం బరువు 43.824 గ్రాములుగా పేర్కొన్నారు. వీటితో పాటు బంగారు రంగు చేతి గడియారం, బజాజ్ ప్లాటినా ద్విచక్ర వాహనం (AP40Q-5420), మూడు సెల్‌ఫోన్లు, ఒక మోటార్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులు విచారణలో వెల్లడించిన సమాచారం మేరకు గుడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులకు సంబంధించిన దొంగతనాల వివరాలు కూడా వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. సంబంధిత పోలీస్ స్టేషన్లతో సమన్వయం చేసుకుని ఆయా కేసుల్లో నిందితుల ప్రమేయంపై తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు

## పామర్రులో నియోజకవర్గస్థాయి ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహణ
## ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్ డీకే బాలాజి, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



ప్రజాభూమి ప్రతినిధి,పామర్రు:

ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందని, ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తెలిపారు.పామర్రు నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో శుక్రవారం పామర్రులో నియోజకవర్గస్థాయి ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.పామర్రు ఎస్‌కేఆర్‌ఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ఆరేపల్లి కల్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజాతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఓర్పుగా విన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ అధికారుల దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

# ఐనంపూడిలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ పరిశీలించిన కలెక్టర్ డీకే బాలాజి

## పామర్రు నియోజకవర్గ శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజాతో కలిసి నిర్మాణ పనులు పరిశీలన



ఐనంపూడి(పామర్రు) ప్రజాభూమి ప్రతినిధి

నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా పామర్రు మండలం ఐనంపూడిలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను జిల్లా కలెక్టర్ డీకే బాలాజి శుక్రవారం పామర్రు నియోజకవర్గ శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజాతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఐనంపూడిలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు మొత్తం 10 ఎకరాల భూమి కేటాయించగా, అందులో 6.62 ఎకరాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. తొలిదశలో సుమారు 2 ఎకరాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నామని, ఇందులో 26 షెడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో షెడ్డు సుమారు 1,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుందని వివరిం చారు. చిన్న, మధ్యత రహా పరిశ్ర మలు, స్థానిక ఔత్సాహికులు తమ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు ఈ షెడ్లను లీజు ప్రాతిపదికన ప్లగ్ అండ్ ప్లే విధానంలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధి కారులు తెలిపారు. అవసరమైన అప్రోచ్ రహదారి కోసం కొంత భూసేకరణ చేపట్టాల్సి ఉందని, అది పూర్తయితే కాంప్లెక్స్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావచ్చని వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాల్లో ఐనంపూడి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కూడా భాగమని అధికారులు తెలిపారు.

పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం ద్వారా స్థానికంగా చిన్న, మధ్యతరహా పారిశ్రామిక యూనిట్లకు ప్రోత్సాహం లభించడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కాంప్లెక్స్‌లో జరుగుతున్న నిర్మాణ పనులు, మౌలిక వసతులు, అప్రోచ్ రహదారి తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట ఉయ్యూరు ఆర్డీఓ ఎస్ కరుణ కుమారి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో కలెక్టర్ డీకే బాలాజి ఆకస్మిక తనిఖీ



## వైద్య సేవలు, రికార్డుల నిర్వహణపై క్షుణ్ణంగా పరిశీలన

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

ప్రజలకు అందుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి శుక్రవారం గూడూరు మండలం, మల్లవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తరకటూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఓపీ రిజిస్టర్, రిఫరల్ రిజిస్టర్, డ్రగ్ రిజిస్టర్, ఎన్‌సీడీ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, రికార్డుల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారా అని ఎంఎల్‌హెచ్‌పీని అడిగి తెలుసుకున్నారు. హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, వారి ఆరోగ్య పరిస్థితిపై నిరంతర ఫాలోఅప్, సంబంధిత వివరాల నమోదు ప్రక్రియపై ఏఎన్ఎంను ఆరా తీశారు.ఆశా కార్యకర్తలతో మాట్లాడిన కలెక్టర్, తమ పరిధిలోని ఏఎన్‌సీ, లెప్రసీ, టీబీ, అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు సంబంధించిన వ్యక్తుల వివరాలను తప్పనిసరిగా రికార్డుల రూపంలో నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రాథమిక స్థాయిలోనే సమర్థవంతమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.ఎల్. దయాకర్, మల్లవోలు మెడికల్ ఆఫీసర్ డా. తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో హాజరు.. కోర్టులో విచారణకు హాజరయ్యారా?

## గుండుపాలెం పాఠశాల ఎస్ఏ (పీఈ)పై కలెక్టర్, డీఈఓకు ఫిర్యాదు
## పాఠశాల హాజరు, కోర్టు రికార్డులు సరిపోల్చి వాస్తవాలు తేల్చాలని విజ్ఞప్తి

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

పాఠశాల పని వేళల్లో వ్యక్తిగత కోర్టు కేసుల విచారణకు హాజరైనప్పటికీ అదే రోజుల్లో పాఠశాలలో విధులకు హాజరైనట్లు నమోదు చేసుకున్నారనే ఆరోపణలపై మచిలీపట్నం రూరల్ మండలం గుండుపాలెం పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) తోట అజయ్‌కుమార్‌పై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా విద్యా శా ఖాధికారి యూవీ సుబ్బారావుకు ఫిర్యాదు అందింది.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. తోట అజయ్ కుమార్‌కు సంబం ధించిన వ్యక్తిగత కోర్టు కేసుల విచార ణలు ఈ ఏడాది జూన్ 23, జూలై 30, ఆగస్టు 3, ఆగస్టు 18, తేదీల్లో మచిలీపట్నంలోని 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జరిగినట్లు ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అయితే ఇదే తేదీల్లో ఆయన పాఠశాలలో విధులకు హాజరైనట్లు హాజరు రికార్డుల్లో నమోదై ఉన్నట్లు ఆరోపిం చారు. దీంతో పాఠశాల హాజరు, కోర్టు హాజరు వివరాల మధ్య వ్యత్యాసం ఉందా అనే అంశంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**కోర్టు రికార్డులతో హాజరు వివరాల పరిశీలన:**

అజయ్‌కుమార్‌కు సంబంధించిన సీఎన్ఆర్ నంబర్ ఏపీకేఆర్020001022023, సీసీ నంబర్ 37/2023, అలాగే సీఎన్ఆర్ నంబర్ ఏపీకేఆర్02000522024, ఎస్టీసీ నంబర్ 18/2024 కేసుల విచారణ వివరాలను సంబంధిత తేదీలతో సరిపోల్చి పరిశీలించాలని ఫిర్యాదు లో కోరారు. ఆయా తేదీల్లో కోర్టులో హాజరు నమోదు అ యింది దా? విచారణకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌లో ఆ య న పేరు ఉందా? కోర్టు ఉత్తర్వులు, కేసు రికార్డుల్లో ఏవై నా సంబంధిత వివరాలు ఉన్నాయా? అనే అంశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.కోర్టు రికార్డులను పాఠశాల హాజరు రిజిస్టర్‌తోపాటు ఇతర అధికారిక రికార్డులతో సరిపోల్చడం ద్వారా ఆరోపణల్లో వాస్తవమెంత అన్నది నిర్ధారించాలని కోరారు. కేవలం ఆరోపణల ఆధారంగా కా కుండా సంబంధిత అధికారిక రికార్డులను పరిశీలించిన అనంతరం వాస్తవాలను తేల్చాలని ఫిర్యాదుదారు పేర్కొ న్నారు.

**ఫేషియల్ అటెండెన్స్, మూవ్‌మెంట్ రిజిస్టర్ పరిశీలనకు విజ్ఞప్తి:**

జూన్ 23, , జూలై 30, ఆగస్టు 3, ఆగస్టు 18, తేదీలకు సంబంధించిన హాజరు రిజిస్టర్, ఫేషియల్ అటెండెన్స్ వివరాలు, మూవ్‌మెంట్ రిజిస్టర్, సెలవు రికార్డులు పరిశీలించాలని ఫిర్యాదులో కోరారు. అలాగే ఆయా తేదీల్లో వ్యక్తిగత కోర్టు వ్యవహారాల కోసం పాఠశాల విధుల నుంచి బయటకు వెళ్లేందుకు సంబంధిత అధికారి నుంచి ముందస్తు అనుమతి తీసుకున్నారా? సెలవు మంజూ రైందా? అనే అంశాలను కూడా నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.పాఠశాల పని వేళల్లో కోర్టు విచారణకు హాజరై, అదే సమయంలో పాఠశాల హాజరులో విధులకు హాజరైనట్లు నమోదు చేసి ఉంటే అది ఉద్యోగి హాజరు, విధి నిర్వహణ, సేవా క్రమశిక్షణకు సంబంధించిన అంశంగా మారుతుందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

**విచారణ అనంతరం మాత్రమే చర్యలు:**

ఈ ఆరోపణలపై నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాలని ఫిర్యాదులో కోరారు. అవసరమైతే జిల్లాకు వెలుపల విద్యాశాఖ అధికారుల సహకారంతో విచారణ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఆరోపణలు విచారణలో నిజమని తేలితే వర్తించే ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) నిబంధనలు, సంబంధిత సేవా నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా హాజరు రికార్డుల్లో తప్పుడు నమోదు లేదా తప్పుడు ధ్రువీకరణ జరిగినట్లు విచారణలో నిర్ధారణ అయితే, నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు. అదే సమయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగికి నిబంధనల ప్రకారం తన వివరణ సమర్పించుకునే అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. విద్యాశాఖలో హాజరు, విధి నిర్వహణ, సేవా క్రమశిక్షణకు సంబంధించి పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా ఈ వ్యవహారాన్ని అధికారులు సమగ్రంగా పరిశీలించాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. ఆరోపణలపై అధికారిక విచారణ పూర్తయ్యే వరకు వాటిని నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించరాదని, సంబంధిత రికార్డుల పరిశీలనతోనే వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

3వ రోజు కొనసాగుతున్న శాంతియుత నిరసన.




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆలమూరు మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రం మైన ఆలమూరు ధర్నా చౌక్ వద్ద వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న శాంతి యుత ఉద్యమం మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆలమూరు మండలంలో గల పలు గ్రామాల్లో వీఆర్ఏలు గ్రామస్థాయిలో రెవెన్యూ శాఖ విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. తొమ్మిదే ళ్లుగా రూ.10,500 వేతనంతో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ లందరికీ తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలని, నామినీగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఎలుగా నియమించాలని, అర్హులైన వీఆర్ఎ లందరికీ 70 శాతం పదోన్నతి కల్పించాలని, మరణించిన వీఆర్ఎ కుటుంబాలలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం ఇవ్వాలని, పేద ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి న్యాయం చేయాలని కోరారు. వీఆర్ఏల శాంతియుత ఉద్యమాలను గుర్తించి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వీఆర్ఏలందరూ ఐక్యంగా కదిలి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కంతెటి శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి యేసు, ట్రెజరర్ కుండేటి శ్రీను, గునపల్లి నాగేశ్వరరావు, సిద్దిల చంటి బాబు మండలం పరిధిలోని వీఆర్ఏలు పాల్గొన్నారు.

## గ్రామీణుల జీవన ప్రమాణాలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

గోపాలపురంలో రూ.1.62 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

గ్రామీణుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామాల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం కొత్తపేట మండలం గోపాలపురం గ్రామంలో రూ.1.62 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, స్థానిక నాయకుడు ఆకుల రామకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఇందులో రూ.90 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులు–కమ్–డ్రైన్లతో పాటు రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒకే రోజు గోపాలపురంలో రూ.1.62 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుతో గ్రామీణులకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ అవుతాయని చెప్పారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ఈ కేంద్రాల ద్వారా విశేష ప్రయోజనం కలుగుతుందని వివరించారు. గ్రామాల్లో మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కావడం వల్ల పరిశుభ్రత పెరిగి ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గోపాలపురం అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉంది

ప్రజాదర్బార్‌లో 712 వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

గోపాలపురం గ్రామాన్ని తన సొంత గ్రామంలా భావించి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం గోపాలపురంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 712 వినతులు అందాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టామని, ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధి పనులకు అధిక నిధులు తీసుకొచ్చి పూర్తి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో ప్రారంభమైన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు పూర్తికాకపోవడం బాధాకరమని పేర్కొన్న ఆయన, ఈ ఏడాదిలో కనీసం రెండు కమ్యూనిటీ హాళ్లను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామంలో కల్వర్టులు, పుష్కర ఘాట్ల నిర్మాణాన్ని కూడా చేపడతామని వెల్లడించారు. గోపాలపురంలో ఇన్ని సమస్యలు ఉన్నాయని ముందుగా ఊహించలేదని ఎమ్మెల్యే అన్నారు. గతంలో ప్రజాప్రతినిధులు ఈ గ్రామానికి ప్రాతినిధ్యం వహించినందున సమస్యలు చాలావరకు పరిష్కారమై ఉంటాయని భావించానని, అయితే ప్రజాదర్బార్‌లో గ్రామస్తుల వినతులు విన్న తర్వాత అనేక సమస్యలు ఇంకా ఉన్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. గ్రామానికి సంబంధించిన సామూహిక సమస్యలతో పాటు వ్యక్తిగతంగా పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, ఇతర సంక్షేమ పథకాల అంశాలను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, ఇళ్ల స్థలాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.

## పెన్షన్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనను వేగవంతం చేయాలి

ఇంచార్జ్ కలెక్టర్:వైఖోమ్ నైధియా దేవి

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పెన్షన్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతం చేసి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వైఖోమ్ నైడియా దేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా పంచాయతీ అధికారి, డీఎల్‌డీవోలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజా భాగస్వామ్యంతో విస్తృతంగా నిర్వహించి, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పెన్షన్ దరఖాస్తుల పరిశీలన, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయి అధికారుల బాధ్యతలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ సామాజిక భద్రతా పింఛన్ల కోసం మొత్తం 38,598 దరఖాస్తులు అందినట్లు ఇంచార్జ్ కలెక్టర్ నైడియా దేవి తెలిపారు. ఈ దరఖాస్తులన్నింటినీ నిర్దేశిత గడువులోగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన వారికి తదుపరి ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి అందిన ప్రతి పెన్షన్ దరఖాస్తును బాధ్యతతో పరిశీలించాలని, దరఖాస్తుదారుల అర్హత, కుటుంబ పరిస్థితులు, వయస్సు, ఆదాయం, సంబంధిత ప్రభుత్వ నిబంధనలను పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా విచారణ నిర్వహించాలని సూచించారు. అర్హత ఉన్న దరఖాస్తులు అనవసరంగా పెండింగ్‌లో ఉండకుండా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఎక్సైజ్, మత్స్య, చేనేత తదితర శాఖలకు సంబంధించిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పరిశీలించాలని ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు. తమ శాఖ పరిధిలో అర్హత కలిగిన లబ్ధిదారులకు అవసరమైన ధ్రువీకరణలు, సిఫార్సులు, ఇతర ప్రక్రియలను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు, లాగిన్ సమస్యలు లేదా ఇతర పరిపాలనా కారణాల వల్ల దరఖాస్తుల పరిశీలనలో ఇబ్బందులు ఏర్పడితే వాటిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. సాంకేతిక కారణాలను చూపుతూ దరఖాస్తుల పరిష్కారాన్ని వాయిదా వేయరాదని స్పష్టం చేశారు.ఈ నెల 21వ తేదీలోగా పెండింగ్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి.వెల్ఫేర్ అసిస్టెంట్లు, వార్డు సెక్రటరీల లాగిన్లలో ఉన్న వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పెన్షన్ దరఖా స్తులను ఈ నెల 21వ తేదీ నాటికి తప్పనిసరి గా పరిశీలించి సంబంధిత తదుపరి లాగిన్లకు పంపించాలని ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. పనిభారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఇతర సచివాలయ సిబ్బంది సేవలను కూడా వినియోగించుకొని నిర్దేశిత గడువులోగా పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రక్రియను సులభతరం చేయాలని, అర్హత కలిగిన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని జేసీ పేర్కొన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి శాంతి కుమారి,స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారిని పి విజయలక్ష్మి, డిఎంహెచ్వో దుర్గారావు, జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కే కొమరేశ్వరన్, మత్స్యశాఖ జేడీ కే కరుణాకర్ రావు, సోషల్ వెల్ఫేర్ అధికారి టి వెంకటకృష్ణ, పాల్గొన్నారు.



## నేడు 10 గంటలకు కలెక్టరేట్లో న్యాయ అవగాహన సదస్సు

ప్రజాభూమి బ్యూరో–ఏలూరు జిల్లా.



ఏలూరు జిల్లా కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సెషన్స్ జడ్జ్ ఎస్. శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో పేదరిక నిర్మూలనకై ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, మాదకద్రవ్యాల వినియోగంగా కలిగే దుష్ప్రభావాలు, నియంత్రణ, ఆరోగ్య సంరక్షణ మార్గదర్శకత్వం, తదితర కార్యక్రమా లపై న్యాయ పరమైన అంశాలపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు.

## ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సంకల్ప సేవా అభియాన్

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



నెక్కలం గొల్లగూడెం సచివాలయం పరిధిలోని ఎస్సీ ప్రాంతంలో శనివారం సంకల్ప సేవా అభి యాన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆగిరిపల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు డాక్టర్ టీన తెలిపారు. వైద్యశాల పరిధిలో సీసీడీసీ ఆధ్వర్యంలో కుష్ఠ వ్యాధి గుర్తింపు సర్వేలు కొనసాగుతున్నాయని, ప్రజలు ఈ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏపీ కాపు బలిజ ఉపకులాల జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పెద్దిరెడ్డి మహేష్

–కొత్తపేట నియోజకవర్గానికి దక్కిన అరుదైన గౌరవం.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు మండలం పినపళ్ల గ్రామానికి చెందిన విద్యావంతుడు, ఎంబీఏ పట్టభద్రుడు పెద్దిరెడ్డి మహేష్‌ను ఏపీ కాపు బలిజ ఉపకులాల జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. ఆలమూరులో జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ నియామకాన్ని ప్రకటించారు. పినపళ్ల గ్రామ మాజీ సర్పంచ్ సంగీత సుభాష్ సోదరుడైన మహేష్‌కు విద్య, సామాజిక అంశాలపై ఉన్న అవగాహనతో పాటు ప్రజా సమస్యలపై స్పందించే తత్వాన్ని గుర్తించి రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ, మహేష్ తన విద్య, ప్రతిభ, సామాజిక చైతన్యంతో సంస్థ ఆశయాలను రాష్ట్రవ్యాప్తంగా ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాపు బలిజ ఉపకులాల అభ్యున్నతి, యువతకు విద్యా, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడం వంటి అంశాల్లో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. మహేష్ నియామకాన్ని జేఏసీ నాయకులు, సభ్యులు స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సంస్థకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. పినపళ్ల గ్రామానికి చెందిన యువకుడికి రాష్ట్రస్థాయి బాధ్యతలు దక్కడంపై మాజీ సర్పంచ్ సంగీత సుభాష్, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

–వాడపల్లిలో పోషణ మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

గర్భిణీలు, బాలింతలు సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకొని తమ ఆరోగ్యంతో పాటు శిశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కొత్తపేట ఐసీడీఎస్ సీడీపీవో ఏ. గజలక్ష్మి సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పోషణ మాసోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలకు అవసరమైన పౌష్టికాహారంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఆర్జేడీ సుజాత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ గుడ్లు, పాలు, పండ్లు, ఆకుకూరలు, ఇతర కూరగాయలు, చిరుధాన్యాలు, వేడి ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత వంటి సమస్యలను నివారించవచ్చని వివరించారు. ఈ నెల 21వ తేదీ వరకు పోషణ మాసోత్సవాలు కొనసాగనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో రక్తహీనత నివారణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం పోషణ మాసోత్సవాల సందర్భంగా ఏఎన్ఎంలు, డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది పోషకాహారంపై అవగాహన పెంపొందించేందుకు ప్రతిజ్ఞ చేశారు.

## వాడపల్లి వెంకన్న ఆలయంలో ఈ-టెండర్లు, షీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం

భక్తుల సౌకర్యాల హక్కుల వేలంలో ఆలయానికి పెరిగిన ఆదాయం.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి (కోనసీమ తిరుమల) దేవస్థానంలో భక్తుల సౌకర్యాలకు సంబంధించిన పలు హక్కుల కోసం శుక్రవారం ఈ–టెండర్లు, షీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం నిర్వహించారు. ఈ ప్రక్రియలో గతంతో పోలిస్తే ఆలయానికి గణనీయమైన అదనపు ఆదాయం లభించింది. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సెల్‌ఫోన్లు, లగేజ్ బ్యాగులను భద్రపరిచే హక్కుకు నిర్వహించిన షీల్డ్ టెండర్, బహిరంగ వేలంలో చొప్పెల్ల గ్రామానికి చెందిన తోరటి నవీన్‌కుమార్ వార్షికంగా రూ.35.50 లక్షలకు హక్కును దక్కించుకున్నారు. గతంలో ఇదే హక్కు రూ.30,00,009కు కేటాయించగా, ఈసారి రూ.5.50 లక్షల మేర అదనపు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్ పార్కింగ్ వద్ద కొత్తగా నిర్మించిన 10 తాత్కాలిక దుకాణాల కోసం నిర్వహించిన బహిరంగ వేలంలో మూడేళ్ల కాలానికి రూ.6,19,200 ఆదాయం లభించింది. అదేవిధంగా శ్రీనివాస ప్రాంగణంలోని 15 దుకాణాలకు సంబంధించి నిర్వహించిన బహిరంగ వేలంలో 8 దుకాణాలకు మాత్రమే బిడ్లు దాఖలుకాగా, వాటి ద్వారా సంవత్సరానికి రూ.6,92,272 ఆదాయం సమకూరింది.

ఇది గత కంటే రూ.3,54,672 అధికమని అధికారులు వెల్లడించారు. వేలం ప్రక్రియను ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, లక్ష్మీపోలవరం గ్రూప్ టెంపుల్స్ ఈవో పరిశీలకులుగా పాల్గొని పర్యవేక్షించారు. ఈ వేలంలో పలువురు పాల్గొని వివిధ హక్కులను దక్కించుకున్నారు.

## ఘనంగా పోషణ మహోత్సవ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

పోలవరం జిల్లా సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం కూనవరం ప్రాజెక్టు అధికారి వి. మల్లిక పర్యవేక్షణలో 9వ జాతీయ పోషణ మహోత్సవాలు, శుక్రవారం మండలంలోని చిన్న మట్టపల్లి పంచాయతీ చింతరేగుపల్లి అంగన్వాడి కేంద్రం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగ పర్యవేక్షకురాలు పద్మావతి మాట్లాడుతూ మునగాకును నిత్యం వంటకాలలో వినియోగించడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మునుగాకులో విటమిన్లు ఖనిజాలు సమృద్ధిగా ఉండటంతో పాటు కాలిసియం ఇనుము శాతం అధికంగా ఉంటుందని వివరించారు. చిన్నారులు గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు ప్రతిరోజు వైవిధ్య భరితమైన పోషకాహారం తీసుకోవాలనని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు వేడిగా వండిన పౌష్టికాహారం అందించటం, పరిశుభ్రత పాటించటం సమాజ భాగస్వామ్యంతో పోషకాహార లోపాన్ని నివారించడం, ప్రతి కుటుంబం ఆరోగ్య పరిరక్షణలో బాధ్యతగా వ్యవహరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి మాతృ వందన పథకం గర్భిణీలు, బాలింతలకు అందించే సేవలు తల్లి బిడ్డల సంరక్షణ సమతుల్యం ఆహారం వ్యక్తిగత పరిశుభ్రత తదితర విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ పెద్దలు, కిశోర బాలికలు, యువజన కమిటీ సభ్యులు, అంగన్వాడి సిబ్బంది రంగమ్మ, కనక లక్ష్మి, సునీత, నాంచారమ్మ, లక్ష్మి, సరోజిని, అన్నపూర్ణ, అనూష, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

జనరల్ 14

శనివారం 19 సెప్టెంబరు 2026

## భక్తాంజనేయ ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలోని గోదావరి తీరాన ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని టీడీపీ యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్యను ఆలయ చైర్మన్ సొలస విశ్వనాథం, సెక్రటరీ సొలస గాంధీ తదితరులు కోరారు.రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయానికి వచ్చే భక్తులు, ప్రయాణికులకు అన్నదానం నిర్వహించేందుకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. అలాగే ఆలయం చుట్టుపక్కల ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిరక్షించడంతో పాటు ఆలయ అభివృద్ధికి పుష్కర నిధులు మంజూరయ్యేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అల్లూరి విక్రమాదిత్య ను సమస్యలను కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎంపీ పురందేశ్వరి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళమని కోరారు. రానున్న పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తానని అల్లూరి తెలిపారు.కార్యక్రమంలో పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు ముళ్లపూడి శ్రీరామ చంద్రమూర్తి, ఆలయ చైర్మన్ సొలస విశ్వనాథం, సెక్రటరీ సొలస గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## రేకపల్లి ఎస్టి కాలనీ గ్రామంలో దోమతెరలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

మండలంలోని రేకపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలోని కలెక్టర్, పోలవరం జిల్లా చింతూరు ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు మలేరియా అధికారి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ, డాక్టర్ నీలూ ఫర్ సమక్షంలో శుక్రవారం రేకపల్లి ఎస్ టి కాలనీ గ్రామంలో సబ్ కమిటీ ఆఫీసర్ సమ్మయ్య, మాజీ సర్పంచ్ పూనం సరోజినీ చేతుల మీదుగా దోమతెరలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఇందులో భాగంగా డాక్టర్ గారు మాట్లాడుతూ దోమతెరలు ఎలా వాడాలో గ్రామస్తులకి డెమో ద్వారా తెలియజేయడం జరిగింది. అక్కడ గ్రామస్తులకు దోమతెరలు వాడటం గురించి చెప్పి పరిసర పరిశుభ్రత గురించి దోమల నిల్వ ఉండే పాత్రలు, బోర్లించమని మూతలు పెట్టమని ఫ్రిజ్లు కూలర్లు కొబ్బరి బొండాలు, టైర్లు, సీసాలులో నీరు నిలవ లేకుండా చూడాలని, పంచాయతీ వారిచే ఫాగింగ్, ఏఎల్ఓ చేయించుకోవాలని చెప్పడం జరిగింది. మలేరియా డెంగు చికెన్ గున్యా రాకుండా చూడవచ్చు మలేరియా రహిత సమాజం గ్రామస్తులు అందరూ సహకరించగలరు అని ఆమె తెలిపారు.

## గిరిబాబును కలిసిన తాళ్లపూడి వైసీపీ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిర్లంపూడిలో మాజీ మంత్రి స్వర్గీయ ముద్రగడ పద్మనాభం నివాసంలో ఆయన తనయుడు గిరిబాబును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై చర్చించినట్లు నాయకులు తెలిపారు. ముద్రగడ పద్మనాభం సేవలు, ఆశయాలను కొనసాగించే దిశగా కలిసి పనిచేయాలని చర్చించినట్లు పేర్కొన్నారు. ముద్రగడ కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్లపూడి వైసీపీ మండల అధ్యక్షుడు కొలిశెట్టి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కొమ్మిరెడ్డి పరశురామారావు, యువ నాయకుడు కురసాల సతీష్, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, సిర్రా గంగారావు, శీర్ల బ్రహ్మానందం, తిరుమలశెట్టి అన్నవరం, పప్పుప్పల నాని, నున్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఇటీవల కిర్లంపూడిలో వైసీపీ నేతలు గిరిబాబును కలసిన సందర్భాల్లో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరిగినట్లు వైసీపీ అధికారిక వెబ్‌సైట్‌లోనూ పేర్కొంది.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో కాంస్య గొల్లపాలెం విద్యార్థినిలకు కాంస్య పతకం.

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.

సెప్టెంబర్ 11 నుండి 13 వరకు బొబ్బిలిలో జరిగిన సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ స్టేట్ మీట్లో ఉమ్మడి తూర్పు గోదావరి బాలికల జట్టు తృతీయ స్థానం సాధించింది. ఈ టీమ్ లో కాజులూరు మండలం గొల్లపాలెం హై స్కూల్ నుండి 6 గురు విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల జిహెచ్ఎం ఎస్ఎస్ బి సుశీలా మణి తెలిపారు.శుక్రవారం పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కాంస్య పతకం సాధించిన కె. లోకేశ్వరి దీపిక, డి. సంగీత, బి . మేఘన, బి. ప్రసన్న, డి సంగీత, పి. వినీత లను ఈసందర్భంగా అభినందించారు. శిక్షణ ఇచ్చిన పీడీలు జి సునీల్ కుమార్, వి. ఇమ్మాన్యేల్ రాజులను ఈసందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు అభినందించారు.



### నిర్లక్ష్య వైద్యం ఇద్దరు మృతిపై...?

# ఆర్ఎంపీ వైద్యుడిపై కేసులు నమోదు చేయాలి

- మృతుల కుటుంబాలకు రూ. 30 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- ఆదివాసీ సంక్షేమ పరిషత్ డిమాండ్..

ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

ఏజెన్సీ ప్రాంతంలోని అమాయక ఆదివాసీలను మభ్యపెట్టి, తమ పరిధికి మించి వైద్యం అందించడం వల్ల ఇద్దరు ఆదివాసీలు నిండు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మండలంలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటనలపై మృతుల కుటుంబ సభ్యుల నుండి సంఘానికి గ్రీవెన్స్ అందాయని ఆయన తెలిపారు. మండలం చిన్నార్కూరు గ్రామానికి చెందిన తెల్లం శ్రీకాంత్ (31) కాళ్ళు, చేతుల నొప్పులతో కోతుల గుట్టకు చెందిన ఆర్ఎంపి వైద్యుడు వద్దకు వెళ్లగా, అర్హతకు మించి మోతాదులో ఇంజెక్షన్లు ఇవ్వడం వల్ల పరిస్థితి విషమించి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సెప్టెంబర్ 10న మరణించారని శ్రీను వివరించారు. తల్లిదండ్రులు లేని ఈ కుటుంబంలో



శ్రీకాంత్(31) మృతితో ఆయన భార్య, ముగ్గురు చిన్న పిల్లలు దిక్కులేని వారు అయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన బంధం లక్ష్మణ్(18) జ్వరంతో అదే ఆర్ ఎం పి వద్దకు వెళ్లగా, తప్పుడు చికిత్స మరియు నిర్లక్ష్యం కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురై మరణించారని, తల్లిదండ్రులు లేని ఈ కుటుంబంలో ఆయన సోదరుడు ఒంటరి వాడు అయ్యాడని తెలిపారు. బాధిత కుటుంబాల ఫిర్యాదును అత్యంత తీవ్రమైన అంశంగా పరిగణిస్తున్నామని, తగిన అర్హత లేకపోయినా మోతాదుకు మించి వైద్యం చేసి ఇద్దరి మృతికి కారణమైన



సదరు ఆర్ ఎం పి వైద్యుడి పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు మర్డర్ కేసు నమోదు చేయాలని కుంజ శ్రీను డిమాండ్ చేశారు. అన్యాయంగా ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇద్దరి కుటుంబాలకు రూ. 30 లక్షల చొప్పున పరిహారం (ఎక్స్‌గ్రేషియా) అందించి ఆదుకోవా లని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కొంతమంది ఆర్.ఎం.పి లు తమ స్థాయికి మించి వైద్యం చేస్తూ అమాయక ఆదివాసీల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని, ఇలాంటి వారిని ఏజెన్సీ పరిధిలో ప్రాక్టీస్ చేయకుండా అడ్డుకోవడంతో



పాటు వారి క్లినిక్‌లను తక్షణమే సీజ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత ఆదివాసీ కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగేది లేదని, ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ సి) మరియు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎం సి ఎస్ టి)లకు ఫిర్యాదు చేయనున్నట్లు శ్రీను స్పష్టం చేశారు. ఉన్నతాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ కోరింది.

## మట్టి తరలింపుపై ఆరోపణలు.. విచారణకు డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలం తుపాకులగూడెం, పోచవరం గ్రామాల పరిధిలో అనుమతులు లేకుండా మట్టి తవ్వి తరలిస్తున్నారంటూ గజ్జరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గన్నిన సత్తిబాబు, దండమూడి శేషు ఆరోపించారు. తమ దృష్టికి వచ్చిన ఈ వ్యవహారంపై వారు మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు చేపట్టి మట్టి విక్రయాలు సాగిస్తున్నారని ఆరోపించారు. ఈ తరహా కార్యకలాపాలతో ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంటూ, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.అయితే ఈ ఆరోపణలను గ్రావెల్ మట్టి రవాణా చేస్తున్న సత్యనారాయణ



ఖండించారు. తాము ఎలాంటి అక్రమ తవ్వకాలకు పాల్పడలేదని స్పష్టం చేశారు. తమ సొంత స్థలంలో పరిశ్రమకు సంబంధించిన నిర్మాణ పనులు చేపడుతున్న క్రమంలో వెలువడిన మట్టిని మాత్రమే మరో ప్రాంతానికి తరలిస్తున్నామని తెలిపారు. ఇది పూర్తిగా తమ ప్రైవేట్ స్థలంలో జరుగుతున్న పనులేనని, మట్టి అక్రమంగా తవ్వడం, విక్రయించడం లేదని వివరణ ఇచ్చారు.ఆరోపణలు–ఖండనల నేపథ్యంలో అసలు వాస్తవాలు వెలుగులోకి రావాలంటే అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ అనుమతులు, భూమి స్వభావం, తవ్విన మట్టి పరిమాణం, తరలింపు వివరాలను పరిశీలించి అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

## పలు కాళాశాలల్లో డిఐఈఓ చంద్రశేఖర్ బాబు తనిఖీలు.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి చంద్రశేఖర బాబు కళాశాల తనిఖీల్లో భాగంగా శుక్రవారం రామచంద్రపురం పట్టణంలో గల విఎస్ఎం కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ద్రాక్షారామ ఎస్వీ జూనియర్ కళాశాలు సందర్శించారు.అలాగే రామచంద్రపురం శ్రీ కృత్తివెంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులను వారు చదువుతున్న విద్యపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఇంటర్ ప్రవేశాలకు సంబంధించి రామచంద్రపురం వి ఎస్ ఎం కళాశాలలో రామచంద్రపురం, ద్రాక్షారామ పరిసర ప్రాంతాల్లో గల 15 జూనియర్ కళాశాలకు చెందిన ప్రిన్సిపల్స్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విద్యా సంవత్సర సంబంధిత అంశాలపై చర్చించారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కాజులూరులో మూడవ రోజు కొనసాగిన విఆర్ఎల సమ్మె.

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.

తమ డిమాండ్ల సాధన కోసం విఆర్ఏ లు తలపెట్టిన సమ్మె కాజులూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద మూడో రోజు కొనసాగింది. ఈ మేరకు కాజులూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద టెంట్ వేసి తమ సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. వీఆర్ఏలకు పే స్కేల్ ఇవ్వాలని, నామినీలుగా పనిచేస్తున్న విఆర్ఏలను ఒన్ టైమ్ సెటిల్ మెంటు ద్వారా వయస్సుతో నిమిత్తం లేకుండా వీఆర్ఏలుగా రెగ్యులర్



చేయాలని కోరారు. అలాగే అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తున్న విఆర్ఏ లు ఈసందర్భంగా డిమాండ్ చేశారు. తమ న్యాయమైన కోర్కెలు నెరవేర్చకపోతే సమ్మె విరమించేది లేదని ఈసందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, సభ్యులు, రమణ, సాయిలక్ష్మీ భవాని, రాజు,తదితరులు పాల్గొన్నారు.

### మచిలీపట్నంలో దారుణం..

# ఏడుగురు యువకుల అరాచకం

- గంజాయి, మద్యం మత్తులో గిరిజన ప్రభుత్వ ఉద్యోగిపై దాడి?
- డబ్బులు లాక్కుని.. చంపేస్తామంటూ బెదిరింపులు..
- పుష్ప తరహాలో చీర కట్టి సెల్ ఫోన్ లో చిత్రీకరణ.. బాధితుడి ఆవేదన.
- ప్రాణభయంతో బాధితుడు అరుపులతో కేకలు..

ప్రజాభూమి ప్రతినిధి–మచిలీపట్నం

మచిలీపట్నం నగరంలో మంగళవారం రాత్రి చోటుచేసుకున్న ఓ దారుణ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. గంజాయి, మద్యం మత్తులో ఉన్న ఏడుగురు యువకులు ఓ గిరిజన ప్రభుత్వ ఉద్యోగిని అడ్డగించి దాడికి పాల్పడ్డారని, డబ్బులు లాక్కొని, కత్తులతో బెదిరించారని బాధితుడు ఆరోపించాడు. అంతటితో ఆగకుండా పుష్ప సినిమాలోని సన్నివేశాన్ని పోలిన రీతిలో తనకు చీర కట్టి సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారని, బయటకు చెబితే చంపేస్తామని బెదిరించారని వాపోయాడు. మచిలీపట్నంలోని ఆదర్శనగర్ రైలు పట్టాల సమీపంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా భయాందోళనకు కారణమైంది.సేకరించిన వివరాలు ప్రకారం.. మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయన మంగళవారం రాత్రి రైల్వే స్టేషన్ వైపు నుంచి ఆదర్శనగర్ వైపు ఫోన్ మాట్లాడుతూ వెళుతున్నాడు. రైలు పట్టాల సమీపంలో ఏడుగురు యువకులు మద్యం, గంజాయి సేవిస్తున్న వారు తనను అడ్డగించి 'ఎవరు నువ్వు?' అంటూ ప్రశ్నించారని తెలిపాడు.తాను




ప్రభుత్వ ఉద్యోగినని చెప్పినప్పటికీ యువకులు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు బాధితుడు ఆరోపించాడు. డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో ఒక్కసారిగా తనపై దాడికి దిగారని, విచక్షణారహితంగా కొట్టడంతో గాయాలయ్యాయని కన్నీటి పర్యంతమయ్యాడు. తన వద్ద ఉన్న డబ్బులు తీసుకోవడంతో పాటు సెల్‌ఫోన్ లాక్కునేందుకు కూడా ప్రయత్నించారని తెలిపాడు.ఆ తర్వాత యువకులు మరింత దారుణంగా ప్రవర్తించారని బాధితుడు ఆరోపించాడు. పుష్ప సినిమాలోని ఓ సన్నివేశాన్ని పోలిన రీతిలో తనకు చీర కట్టి సెల్‌ఫోన్‌లో వీడియో తీసినట్లు తెలిపాడు. తాము చెప్పినట్లు చేయకపోతే చంపేస్తామని బెదిరించారని, ప్రాణభయంతో వారి మాటలు వినాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

యువకుల వేధింపులు శ్రుతిమించడంతో ప్రాణభయంతో పెద్దగా కేకలు వేయడంతో సమీపంలోని ఓ ఇంట్లో ఉన్న వికాస్ అనే వ్యక్తికి అరుపులు వినిపించినట్లు బాధితుడు తెలిపాడు. దీంతో వికాస్ వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని యువకులను ప్రశ్నించడంతో పాటు వారి చెర నుంచి తనను బయటకు తీసుకువచ్చినట్లు చెప్పాడు. యువకులు ఉద్యోగిపైనే నెపం నెట్టేందుకు ప్రయత్నించారని బాధితుడు ఆరోపించాడు. చీర కట్టుకున్నాడంటూ అసభ్యకరంగా వ్యాఖ్యలు చేశారని తెలిపాడు. దాడితో తీవ్రంగా గాయపడటంతో పాటు జరిగిన అవమానంతో మానసికంగా కుంగిపోయిన తాను అక్కడి నుంచి ఇంటికి వెళ్లినట్లు వివరించాడు.జరిగిన విషయాన్ని బయటకు చెబితే పరువు పోతుందనే భయంతో తొలుత ఈ ఘటనను గోప్యంగా ఉంచినట్లు బాధితుడు తెలిపాడు. అయితే తనకు జరిగిన దాడి, అవమానం మరొకరికి జరగకూడదనే ఉద్దేశంతో చివరకు విషయం వెల్లడించినట్లు పేర్కొన్నాడు. జరిగిన ఘటనను తలచుకుంటూ బాధితుడు తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆదర్శనగర్ రైలు పట్టాల సమీపంలో ప్రతిరోజూ సాయంత్రం నుంచి రాత్రి వరకు కొందరు యువకులు మద్యం, గంజాయి సేవిస్తూ హల్‌చల్ చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అటుగా వెళ్లే వారిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. తాజాగా గిరిజన ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేసి డబ్బులు లాక్కోవడంతో పాటు కత్తులతో బెదిరించారని బాధితుడు చెప్పిన విషయాలు ఈ ప్రాంతంలో భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయి.ఖఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తొమ్మిదవ జాతీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.

సిడిపిఓ మల్లికా పర్యవేక్షణలో మండలంలో కార్యక్రమాలు .



ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని కూటురు సెక్టర్ గబ్బిలాల గుందిలో ఈరోజు తొమ్మిదవ జాతీయ పోషణ కార్యక్రమాన్ని సిడిపిఓ మల్లికా పర్యవేక్షణలో సూపర్వైజర్ వనజాక్షి సమాచారం మేరకు అంగన్వాడి కార్యకర్తలు కొండపై నివసిస్తున్న గిరిజనులకు వారికి విధిగా ప్రతిరోజు మునగాకు తీసుకోవాలని దానివల్ల అనేక రోగనిరోధక శక్తులు ఉన్నాయని మునగాకు ఎక్కువగా తినడం వల్ల ఐరన్ విటమిన్ క్యాల్షియం జీర్ణకోస వ్యాధుల నుండి అలాగే ఎముకలు గట్టిపడటం అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు తెలియజేస్తూ వారికి ఈ మునగాకు వంట ఎలా తయారు చేయాలో నేర్పడం జరిగింది ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీ లకు, బాలింత మహిళలకు పోషకహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. గర్భిణీలకు సిమంతాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు కె. చంద్రమ్మ, సీతమ్మ, ఆశ కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

